సమావేశము - II
వాల్యూము - II
నెం. 4

వెల : రూ. 11-00
11 నవంబర్, 2014
మంగళవారము,
(శక సం. 1936,
కార్తీకం - 20)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు | ... | 01 |
| 2. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 12 |
| 3. | ప్రకటన | ... | 12 |
| 4. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - చర్చ (మూడవరోజు) | ... | 13 |
| 5. | ప్రకటన :<br>రూల్స్ కమిటి సభ్యుల నియామకం గురించి | ... | 47 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము – నాలుగువ రోజు)

## మంగళవారము, నవంబరు 11, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Mr. SPEAKER: Q.No.212 Minister for Finance.

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

కరీంనగర్ జిల్లాలో స్వయం ఉపాధి పథకం

21-(212) శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లాలో 2013–2014 ఆర్థిక సంవ్సరంలో దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వయం ఉపాధికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) అట్టి కార్యక్రమాల కోసం ప్రభుత్వం నుండి సబ్సిడీలు విడుదల కాకపోవడంవల్ల సదరు కార్యక్రమాలకు అమలుపర్చలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

(ఈ) అయితే, ఎప్పటిలోగా అట్టి సబ్సిడీలను విడుదల చేయడమవుతుంది?

ఆర్థిక శాఖ మంత్రి ముఖ్యమంత్రి తరపున (శ్రీ ఈటల రాజేందర్):– (అ) అవునండీ.

(ఆ) 2013–14 సంవత్సరంలో, ఈ క్రింది రంగాలలో అంటే; వ్యవసాయం, పశుసంవర్ధక, వినూత్న, ఐ.ఎస్.బి., చిన్నతరహా సాగునీరు, స్వయం ఉపాధి పథకాలు, రవాణా రంగాలలో రూ.100.63 లక్షల సబ్సిడీతో కరీంనగర్ జిల్లాలో ఆర్థిక సహాయ పథకాల క్రింద 269 మంది షెడ్యూలు తెగలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు చేయడమయింది.

(ఇ) అవునండీ. ఎన్నికలు మరియు రాష్ట్ర పునఃవ్యవస్థీకరణ కోసం ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న కారణంగా నిధులను విడుదల చేయలేకపోవడమయింది. అంతేకాక, రాష్ట్ర విభజన ఫలితంగా, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ట్రైకోర్‌ను (టి.ఆర్.ఐ.సి. ఓ.ఆర్.) ఆర్థిక లావాదేవీలను నిలిపివేయడమయింది.

(ఈ) గత 10 సంవత్సరాలకుగానూ సమైక్య రాష్ట్ర ట్రైకోర్ (టి.ఆర్.ఐ.సి. ఓ.ఆర్.) ఖాతాల ఆడిట్ చురుకుగా జరుగుతున్నది. త్వరలోనే పూర్తికాగలదని ఆశించడమయింది. ఆడిట్ పూర్తిఅయిన తర్వాత, ట్రైకోర్‌ను విభజించడమవుతుంది. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ట్రైకోర్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు అదిన మీదట, నిధుల విడుదల కోసం మంజూరు చేసిన పథకాలను ప్రారంభించడానికి సత్వర చర్యను చేపట్టడమవుతుంది.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థికశాఖ మంత్రి ): అధ్యక్షా, ఆనాటి ప్రభుత్వం 2013-14 ఆర్థిక సంవత్సరంలో తేదీ 31-12-13నజీవొఎం ఎ స్ నెంబరు101 విడుదల చేయడం జరిగింది. ఈ జీవో మొత్తం తెలంగాణా పది జిలాలు కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆనాడు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది . ఈ జీవోలో రాష్ట్ర వ్యాప్తంగా టార్గెట్ విధించడం జరిగింది . దీంట్లో ఎస్సి కార్పొరేషన్, ఎస్టి కార్పొరేషన్ల్, బిసి కార్పొరేషన్ , బిసి ఫెడరేషన్ , మైనారిటి కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటి కార్పొరేషన్, వాటికి దాదాపు ఒక లక్ష70 వేల రూపాయలు, 150 మందిని టార్గెట్‌ను పెట్టుకుని 460 కోట్ల 25 వేల 88 లక్షల రూపాయలు సబ్సిడీతో కార్యక్రమాన్ని అమలు చేయాలని భావించడం జరిగింది . దీంట్లో దాదాపుగా వారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీము ఏర్పాటు చేయడం జరిగింది. వారి కాళ్ల మీద వారు నిలబడడానికి 98 రకాల యాక్టివిటిస్ దీంట్లో వున్నాయి. వాటిని ఎన్నుకోవడం

జరిగింది. ఎస్‌సి వారికి 60 శాతం సబ్సిడీ, మాగ్జిమమ్ ఒక లక్ష ఇవ్వబడుతుంది. ఎస్‌టి వారికి 60 శాతం సబ్సిడి, ఒక లక్ష రూపాయలు మాగ్జిమమ్, బిసిలకు, మైనారిటీలకు 50 శాతం చొప్పున ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. Disabled persons కూ అదే పద్ధతిలో చేశారు . కరీంనగర్ జిల్లాలో ఎస్‌సి కార్పొరేషన్ 4020. మంది బెనిఫిషరిస్‌ను సెలెక్టు చేసింది . 14 కోట్ల 9 లక్షల మూడు వేల రూపాయలను గత ప్రభుత్వం రిలీజ్ చేయాల్సివుండగా 5 కోట్ల 72 లక్షలు రూపాయలు మాత్రమే రిలీజ్ చేసింది . బాకీ 8 కోట్ల 30 లక్షలతో 1463 వుంది. ఎస్‌టిలకు కూడా టార్గెట్ 983 కాని కేవలం 269 లక్షలు మాత్రమే . ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు . 850 మంది టార్గెట్ చేసుకుంది. కాని 650మందిని సెలెక్టు చేశారు . మూడు కోట్ల 53 లక్షలు ఇవ్వాలని వుంది . బిసిలకు 6250 మంది టార్గెట్ పెట్టుకుంటె, 4500 మందిని సెలెక్టు చేసుకున్నారు . 12 కోట్ల 83 లక్షలు సబ్సిడిగా పెట్టుకుని కొంత అయినా రిలీజ్ చేశారు . ఇది ఆనాటి పరిస్థితి. ఆనాడు ఎన్నికలు వున్నాయి . ఎన్నికలు వరుసగా రావడంవల్ల ఆ రోజు జీవోకు పరిమితి అయింది తప్ప డబ్బులు ఇవ్వలేదు. తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగారిని కలిసి అనేక దరఖాస్తులు ఇచ్చారు . అయ్యా, ఇది మంచి ఉద్దేశ్యంతో చేసిన కార్యక్రమం అయినా కూడా సెలెక్షన్ విషయంలో సరిగా పద్ధతులు పాటించలేదు . ప్రభుత్వం టార్గెట్ ఇచ్చినప్పటికి, బ్యాంకర్సు నుంచి సపోర్టు రావడం లేదు . పెద్ద ఎమౌంటు కాబట్టి, 440 కోట్లు పై చిలుకు ఉన్నందున మీరు ఎంక్వయిరి చేయండి? సమగ్రమైన ఆలోచన చేసి అవసరం అయితే ఇంకా బడ్జెట్ పెంచండి, ఇంకా డబ్బు ఇచ్చి, సబ్సిడి కాకుండా వారి కాళ్ల మీద వారు నిలబడడానికి, బ్రతుకడానికి ఆ పద్ధతిలో, స్కీమ్సును మాడిఫై చేయాలని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది . ఇప్పుడు అధికారులు సరిగా లేరు కష్టంగా వుంది . ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఒక కమిటి వేసి, సమగ్రమైన ఆలోచన చేసి, ఫుల్‌ఫిల్ చేయాలని, ఈ వర్గాలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. కరీంనగర్ జిల్లలో, రాష్ట్రవ్యాప్తంగా ఈ పాలసీని, సమగ్ర ప్రణాళికను రూపొందించుకుని అమలు చేస్తాము. మళ్లీ తప్పకుండా సర్వే చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని మనవి చేస్తున్నాను .

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా , ఇది, రాష్ట్రంలోని లక్షలాది దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలు, నిరుద్యోగ యువత వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా స్వయం ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఉద్దేశించిన కార్యక్రమం. లక్షలాది మంది నిరుద్యోగ యువత , దళిత, బలహీనవర్గాల వారికి ఉద్దేశించిన కార్యక్రమం. ఆ ప్రభుత్వం చేసినది, ఈ ప్రభుత్వం కాదు . ఎవరు అయినా గాని, నిరు పేద వర్గాలకు సంబంధించినది .కాబట్టి వారికి ఏవిధంగా సహకరించాలి, ఏ విధంగా ఉపయోగపడాలలి అనే ఆలోచన చేయాలి . ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 4 వేల కోట్లు పెట్టుకుంటె, 2000 మందికి చేయడం జరిగిందని అన్నారు . వాస్తవంగా టార్గెట్ 8030 గా వుంది . చాలా కాలంగా నిరుద్యోగం వుంది . దళితులు 8030 లబ్ధిదారులు వున్నారో ... 58 కోట్ల 39 లక్షలు వుండాల. 3 కోట్ల 30 లక్షలు సబ్సిడి . ఆ విధంగా ముందుకుచేయాలని జిల్లా కలక్టరుగారు సంబంధించిన మండల పరిషత్తు, అధికారులకు ఆదేశాలు పంపించడం జరిగింది వాస్తవం. ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం చేరుకోవడంలో బాంకర్సు సహకరించక పోవడంవల్ల చేయలేక పోతున్నాము . దీనిని మనం చేయవవలసిన అవసరం వుంది . ముఖ్యంగా, దళితులు, బలహీనవర్గాలు, నిరుపేద వర్గాలు వున్నారు . బ్యాంకుల కాన్‌సెంటు లభించడం ఇబ్బందిగా వుంది . ఇచ్చే సబ్సిడీ ఏమేరకు ఇచ్చినా గాని, కాదు అంటె, ఆ సబ్సిడీకి ప్రభుత్వం గ్యారంటిగా నిలిచి లోను ఇవ్వండి, పర్వాలేదు . బ్యాంకులు అప్పు, కట్టేవారికి, ఆస్తులు కలిగిన వారికి లబ్దిదారులకు మాత్రమే ఇచ్చే పరిస్థి వుంది . నిజమైన లబ్దిదారులు, పేదలు లబ్ది పొందలేక పోతున్నారు . ఇది నిరుపేదలకు సంబంధించింది. ఎస్‌సి, ఎస్‌టి,బిసి, మైనారిటీలకు గాని చేయాలంటె, ఎన్నికల కార్యక్రమం వుంది అని చెప్పారు. ఎన్నికలు ముగిసిపోయి అయిదు నెలలు, అయింది. 2013-2014 ఆర్థిక సంవత్సరం ముగిసిపోతుంది. ఇంకా నాలుగు సంవత్సరాలు వుంది. రు. 400 కోట్లు ఆర్థిక సహాయంతో ప్రభుత్వ పరంగా సబ్సిడీ అందించి, నిరుపేద వారికి సహాయం చేయండి. టైమ్ బౌండు ప్రోగ్రామ్ పెట్టండి? చేయులేకపోయామని అంటున్నారు. అవకతవకులను సరి చేయండి . వారిని సమర్థించి లబ్దిదారులను పూర్తి స్థాయిలో ఏకం చేసి, 2013-2014కు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో వంద శాతం అమలు జరగాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. బ్యాంకుల కాన్‌సెంటు ఇబ్బందికరంగా వుంది. నిరుపేద వర్గాలకు సహాయం చేయాలి. ఎవరు అయితే, తిరిగి రిపేమెంటు చేయగలుగుతారో ఎవరికి ఆస్తిపాస్తులున్నాయో,వారికి ఇస్తున్నారు. బ్యాంకులకు సెక్యూరిటి ఇచ్చే విషయం ఆలోచన చేయండి. లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి. సబ్సిడి కాదంటె ప్రభుత్వం గ్యారంటి ఇచ్చి అయినా లోన్లు ఇవ్వండి. ఎంపిక విషయంలో

మహిళలకు సంబంధించి ఎంపిడివొ, ఎంఆర్‌వొ, స్థాయి అధికారి సూచించే విధంగా వుండాలి. బ్యాంకులకు ఎప్పటికీ రికవరీపై మాత్రమే ఇంట్రసు వుంటుంది. రికవరీ వల్ల అర్హతను కోల్పోతున్నారు . ఎంపికలో లోపాలు వున్నాయి. పేదవారికి లాభం చేయండి? అప్పుడు మాత్రమే ఆశించిన లక్ష్యాన్ని సంపూర్ణంగా సాధించగలము.

**10.15 ఉ.** శ్రీ ఈటల రాజేందర్‌: అధ్యక్షా, మా ముఖ్యమంత్రిగారు కొత్త రాష్ట్రం, కొత్త ఒరవడి అని అనేక సార్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో బలహీన వర్గాల సంక్షేమమే మా యొక్క ధ్యేయం . ఈనాడు అమలు చేస్తున్న స్కీమ్స్ సమగ్రంగా లేవు. కడుపు నిండని వారిని ఆదుకునేలా లేవు. ఏదో ఇచ్చామనే పద్ధతి కాకుండా వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడాలని, పూర్తి సపోర్టు ఇవ్వాలనేదే మా ప్రభుత్వ భావన. ఈ దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు మూడెకరాల భూమిని ఇవ్వాలని మా టార్గెట్ పెట్టుకున్నాము. ఒక కుటుంబం బ్రతకాలంటే సుమారు మూడెకరాల భూమి ఇవ్వాలి. అన్‌ఎంప్లాయ్డ్ యూత్‌కు, వ్యవసాయం మీద ఆధారపడని వారికి, అర్బన్ ఏరియాలో ఉన్న వారికి స్వయం ఉపాధి పథకం ద్వారా ఇచ్చే డబ్బులు పూర్తి స్థాయిలో సరిపోవడం లేదు. దీని మీద వచ్చిన కంప్లైంట్సు చూసి పూర్తి స్థాయిలో సమీక్షించి ఈ స్కీమ్‌ను అమలు చేస్తాము. మైనారిటీల కోసం పది జిల్లాల్లో రూ.1030 కోట్లు కేటాయించామంటే మేమెలా ఆలోచిస్తున్నామో ఒకసారి చూడండి. పెద్దలు జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఒక్క కరీంనగర్ జిల్లాలో మాత్రమే కాకుండా ఈ స్కీమ్‌ను దశల వారీగా అన్ని జిల్లాల్లో ఇంప్లిమెంట్ చేస్తాము. అందుకే ఈ శాఖను గౌరవ ముఖ్యమంత్రిగారు తన వద్దనే పెట్టుకున్నారు. నూటికి నూరు శాతం మీరు అనుకున్న దాని కంటే గొప్పగా ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేస్తాము. జీఓలు ఇచ్చారు తప్ప వాటిని ఎన్నడూ అమలు చేసిన పాపాన పోలేదు. బ్యాంకర్సు కూడా డబ్బులు ఇచ్చిన పాపాన పోలేదు. కాని మా ప్రభుత్వమే మధ్యవర్తిగా ఉండి వీరికి గ్యారంటీ ఇచ్చి వారిని ఆదుకోవాలని చూస్తున్నాము. ఈ అంశం మీద ఇప్పటికే 15 సార్లు సమీక్షలు చేశారు. రాబోయే కాలంలో దీని గురించి చర్చించి ఈ స్కీమ్‌ను ముందుకు తీసుకుపోతామని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: మంత్రిగారు చాలా బ్రాడ్‌గా చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా వారికి సూచన చేశాను. లబ్దిదారుల ఎంపికలో బ్యాంకర్సు ప్రత్యక్ష పాత్ర ఉండడంతో నిజమైన లబ్దిదారుడు అర్హత పొందలేకపోతున్నాడు. బ్యాంకర్సు ఇచ్చిన రుణాన్ని రాబట్టుకోవడం ఎలా అనేది కూడా చూస్తున్నారు. ఎవరైతే సెక్యూరిటీ ఇవ్వగలరో వారికి మాత్రమే లోన్ ఇస్తున్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే విధంగా జిల్లా స్థాయి అధికారులను నియమించాలి. అర్హత అనేది ప్రధానమైనది. అర్హులకు లబ్ధి చేకూరే విధంగా ప్రాధాన్యత సంతరించుకున్న అంశము. ఇప్పటికే ఐదు నెలలు గడచి పోయింది. గత ప్రభుత్వాలు ఈ లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేరుకోలేకపోయారు. అధికారులు అలసత్వం లేకుండా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా మీరు సూచించిన రూ.460 కోట్లు పూర్తి సబ్సిడీ లబ్దిదారుడికి అందడమే కాదు, బ్యాంకర్ అప్పు రూపంగా ఇచ్చే రూ.550కోట్లు ఏదైతే ఉంటుందో దానిని కూడా ప్రభుత్వం ఇచ్చే దానికి జత చేసి రూ.1000 కోట్లు ఇవ్వాలని కోరుతున్నాను. అందులో బ్యాంకర్ పారదర్శకంగా వ్యవహరించడం లేదు. కాబట్టి అవసరమైతే ప్రభుత్వమే బ్యాంకర్ పాత్ర వహించి నిరుద్యోగ యువకులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): జీవన్‌రెడ్డిగారు చాలా చక్కటి ప్రశ్న వేశారు. వారు చెబుతున్నట్టుగా కాకుండా విస్తృతమైన చర్చ జరగవలసిన అవసరం ఉంది. వారు చెప్పిన దానితో వంద శాతం ఏకీభవిస్తున్నాను. వారు అనుభవంతో చెబుతున్నారు. భూమి గురించి చర్చ జరుగుతుంటే అధికారులకు నాకు కూడా ఘర్షణ జరిగింది. ఆ బ్యాంకులకు ప్రత్యక్ష ప్రమేయం లేకుండా తాము ఇవ్వమని చెబుతూ కొంతైనా బ్యాంకుల పాత్ర ఉండాలంటే నేను వ్యతిరేకించాను. పేద దళితులకు ఇవ్వడానికి ఇన్ని సాకులు చెప్పాలా అని నేను కోపం చేశాను. అందువల్ల వంద శాతం మీరే కొనండి అని చెప్పాను. ఆగస్టు 15 నాటికి కొంత భూమి కొని ఆ ప్రోగ్రామ్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ స్కీమ్‌కు సంబంధించి వంద శాతం నాకు అసంతృప్తి ఉంది. ఇప్పుడు ఉన్న పద్ధతి బాగాలేదు. బ్యాంకులు ఏదో ఒక మాట చెబితే ఇవ్వడం లేదు. వారి దగ్గర కొలేటరల్ సెక్యూరిటీ ఉండడం లేదు. ఈ మధ్య దానిని రీవాలిడేట్ చేసి పంపించాము. 5618 లబ్దిదారులకు రు.21 కోట్లు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్ర బడ్జెట్‌లో రూ.178 కోట్లు పెట్టి రిలీజ్ చేస్తున్నారు. అది సరిపోదని భావిస్తున్నాను. వారు కూడా కరెక్ట్‌గా డిమాండ్ చేశారు. దళితులకు ఏమి చేశామంటే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. వీరి గురించి అందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. సమావేశాలు జరుగుతుండగానే రాబోయే నాలుగైదు రోజులలో శాసనసభలో ఫ్లోర్‌లీడర్స్ సమావేశం ఏర్పాటు చేసుకుందాము. అందరి అభిప్రాయాలు తీసుకొని హౌస్‌లో ఈ స్కీమ్ గురించి ఒక ప్రకటన చేద్దాము.

ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం అని కాకుండా దేశ స్థాయిలో ఎస్సి, ఎస్టిలకు కేటాయించిన బడ్జెట్ డైవర్షన్ జరిగింది. తెలంగాణా రాష్ట్రంలో మనం అనుకున్న ప్రకారం ఎస్సిపి, ఎస్టిపి, టిఎస్పి ఖచ్చితంగా అమలు చేయాలి. డైవర్ట్ కాకూడదు. ఈ మధ్య కాలంలో దళిత ఎంటర్ప్రెన్యూర్స్‌కు సంబంధించి "డిక్కీ" అనే సంస్థ ఉంది. ఈ సంస్థ ద్వారా వారి కోసం ఈ బ్యాంకులు లేకుండా కోటి రూపాయలు ఇచ్చే పద్ధతి చూడుమని చెప్పాను. దళిత, గిరిజన వర్గాలలో ఉండే నిరుత్సాహాన్ని ఎలా తప్పించుదాము. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న సమాచారం తీసుకువచ్చి శాసనసభలోని ఫ్లోర్ లీడర్స్ అందరం కూర్చుని ఏది ఉత్తమమని భావిస్తే దానిని సిన్సియర్‌గా ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తుంది.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెం. 22(136)

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు (మార్కెటింగ్ శాఖ మంత్రి): ఇది చాలా ముఖ్యమైన అంశం . మా ప్రభుత్వం , మా ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారు. దీని మీద ఎస్ఎన్‌క్యూ కూడా వచ్చింది. దీనికి సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాని ఈ సబ్జక్టు మీద రెండు ప్రశ్నలు వచ్చాయి. కాబట్టి దీనిని కన్వర్ట్ చేసి పూర్తి స్థాయిలో చర్చిద్దామని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణపేట): అధ్యక్షా, పాలమూరు ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్ హయాంలో .........

శ్రీ టి. హరీష్‌రావు: చర్చిద్దామంటే సరే లేదంటే షార్ట్ నోటీస్ క్వశ్చన్‌గా తీసుకుంటాము. మిగతా సెషన్‌లో మరల ఈ అంశం మీద చర్చించే అవకాశం ఉండదు. మహబూబ్‌నగర్ శాసనసభ్యులు, ఇతర పక్షాల సభ్యులు దాని మీద క్వశ్చన్ ఇచ్చారు. అందరూ మాట్లాడాలి. విస్తృతమైన చర్చ జరగాలంటే దానిని పోస్ట్‌పోన్ చేద్దాము. లేదంటే ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): ఈ విషయం మీద చర్చ పెడతానని మంత్రిగారు అన్నారు. కాబట్టి ఈ సమావేశాల్లోనే దీని మీద చర్చిద్దాము, అందరూ పాల్గొంటారు.

శ్రీ టి. హరీష్‌రావు: ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విధంగా ఈ సెషన్‌లోనే ఈ సబ్జక్ట్ చేపడతాము. గౌరవ సభ్యులు ఏదైనా చెప్పాలనుకుంటే నా దగ్గరకు వచ్చి చెబితే వారికి అవసరమైన సమాచారం ఇస్తాను.

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యుల కోరిక మేరకు ప్రశ్న నెం. 22 (136) మరియు ప్రశ్న నెం.23 (476) పోస్ట్‌పోన్ చేయడమైంది. ప్రశ్న నెం . 24(384) ఫైనాన్స్ మినిస్టర్ గారు.

## కుటుంబ సర్వే

**10.30 ఉ.** 24–(384)– సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణ గుట్ట), అనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్), ఎస్. రాజేందర్ రెడ్డి, ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్ పుర), మహ్మద్ మోజమ్ ఖాన్ (బహదూర్ పుర), జఫర్ హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా (మలక్ పేట్), ఖౌసర్ మొయినుద్దిన్ (ఖార్వాన్):– ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం కుటుంబ సర్వే చేపట్టిన విషయం వాస్తవమేనా; అయితే, ఇందుకోసం అయిన వ్యయంతోపాటు ఆ వివరాలు ఏమిటి;

(ఆ) ఈ సర్వే ప్రాతిపదికన సాధారణ వ్యక్తికి ప్రభుత్వం చేకూర్చదలచిన ప్రయోజనాలు ఏమిటి;

(ఇ) సర్వే ప్రాతిపదికన ఏవేని ప్రభుత్వ పథకాలకు ఎవరైన వ్యక్తులను అనర్హులను చేయడం జరిగిందా; అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఈ) కుటుంబ సర్వేలో వివిధ జిల్లాలోని అనేక కుటుంబాలను వదిలివేసిన విషయం వాస్తవమేనా; అయితే ఆ వివరాలు ఏమిటి?

ఆర్థిక శాఖా మాత్యులు (శ్రీ ఈటల రాజేందర్):– (అ) అవునండీ. ప్రతి జిల్లాకు రూ. 2 కోట్ల చొప్పున సర్వే కోసం ప్రభుత్వం రూ. 20 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేసింది.

(ఆ) వివిధ సంక్షేమ కార్యక్రమాల క్రింద ప్రయోజనాలను విస్తరింపజేయడం కోసం అర్హులైన పేదలను గుర్తించడానికి ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను ఉపయోగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

(ఇ) లేదండీ.

(ఈ) 19-08-2014 తేదీన జరిపిన సర్వేలో 1, 01, 93, 027 కుటుంబాలకు సంబంధించిన డేటాను సేకరించడమయింది. అయినప్పటికీ ఏదేని కుటుంబాన్ని వదిలివేసినట్లయితే, అట్టి కుటుంబాల డేటాను సేకరించేందుకు చర్యలు చేపట్టడమవుతుంది.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ప్రధానంగా ప్రభుత్వం "సమగ్ర కుటుంబ సర్వే" ద్వార ఈ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సంపూర్ణమైన సమాచారాన్ని సేకరించి, ఆ సమాచారంతో సంక్షేమ

పథకాలకు అర్హులను, అదేవిధంగా అనర్హులయిన వారిని తొలగించడానికి, అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం సర్వేను ఉపయోగించుకుంటుదని చెప్పి 12గంటలు రాష్ట్రం మొత్తాన్ని నిర్బందించి సర్వేలు చేశారు.

టిఆర్ఎస్ సభ్యులు (మైక్ లేకుండా) : నిర్బందం ఏమి చేయలేదు.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, నేను మీకు నిర్బంధం ఏవిధంగా జరిగిందో వివరిస్తాను. కొంచం క్రాస్‌టాక్ ఆపమనండి. ఏ విధంగా నిర్బందం చేశారో చెబుతాను. బస్సుడిపోలను మూత వేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రభుత్వ రవాణా వ్యవస్థను ఆపేశారు. బస్సులు బస్సు డిపోలలోనే ఉండిపోయాయి. ప్రభుత్వం ప్రభుత్వ రవాణా వ్యవస్థను అందుబాటులో లేకుండా చేశారు. దానిని మేము నిర్బంధం అనుకొంటున్నాము. మరి వారేమనుకుంటున్నారో చెబితే సంతోషిస్తాను. మహబూబ్‌నగర్ జిల్లానుంచి దాదాపు 12నుండి14 లక్షల మంది ప్రజలు, కరీంనగర్ నుంచి దాదాపుగా 6 లక్షల ప్రజలు, నిజామాబాద్ నుంచి దాదాపు 5లక్షల మంది ప్రజలు గల్ఫ్ దేశాలకుగాని, ఇతర దేశాలకు, బొగ్గు బాయిలకు, గాని ముంబాయికి గాని వలసపోయారు. ఈ సమాచారం ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు.

ఆరు గంటలలో, పన్నెండు గంటలలో సర్వే అనడం వల్ల వారందరు రాలేకపోతున్నారు, వారందరికీ కూడ ఇబ్బందులు కలిగాయి. వీరందరు రావడానికి ప్రభుత్వ తరపున రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసి సర్వే చేస్తే బాగుండేది. పేద ప్రజలే వలసలకు వెళ్లుతారు కాబట్టి వారందరు సర్వేలో పాల్గొనలేక సర్వే ద్వార వచ్చే ప్రయోజనాలను కోల్పోయారు.

రెండో విషయం మనం దేశంలో ఆధార్ కార్డును ఐడి ప్రూఫ్‌గా తీసుకొంటాం. కేంద్ర ప్రభుత్వం రూ.3500 కోట్లు ఖర్చుచేసి గత 2 సంవత్సరములుగా ప్రయత్నం చేస్తుంటే కొన్ని రాష్ట్రాలలో60శాతం ఆధార్ కార్డులు వచ్చాయి.

మన రాష్ట్రములో కొద్దిగా ఎక్కువగా నమోదు జరగొచ్చు. రూ. 3500 వేల కోట్లు ఖర్చు చేసి కేంద్రప్రభుత్వం చేసిన సర్వేలోనే 60-70శాతం రిజల్ట్ వస్తే రూ.20కోట్లు ఖర్చు చేసి 12గంటలలో చేసిన సర్వే ద్వారా నూటికి నూరు శాతం రిజల్ట్ వస్తుందని ప్రభుత్వం అనుకుంటే ఎలా? దీనిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమున్నది. ఆ రోజు ప్రభుత్వం అన్నింటిని బంద్ చేశారు, కానీ బార్‌లు, వైన్ షాప్‌లు మాత్రం తెరిచి ఉంచారు. బస్సు డిపోలను బంద్ చేశారు. కానీ బార్‌లు మాత్రం తెరిచారు, రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని ప్రోత్సహిస్తుంది. రవాణా సౌకర్యం ఏర్పాటు ఉంటే12 గంటలలో హైదరాబాదు నుండి పల్లెలకు వెళ్లి సర్వేలో పాల్గొని తిరిగి వెనకకు రావడానికి అవకాశం ఉంటుంది. బస్ డిపోలను బంద్ చేస్తారు. కానీ, బార్‌లను, వైన్‌షాప్‌లను మాత్రం తెరిచారు. ఇలాంటి తప్పిదాలు రాష్ట్ర ప్రభుత్వం చేయడం వలన ప్రజలకు ప్రభుత్వం, ప్రజాప్రతినిదుల మీద చులకన భావం ఏర్పడే అవకాశం ఉన్నది. ప్రభుత్వం భవిష్యత్తు లో ఇలాంటి తప్పిదాలు చేయకూడదని మీ ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

ప్రభుత్వం ప్రజల సామాజిక స్థితిగతులు తెలుసుకోవడానికి సర్వే చేశామని చెబుతున్నారు. సమగ్ర సర్వే ఫామ్‌లో అప్పులకి సంబంధించిన కాలమ్‌ను ఎందుకు చేర్చలేదని నేను అడుగుతున్నాను. సామాజిక స్థితిగతులంటే కేవలం రాబడికి సంబంధించిన విషయాలే కాకుండా అప్పులకు సంబంధించిన విషయాలను సేకరించే కాలమ్ కూడా ఉండాలి. ఆస్తిలకంటే అప్పులు ఎక్కువ ఉంటే వాళ్లు పేదవారే. ఆ విధంగా చేయడం ద్వారా మనకు సరైన సమాచారం లభిస్తుంది. ప్రభుత్వం ఇలాంటి సర్వేలను చేయాలనుకున్నప్పుడు ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి లేదా అనుభవం ఉన్న వారి దగ్గర సలహాలు తీసుకొని చేయాల్సిఉండాలి. ఈ సర్వేలో మీకు పశువులు, కుక్కలు, బర్రెలు, ఎద్దులు, దున్నపోతులున్నాయా అని అడిగారు, కానీ అప్పుల గురించి ఎందుకు అడగలేదు. ప్రభుత్వం ఇలాంటి ఆధరాభాదరా సర్వేల వలన సర్వేలు చేశామని చెప్పుకోవటానికి మాత్రమే పనికొస్తుంది, కానీ వాస్తవంగా రాష్ట్ర ప్రజల వివరాలు, పరిస్థితులు కానీ లభించలేదు, దీని వలన పూర్తి సామాజిక స్థితిగతులు తెలువవు. పూర్తి సామాజిక స్థితిగతులు తెలువలాంటే ప్రజలకు ఎన్ని అప్పులున్నాయి, ఎక్కడెక్కడ కూడా ఉన్నాయన్న విషయం కూడా తెలుసుకోవాలి. అప్పుల గురించి ప్రభుత్వం టేకప్ చేయాలి. సమగ్రసర్వేలో డబుల్ ఎంట్రీలు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ విషయానికి నేను కూడా సంతోషిస్తున్నాను. ఎందుకంటే సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన వారికే దక్కాలి, దుర్వినియోగం కావద్దు, డబుల్‌ఎంట్రీలు ఉంటే చర్యలు తీసుకోవాలి. నిజామాబాద్ ఎంపి గారి వివరాలు నిజామాబాద్ జిల్లా నవీంపేట మండలం నూతనకల్ గ్రామంలోనూ, హైదరాబాదులోనూ రెండు చోట్ల నమోదయ్యాయి. ఎవ్వరి మీద చర్యలుతీసుకున్నారో, స్పష్టంగా, డొంకతిరుగుడు లేకుండా, రెండు ప్రాంతాలలో నమోదు చేసుకున్న నిజామాబాద్ ఎమ్‌పి గారి గురించి, రిజిస్టర్ చేసుకున్న అధికారుల మీద ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. ఆవిధంగా రెండుసార్లు నమోదు చేసుకున్న ఆ సభ్యుల మీద ఏమి చర్యలు తీసుకున్నారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి.

అదే విధంగా ప్రభుత్వం ఆధార్ కార్డు, సమగ్ర సర్వేను ప్రామాణికంగా తీసుకుంటే మీరు పెన్షన్ల విషయంలో మెమోలు ఇచ్చారు. మరల వ్యక్తిగతంగా తెల్లకాగితం మీద ధరఖాస్తులు చేయమన్నారు. సమగ్ర సర్వే జరిగిన తరువాత సమగ్రమైన సర్వే, సంపూర్ణమైన సమాచారం ఒక్క రోజులో మీరు సేకరించిన తరువాత మళ్లీ ఈ మెమోలు ఇచ్చి మీకు పెళ్లయ్యిందా? భర్త చనిపోయిందా? చనిపోతే సర్టిఫికెట్ తీసుకొనిరావాలని చెప్పారు. వితంతువులు మళ్లీ పెళ్లి చేసుకున్నారా లేదా అని వెరిఫై చేసుకొని ఆ వివరాలు సేకరించమని మీరు ఓరల్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఇంతకంటే దుర్మార్గం ఏమైనా ఉంటుందా? ఈ ప్రభుత్వాన్ని నడిరోడ్డులో నిలుచోబెట్టి రాళ్లతో కొట్టించాలి. ఆ విధంగా మహిళను అవమానపరుస్తారా? అధికారులకు ఆవిధంగా ఓరల్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా? మన తెలంగాణా ప్రజలను, మన ఆడపడుచులను మనం అవమానించుకోవడం మంచి పద్ధతా? నేనొక్కటే అడుగుతున్నాను. మెమో నం. 650కి /మండల్స్ / ఏ1.2014, తేదిః10.10.2014ని మీరు ఇచ్చారు. ఈ రకమైన మెమోలు ఇచ్చి, అధికారుల మీద రుద్ది ప్రజలను భయభ్రాంతులను చేయడానికి ఈ రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు మీ దగ్గరు ఉన్నందున మీకు మిగతా వివరాలేమి అవసరం లేదు. ఆ వివరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోండి లేదా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు ద్వారా మీరు నిర్ణయాలు తీసుకోండి.

నేను బంజారాహిల్స్ ఎమ్ఎల్ఏ కాలనీలో నివాసం ఉంటాను. సమగ్ర సర్వే రోజు మా ఇంటికి ఎవ్వరు రాలేదు. ఎలాంటి వివరాలు సేకరించలేదు. ఆ రోజు మొత్తం నేను ఇంటి దగ్గరే ఉన్నాను. ఈ విధంగా హైదరాబాదులో 20 నుంచి 25 శాతం సర్వే జరగలేదు. కావున, ఈ విషయం మీద ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఆధార్ కార్డులకు ఏవిధంగా అయితే కౌంటర్లను ఏర్పాటుచేశారో అదేవిధముగా ఈ రాష్ట్ర ప్రభుత్వం సమగ్రసర్వే కొరకు మండల కేంద్రాలలో కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సహకరించాలి. అదేవిధముగా నిజామాబాద్ విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు చెప్పాలి.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)ః అధ్యక్షా, సంక్షేమ పథకాల ప్రయోజనాలను పేద ప్రజలకు వర్తింపచేయడానికి, అర్హులైన ప్రజలను గుర్తించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఉద్దేశమని మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సర్వే దోహదపడుతుందని చెప్పిన సందర్భంలో ఇటీవల ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల కొరకు, పెన్షన్ కొరకు మరల ధరఖాస్తులు ఎందుకు పెట్టవలసి వచ్చింది. సర్వే సమాచారం ఆధారంగా ఎందుకు వర్తింపచేయకుండా మరల ఎందుకు దరఖాస్తులు చేయమన్నారు. హైదరాబాదులో దాదాపు 80శాతము సమగ్ర సర్వే పూర్తయ్యింది. మిగిలిన 20శాతము నమోదు చేసుకోని ప్రజల కోసం మరల నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? రెండవది హైదరాబాదు మురికివాడలలో ఉండేవారు, స్లమ్స్‌లో ఉండే పేదప్రజలు పాలమూరు ఇతర జిల్లాల నుంచి వచ్చినవారు సర్వే నిమిత్తం వారి ప్రదేశాలకు వెళ్లడం జరిగింది. వారు హైదరాబాదులో అర్హులుగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు వారికి వర్తిస్తాయా మరల వారు ధరఖాస్తులు చేసుకోవాలా, వారిని ఇబ్బందులకు గురిచేస్తారా? అనే విషయం ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయాలి. అసలు సర్వే యొక్క ప్రయోజనం, ఉపయోగాలు ఏమిటనేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి.

సర్వే సమాచారం సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడినట్లయితే ఎందుకు మీరు మరల రేషనకార్డులకు, పెన్షన్లకోసం దరఖాస్తులు చేయమని చెప్పారు. ఆ విధంగా చేయడం వలన ఎంతో మంది వృద్ధులు, ముసలివాళ్లు ఎండలో నిలబడలేక, పడిగాపులు పడి చనిపోయారు. ఆ విషయం మీకు కూడా తెలుసు. ఇది వారికొక శిక్షలాగ మారింది. దయచేసి నేను చెప్పే విషయం సమగ్ర సర్వే డేటా పరిగణలోకి తీసుకుంటే అర్హులకు సంక్షేమ పథకాలను కంటిన్యూ చేయవచ్చని మీ ద్వారా కోరుతున్నాను. ఈ విషయం గురించి స్పష్టం చేయవలిసిందిగా మంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః జాఫర్ హుస్సేన్ గారు.

جناب جعفر حسین (Sri Jaffar Hussain): اسپیکر صاحب! میں پہلی چیز یہ پوچھنا چاہتا ہوں کہ جو گھر گھر سروے کیا گیا، اس میں حکومت کا مقصد کیا ہے، یہ لوگ کس طرح کی اسکیم دینا چاہتے ہیں اور غریب خاندانوں کے فائدے کے لئے یہ کیا کیا کر رہے ہیں، اس کی تفصیلات آج تک سامنے نہیں آئیں۔ یہ کہتے ہوئے 19.08.2014 کو سروے شروع کروادئے کہ ایک دن میں پورے تلنگانہ میں گھر گھر سروے ہوگا۔ بڑی خوشی کی بات ہے کہ حکومت تلنگانہ نے اتنا بڑا قدم اٹھایا کہ ایک دن میں پوری دنیا میں نہیں ہونے والی چیز کو تلنگانہ حکومت میں کیا گیا ہے۔ بے شک بہت اچھا کام کیا گیا، مگر میں یہ پوچھنا چاہتا ہوں کہ کیا ایک دن کے اندر جو سروے کروا رہے تھے، اس کا مقصد کیا تھا؟ آخر کس لئے ایک دن میں سروے کروانا حکومت کے لئے ضروری ہوگیا تھا جس میں خاص طور سے یہ اعلان کیا گیا تھا کہ سروے کے وقت کس کا گھر ذاتی ہے، ایر کنڈیشن گھر میں ہے کیا، Income Tax payee ہے کیا، یہ جو افواہیں پھیلائی گئیں، تمام پبلک پریشان ہوکر زیراکس سنٹروں پر لائین لگائی تھی۔ اس کے بعد کورٹ میں ایک کیس جانے کے بعد یہ declare کیا گیا کہ سروے میں یہ تمام documents دینے کی ضرورت نہیں ہے، جس کو جو willing ہے، وہ اپنے documents کے حساب سے

لکھائیے۔ بے شک آپ نے اچھا کام کیا، مگر میں یہ پوچھنا چاہتا ہوں کہ جو سروے ایک دن میں کیا گیا، کیا آپ کے پاس کوئی expert team موجود تھی؟ آپ کے پاس کوئی expert team موجود نہیں تھی، مگر آپ نے اسکول و کالج کے طلبہ کو سروے کے لئے لیا اور ان کو سروے کے لئے بھیج دیا گیا۔ ایک طالب علم نے پہلے دن آ کر فارم تقسیم کیا، لیکن دوسرے دن وہ غائب ہو گیا، مگر ان لوگوں کو سوچنا چاہئے کہ ایک دن میں جب سروے کیا گیا، تو میں چیف منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ آپ نے بہت اچھا کام کیا، جتنے بچھڑے ہوئے خاندان تھے، سب کو ایک جگہ جمع کر دیا، اگر بہو گھر سے بھاگ کر گئی تھی، تو وہ بھی سروے کے اندر آ گئی کہ سی ایم صاحب کیا دینے والے ہیں، یہ سوچ کر بہو بھی گھر پر آ گئی، ساس پریشان تھی کہ پانچ سال کے بعد بہو گھر پر آ گئی، کیا بات ہے؟ مگر بہت خوشی کی بات ہے۔ مجھے اس دن ایک اور چیز دیکھنے سے خوشی ہوئی کہ ایک بنڈی بھی سروے کے دن روڈ پر موجود نہیں تھی، ایک ہوٹل بھی کھلی نہ تھی، ایک ڈر سا پیدا کر دیا گیا تھا۔ اس کے ساتھ ساتھ 100% سروے کا جو مقصد تھا، وہ نہیں ہوا۔ یہاں پر figures آتے ہیں کہ 80% تک سروے ہوا ہے، تو balance survey حکومت کب کرنا چاہتی ہے، کیسے کرنا چاہتی ہے اور کیا فوائد تلنگانہ کی عوام کو دینا چاہتی ہے، یہ بتانا بہت ضروری ہے۔ اگر یہ چیز نہیں بتائیں گے تو عوام پریشان ہو جائے گی۔ No doubt آپ نے 19th کو سروے کا اعلان کیا، لیکن یہ نہیں کہا کہ اس کے فوائد کیا ہیں۔ اگر آپ اس کے فوائد بتا دیتے تو ہر آدمی آگے بڑھ کر سروے میں حصہ لیتا اور اپنی ساری تفصیلات واضع کر دیتا۔ اگر آپ data نکال کر دیکھیں تو آپ کو پتہ چلے گا کہ غریبوں کا جتنا سروے ہوا ہے، 60% سے زیادہ data صحیح نہیں تھا۔ میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ جو سروے ہوا ہے، اس کا اصل مقصد کیا ہے، اس سے غریبوں کو کیا فائدہ ہوگا، اس کے بارے میں آپ ضرور بتائیں۔

**10.45 ఉ.** డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రసంగిస్తూ ఒక మాట చెప్పారు. ఈ రాష్ట్రంలో 84 లక్షల కుటుంబాలున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు, 16 లక్షల గులాబి రేషన్ కార్డులను జారీ చేసింది. మొత్తం కలిపి ఒక కోటి ఏడు లక్షల రేషన్ కార్డులున్నాయి. దాదాపు 21 లక్షల మంది లబ్ది పొందవలసి ఉండగా, అలాంటి వారు కాకుండా, బోగస్ రేషన్ కార్డులున్న వారు లబ్ది పొందుతున్నారని, బోగస్ కార్డులు ఏరివేయడానికి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. మిగతా గౌరవసభ్యులు చెప్పినట్లుగా రాష్ట్రంలో ఒక యుద్ధ వాతావరణాన్ని క్రియేట్ చేసి, సర్వేలో పాల్గొనకపోతే రాష్ట్రంలో లేనట్లుగా ఉంటారు అన్న భావన కలిగించడం జరిగింది. దూరం నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకులోనై తమ సొంత గ్రామాలకు వచ్చి పేరు నమోదు చేయించుకున్నారు. అప్లికేషన్లలో ఏమి రాయాలో కూడా తెలియనటువంటి వారు, సర్వే గురించి అవగాహన లేనటువంటివారు సర్వేలో పాల్గొన్నారు. మొన్న పెన్షన్లు ఇచ్చేటప్పుడు మళ్లీ దరఖాస్తు పెట్టండి అని అన్నారు. ఎంపిడీఓలను ప్రతి ఇంటికి పంపించి మళ్లీ ఒక సారి సర్వేని వెరిఫై చేయించారు. నా నియోజకవర్గంలోని పటోళ్లలో చదువుకున్నటువంటి వారు ఎక్కువగా ఉన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి అక్కడ 23 తప్పుడు కేసులున్నాయని తేలింది. ఎంఆర్ఓలు, ఎంపిడీఓలు మళ్లీ సర్వే చేసినా తప్పులున్నాయి. ఇప్పటికైనా సరే, మళ్లీ ఒక సారి సర్వే చేయించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు 84 లక్షల కుటుంబాలున్నాయని చెప్పారు. మంత్రి గారిచ్చిన సమాధానంలోనే ఒక లక్షా తొంభై ఏడు వేల కుటుంబాలున్నాయనే మాట చెప్పారు. సర్వే చేయలేనటువంటి కుటుంబాల సంఖ్య అయిదు లక్షలుంటాయని పత్రికలలో చదవడం జరిగింది. గతంలో ఇచ్చిన కార్డుల సంఖ్య కరెక్టేనని ఈ సమగ్ర సర్వే ద్వారా తేలిందని తెలియజేస్తున్నాను. నా డిమాండ్ ఒక్కటే. తప్పు చేసిన అధికారులపై ఏ విధమైన చర్య తీసుకుంటున్నారు? సర్వే పేరిట దూర ప్రాంతాలలో ఉన్న వారు సొంత గ్రామానికి వస్తూ దాదాపు పది మంది మహబూబ్‌నగర్‌లో చనిపోవడం జరిగింది. వారికి ఎలాంటి నష్టపరిహారం ఇస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

اکبر الدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! ہماری پارٹی کے ایم ایل اے نے ابھی بات کی ہے، مگر میں ایک چیز یہ کہنا چاہوں گا کہ کل حکومت کی طرف سے جو resolution آیا تھا، وہ تلگو میں تھا۔ کل سے آج تک اس کا ترجمہ نہ انگریزی میں ملا، نہ اردو میں۔ وہ کیا resolution تھا، کیا تھا، ہم کو معلوم ہی نہیں۔ یہ اردو کے ساتھ کیسی ناانصافی ہے صاحب؟ کیا ایوان میں اردو کا ترجمہ کرنے والے کوئی نہیں ہیں؟ آج تک کبھی ایسا نہیں ہوا صاحب! Resolution آیا بھی، پاس بھی ہو گیا اور چلا بھی گیا۔ ہم نے کہا کہ اردو میں دو صاحب، اگر اردو میں نہ ہو تو انگریزی میں دو۔ نہ انگریزی میں آیا نہ اردو میں آیا۔ میں نے جا کر سکریٹری صاحب سے پوچھا کہ صاحب! اگر انگریزی میں ترجمہ آیا تو ذرا وہ دے دو، اپنے آفس میں رکھنا ہے۔ انہوں نے کہا کہ نہیں صاحب! انگریزی میں بھی نہیں آیا، اردو میں بھی نہیں آیا۔ یہ کام کب ہوگا صاحب؟ اردو کے ساتھ ناانصافی مت کیجئے صاحب۔ یہاں اسمبلی میں ترجمہ کرنے والے نہیں ہیں۔ شام میں اردو مترجم بھی یہاں موجود نہیں تھا۔ اردو کے ساتھ ایسا کیسے ہوگا صاحب؟ آپ یہاں پر اردو والوں کو appoint کیجئے۔ یہاں جو اردو سے واقف تھے، جانتے تھے کہ اردو تلنگانہ کی زبان ہے، ان لوگوں کو آندھرا پردیش کی اسمبلی میں ڈال دیا گیا! یہ کیسا معاملہ ہے صاحب؟ وہاں اردو بولنے والے کوئی بھی نہیں ہیں، یہاں اردو بولنے والے ہیں، لیکن اردو کا اسٹاف نہیں ہے۔ ذرا اس پر توجہ دیجئے صاحب۔

جناب ایٹلا راجیندر (Sri Etala Rajender): اکبر صاحب! کل آپ نے جو کہا تھا کہ 57 سال کے بعد اردو میں کسی چیف منسٹر صاحب نے بات کی تو وہ ہمارے چندر شیکھر راؤ صاحب ہیں۔ ہمارے کو بھی اس بارے میں concern ہے۔ ضرور ہم اس تعلق سے کچھ کریں گے۔

(INTERRUPTIONS)

శ్రీ ఇ. రాజేందర్ : స్పీకర్ గారూ, సభను ఆర్డర్‌లో పెట్టండి. తెలంగాణా - రీ ఓరియెంటెడ్ తెలంగాణా, తెలంగాణా - రీ ఇన్‌వెంటెడ్ తెలంగాణా అని మా ముఖ్య మంత్రి గారు చెబుతుంటారు.

("మీ ముఖ్యమంత్రి గారు కాదు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి" అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఏ.రేవంత్ రెడ్డిచే అంతరాయం)

మన ముఖ్యమంత్రి గారు. రేవంత్ రెడ్డి గారు, మీరు చంద్రబాబు నాయుడు గారిని మీ ముఖ్యమంత్రి అనుకుంటున్నారు.

అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత సమగ్ర సర్వే చేయించాలని ఆలోచన లేదు. 14 సంవత్సరాలుగా వారితో మాకు అనుబంధం ఉంది. వేల గంటలు చర్చల్లో పాల్గొన్న తరువాత, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాపర్‌గా స్టాటిస్‌టిక్స్ లేవని, దాని వల్ల మనం మన ప్రణాళికను నిర్దేశించుకోలేకపోతున్నామనే భావనను ముఖ్యమంత్రి గారు అనేక సార్లు వ్యక్తం చేశారు. మేము తెలంగాణ ఉద్యమంలో భాగంగా జిల్లాలకు వెళ్లినప్పుడు ఒక్కొక్క కులం వారు వచ్చి, మా కులం ఇది, మా జనాభా ఇంత మంది ఉన్నారు, మాకు ఈ సౌకర్యాలు కల్పించండని చెప్పినప్పుడు మేము ఆశ్చర్యపోయాము. నేను సివిల్‌సప్లైస్ మినిస్టర్‌గా కూడా పనిచేశాను. మీకు తెలుసు. మన కుటుంబాల సంఖ్య కంటే, మన జనాభా కంటే ఎక్కువగా వైట్ రేషన్ కార్డులు, పింక్ రేషన్ కార్డులున్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది. జనాభా కంటే, కుటుంబాల కంటే రేషన్ కార్డులు ఎక్కువగా ఉన్నాయంటే మనం ఎటు వైపు వెళ్తున్నామనే భావన ఏర్పడింది. బయట వాళ్లు అనుకున్నట్లుగా ఆషామాషీగా జరిగింది కాదు. కొన్ని వేల గంటలు ఈ విషయంపై చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఆలోచించి రూపకల్పన చేసుకున్నాం. దాదాపు 4 లక్షల మంది ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొనడం జరిగింది. మీకు తెలుసు. కొంతమందికి గ్రామాల్లో ఓట్లు ఉంటున్నాయి, పట్టణాలలో కూడా ఓట్లు ఉంటున్నాయి. ఎక్కడా డూప్లికేషన్ ఉండకూడదని, ఒక వ్యక్తి ఎక్కడ తన ఓటును ఎంట్రీ చేయించుకుంటాడో సర్వే ద్వారా తెలుస్తుంది. 99 శాతం ఎక్యురసీ వస్తుందనే భావనతో ఈ సర్వేకు శ్రీకారం చుట్టడం జరిగింది.

**11.00 ఉ.**

నాకు తెలిసి ప్రపంచమే నివ్వెరపోయే పద్ధతిలో, ప్రపంచంలోనే అనేక మంది మెచ్చుకునే పద్ధతిలో, గౌరవ ప్రధానమంత్రి గారు కూడా మన ముఖ్యమంత్రి గారు కలిసినప్పుడు సమగ్ర కుటుంబ సర్వే చేయడం ఎలా సాధ్యమైంది, చాలా గొప్పగా నిర్వహించారని మెచ్చుకుంటే మన రాష్ట్రంలోని కొంతమంది నాయకులు మాత్రం ప్రశంసించి మద్దతివ్వాల్సింది పోయి కోడి గుడ్డుకు ఈకలు పీకడానికి ప్రయత్నం చేసినట్లుగా చేస్తే ఇది తగునా అని అడుగుతున్నాను. ఇప్పుడే సభ్యులు జీవన్‌రెడ్డి గారు ప్రశ్న అడిగారు. మన ముఖ్యమంత్రి గారికి ఉన్న కన్‌సర్న్ ఏమిటంటే మన రాష్ట్రం కొత్తగా ఏర్పడింది, ఇప్పటివరకు అనేక మార్లు మన సమస్యల గురించి ప్రస్తావించినా మన గొంతు నొక్కే ప్రయత్నం చేయడమే కాకుండా స్పందించిన పాపాన పోలేదు. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్కడ ఉండి అడిగినప్పుడు నువ్వు చెప్పాలా, గుర్తు చెయ్యాలా, మాకు తెలియదా, ప్రభుత్వం ఎప్పుడు చెయ్యాలో, ఎలా చెయ్యాలో, ఏం చెయ్యాలో మాకు తెలియదా అని జవాబులొచ్చాయి.

సభ్యులు జీవన్‌రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు వారు స్పందించడమే కాదు సమస్య మీద మీకు ఎంత కన్‌సర్న్ ఉన్నదో మా ప్రభుత్వానికి కూడా అంతే కన్‌సర్న్ ఉన్నది. దీనిని ఇంకా సమగ్రంగా చేసుకోవాలి. అవసరమైతే అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుకు తీసుకెళ్లే కార్యక్రమం చేస్తున్నారు తప్ప మీరు అడిగితే మేం చెయ్యాలా అనే భావనలో మాత్రం మా ప్రభుత్వం లేదు. మన ముఖ్యమంత్రి గారు పదే పదే వందల సార్లు ఇదే సభలో లేచి మీకు సమాధానం చెబుతున్నారంటే ఈ సభ మీద, ఈ పార్టీల మీద ఎంతో కొంత నివృత్తి చేయాల్సిన అవసరమున్నది, విశ్వాసం పెంచాల్సిన అవసరమున్నదని భావిస్తున్న ముఖ్యమంత్రి గారి ఆలోచనను, సెన్సిటివిటీని పోగొట్టొద్దని మనవిచేస్తున్నాను. ఎప్పుడంటే అప్పుడు ఎటువంటి సమస్య మీద అయినా ప్రభుత్వ పెద్దగా, ముఖ్యమంత్రిగా స్పందించడానికి ఆస్కారం కల్పించే పద్ధతిలో మన చర్చలు, సభా సంప్రదాయాలు ఉండాలి తప్ప విఘాతం కల్గించే పద్ధతిలో ఉండకూడదని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

సర్వేకు సంబంధించి హైదరాబాదు వంటి నగరాలలో కొంత ఇబ్బంది ఉంటే ఉండొచ్చు. ఒకటి, రెండు శాతం సర్వే పూర్తి కాకపోవచ్చు. 99 శాతం ఉంటే సంతోషపడతాం. ఎక్కడైనా సర్వే చేయాల్సింది ఇంకా మిగిలి ఉంటే తప్పనిసరిగా దానిని చూసుకునే ప్రయత్నం చేస్తాము. మేం కుటుంబ సర్వే చేయించింది తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం, పెన్షన్ల కోసం కాదు. కుటుంబ సర్వే చేసింది తెలంగాణ ప్రాంతంలోని ప్రజల ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, ఉద్యోగుల వంటి అనేక విషయాల గురించి సమగ్రమైన సమాచారం సేకరించడం కోసమే మేం సర్వే చేయించాం.

మేం ఈ మధ్య మలేసియాకు వెళ్లినప్పుడు అక్కడ నివశిస్తున్న తెలుగువారు చెప్పేదేమిటంటే కుటుంబ సర్వే గురించి మేం ఇండియాకు వచ్చి వెళ్లామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డలు ఇంత గొప్పగా స్పందిస్తుంటే ఇక్కడున్న కొద్ది మంది మాత్రం సర్వే గురించి అపహాస్యంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. తెలంగాణ ప్రాంతంలో దసరా పండుగకు, పెళ్లిళ్లకు మాత్రమే కుటుంబ సభ్యులు కలుసుకున్న సాంప్రదాయముంటుంది. కానీ కుటుంబ సర్వే సందర్భంగా అన్ని కుటుంబాలు కలిసిమెలిసి ఉండటమే కాకుండా చాలా మంది భార్యాభర్తలు విడిపోతామని కోర్టులలో దరఖాస్తులు పెట్టుకొన్న వారు కూడా మరలా కలుసుకునే వాతావరణం కల్పించడానికి దోహదపడింది. వైషమ్యాలతో రగిలిపోయే కుటుంబాలు కూడా కలిసిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పల్లెల్లో మళ్లీ మన గతాన్ని స్మరించుకొనే వాతావరణం కల్పించబడింది. గతంలో మానవ సంబంధాలు, కుటుంబ వ్యవస్థ ఏ విధంగా ఉండేదో, కులం, మతం అనే తారతమ్యం లేకుండా వరసలు పెట్టుకొని పిలుచుకున్న వాతావరణం ఏ రకంగా ఉండేదో అది ఇప్పుడు మళ్లీ రాబోతున్నదని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రాంతం గురించి తొంభై, తొంభై అయిదు శాతం సమగ్రమైన సర్వే ప్రభుత్వం దగ్గర ఉన్నది. యాభై ఏడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం ఏం కోల్పోయిందో ఆ కోల్పోయిన ప్రజానీకానికి అన్ని పథకాలను అందించడమే ప్రధానమైన అజెండాగా రూపొందించబోతున్నాం. మేం ప్రకటించే పథకాలు అమలుకు సాధ్యమవుతుందా అని అనుకుంటున్నారు కానీ కచ్చితంగా తప్పనిసరిగా అమలు చేయాలనే తపన ఉంటే సాధ్యమవుతుంది. ప్రజలకు రాజకీయ పార్టీల మీద రాజకీయ నాయకుల మీద విశ్వాసం తగ్గుతున్న సందర్భంలో మరలా ఆ విశ్వాసాన్ని తిరిగి కల్పించేందుకు మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీనివల్ల మాకు గౌరవం పెరగడమే కాకుండా మిగతా పార్టీలకు కూడా గౌరవం పెరుగుతుంది.

ఏ పార్టీకి చెందిన సభ్యులైనా సరే ఏ గ్రామానికి వెళ్లినా పెన్షన్ల గురించి లేదంటే, సొంత ఇంటి గురించి లేదంటే తెల్ల రేషన్ కార్డుల గురించో అడిగే పరిస్థితులున్నాయి. గతంలో పెద్దలు జానారెడ్డి గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మేం కోటి రూపాయల మంజూరు కోసం గీతారెడ్డి గారి దగ్గరికొచ్చి రిక్వెస్ట్ చేసేది. కానీ మా ప్రభుత్వంతో దరఖాస్తులిచ్చి దండం పెట్టే పరిస్థితులు ఉండవు. అందరి నియోజక వర్గాలలోని గ్రామ గ్రామానికి, ఇంటింటికి నీటినందించే పథకం అతి త్వరలో చేపట్టబోతున్నాం. ఏ నియోజకవర్గంలోనైనా సరే దరఖాస్తులు పెట్టకుండానే ప్రతి రోడ్డును బాగు చేసే కార్యక్రమం కూడా చేపట్టబోతున్నాం. మా ప్రభుత్వానికి పాలించే నైతిక హక్కు ఉన్నదా లేదా అనేది భవిష్యత్తులో ప్రజలు గుర్తిస్తారు. మా ప్రభుత్వం ఎవరినీ విమర్శించడానికి, దాడి చేయడానికి సిద్ధంగా లేదు. అందరినీ కలుపుకొని బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కృతనిశ్చయంతో పనిచేయాలనే సంకల్పంతో ఉన్నదని తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, through You, I would like to ask the Hon'ble Minister two or three questions. The First Question which I would like to ask – after this Survey all the information which was collected, is there any proposal from the Government side to make it public? Is the Government going to table the information collected in this House? Because the information which has been collected needs to be shared with the public and also it needs to be shared in this House. Kindly give information on this.

Secondly, the Hon'ble Minister has not mentioned about how many houses that were left. The Surveyor concerned never went to all the houses. As far as GHMC area is concerned, I would like to go on record and say, more than 25 per cent of houses have not been surveyed. Is there any proposal to conduct survey again for them? Or is there any proposal from the Government side to open up a Website asking those people whose houses were not surveyed to furnish the information in the prescribed form through e-Seva Centers? I would like to know from the Hon'ble Minister.

Thirdly, the very important thing is that Hyderabad has become a Cosmopolitan City. In Hyderabad people coming not only from Andhra and Rayalaseema, but from other States like UP, Bihar, Maharashtra etc., have been living in Hyderabad for years and years together. Will the benefits meant for Below Poverty Line, benefit of Scholarship or the benefit of any Welfare Scheme of the Government be denied to the people belonging to those States? Their Grand Parents and Parents might have born in their respective States, but their children have been born here. There has been a doubt in the minds of those

people that the benefits being extended by the Government would be denied to them. I would like to have a specific and clear answer on this. If the Government proposes to deny them the benefits being extended by it after survey, our MIM Party will oppose any such action and we fight against it. We are all Indians. We have a right to live in this Country freely. I hope that the Government will not use the survey to deny the benefits to those people coming from other States and living in Hyderabad for years and years together.

(డా.కె.లక్ష్మణ్, శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గార్ల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావు : అధ్యక్షా, ఎట్టి పరిస్థితులలోనూ 11.00 గంటల వరకు క్వశ్చన్ అవర్ ముగించుకోవాలని బి.ఏ.సిలో నిర్ణయించుకున్నాం. దానికి గౌరవ ప్రతిపక్షసభ్యులు ఒప్పుకున్నారు. ఇప్పటికే 11 గంటల 15 నిమిషాలు అయింది.

(అంతరాయం)

11.00 ఉ. మిస్టర్ స్పీకర్ :- ఇప్పటికే 11-15 ని. అయింది .

శ్రీ టి . హరీష్‌రావు :- ఇంకొక ఫారమ్‌లో రమ్మనండి........స్పీకరుగారు ఒక అడుగు ముందుకు వేసి, ఇది ప్రధాన అంశం అని అందరికి అవకాశం ఇచ్చారు . జీవో ఇచ్చారు అధ్యక్షా.

శ్రీమతి డి.కె . అరుణ మాట్లాడాలంటె, 344 రూలు కింద రావాలి . కాలింగ్ ఎటెన్షన్ కింద రావాలి బిఏసిలో తీసుకున్న నిర్ణయాలను పాటించాలి . 11-00 గంటలకు ముగించాల్సి వుంది. స్పీకరుగారు ఒక అడుగు ముందుకు వేసి, ప్రదాన అంశంగా దృష్టిలో పెట్టుకొని 15 నిముషాలు అదనంగా ఇచ్చారు ఇప్పటికే ..చర్చ జరగాలంటె, ఇంకో ఫారమ్‌లో రమ్మనండి? దయచేసి, ఎజెండాను ముందుకు తీసుకోవడానికి విపక్షాలు సహకరించాలి.

డా. కె . లక్ష్మన్:- ఒక్క నిముషం సార్ .......

మిస్టర్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి......

శ్రీ ఈటెల రాజేందర్:- ఎక్కడైనా మిగిలినవి వుంటె, తప్పకుండా వాటిని సరిచేసే ప్రయత్నం చేస్తాము . సర్వే అనేది.......

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :- నోటీసు ఇవ్వండి?.........

శ్రీ ఈటెల రాజేందర్:- ఎప్పుడు , ఎప్పుడు ప్రభుత్వానికి సమాచారం కావాలని అనుకుంటె అప్పుడు తెప్పించుకుంటుంది.

డా. కె. లక్ష్మణ్ :- క్లారిఫికేషన్ అధ్యక్షా .........

శ్రీ హరిష్‌రావు:- మేము వెనుకకు పోము. ఇది ఎమి లొల్లి చేస్తున్నారు. దయచేసి, ఛైర్‌తో సహకరించండి......బడ్జెట్‌మీద మాట్లాడే అవకాశం వుంది. అదే అంశం మీద మాట్లాడండి. ఇది సరైన సమయం కాదు. ఇది సరైన సమయం కాదు. ప్రతిసారి, జరుగుతున్నది. పట్టుపట్టడం కాకుండా వుంటె బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- బిజినెస్‌ను కంప్లీట్ చేయాలి . క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్........

(అంతరాయం)

డా. కె . లక్ష్మణ్ :- అధ్యక్షా,..... ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనారిటి, వారి లెక్కలకు లీగల్ శాంక్టిటి వుందా? మంత్రిగా చెప్పాలి . సర్వే ఎందుకు చేశారు . ముఖ్యమంత్రిగారు చెప్పారు .. make it clear......

శ్రీ ఏ . రేవంత్‌రెడ్డి:- సాధ్యం కాదు . స్పెసిఫిక్‌గాపర్పస్ వుంది . గంటసేపు మాత్రమే జరిగింది .మూడు క్వశ్చన్స్ కూడా కంప్లీట్ చేసుకోలేదు .

(అంతరాయం )

MR.SPEAKER:- please Sit down .........
ఫైనాన్సు మినిష్టరుగారు మాట్లాడండి.

శ్రీ ఈటల రాజేందర్:- ఇప్పటికే డిప్యూటీ కమిషనర్‌గారు GHMC ఆ సమాచారం సేకరిస్తున్నారు .మిగిలి వుంటె, వాటిని కూడా సేకరించడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ జనాభా కచ్చితంగా తెలుస్తుంది . ప్రభుత్వానికి తెలియకుండా వుండదు.. 2011 జనాబ లెక్కలు ఈ విధంగా వున్నాయు.. మేము చేసిన సర్వే కూడా వుంది కదా. ఖచ్చితంగా ఏ రూపంలో వచ్చినా తప్పకుండా చెప్పుతున్నాము .

(అంతరాయం)

డా. కె . లక్ష్మణ్ :- డేటా వుంటె చెప్పండి?

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు ఆన్సర్ చేస్తున్నారు .

డా. కె . లక్ష్మణ్ :- డేటా చెప్పకపోతే, .......సెర్ప్ సర్వీసెస్ ఎవరికోసం ? డేటా వుండాలి కదా? బిసిలు 8౦ శాతం పైగా వున్నారని, ముఖ్యమంత్రిగారు అంటున్నారు . స్టాటిస్టిక్సు కావాలి.

శ్రీ ఈటల రాజేందర్:- గౌరవ సభ్యులు కూర్చొండి . కుటుంబ సర్వే గురించి చెప్పుతాను . ప్రభుత్వం మీద విశ్వాసం లేదు, సభ మీద విశ్వాసం లేదు. నేను ఏమి అంటున్నా అంటె, అడుగకుండానే సమాధానం చెప్పాలి అంటున్నారు. అధ్యక్షా, ఇప్పటికే

వున్న సమాచారం ప్రకారం, కుటుంబ సమగ్ర సర్వే ఎస్సి, ఎస్టి, బిసిల పాపులేషన్ ఈ రాష్ట్రంలో ఎస్సిలది 17.5, శాతం, ఎస్టిలది 9.91 శాతం, బిసిలది 51.08 శాతం, ఓసిలది 21.5, మైనారిటీలు వేరే వారిని కలుపుకుంటె, 14.46 శాతం వుంది . ఇది ఇప్పటికి వున్న సమాచారం .

(అంతరాయం)

(కాంగ్రెసు , టిడిపి సభ్యులు పోడియంలోకి వచ్చారు)

MR.SPEAKER :- Tea brake for 10 minutes.

(The House then adjourned at 11.20 AM)

11.45 ఉ.

THE HOUSE REASSEMBLED AT 11.46 A.M.

(HON'BLE SPEAKER IN THE CHAIR)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

*193-Q.- Sri Malipeddi Sudheer Reddy and Smt. Aruna D.K.:- Will the Minister for Prohibition and Excise be pleased to state:

(a) whether it is a fact that several toddy shops were run illegally selling illicit and adulterated toddy in the State, causing the loss of lives of several people;

(b) whether it is a fact that the Government is contemplating to reopen Toddy sale depots in twin cities of Hyderabad and Secunderabad; and

(c) if so, the measures proposed to be taken to prevent the sale of illicit and Adulterated Toddy to protect the lives of Toddy consumers?

Minister for Prohibition and Excise (Sri T. Padma Rao):- (a) No, Sir.

(b) Yes Sir.

(c) As per Rule 16 & 27 of the A.P. Toddy Rules, 2007 the licensee shall sell unadulterated Toddy. In order to check adulteration in Toddy all the field officers are provided with kit for detecting Chloral Hydrate/ Diazepam by way of conducting of spot test. Chemical examiner of Regional Excise Laboratory has been provided with equipment to detect Alprozolam in the Toddy. Inspections will be conducted at regular intervals and cases of adulteration will be detected and licences will be suspended/cancelled as per Section 31 of A.P. Excise Act, for contravention of Rule 16 & 27 of A.P. Toddy Rules, 2007.

*219-Q.- Sarvasri Bigala Ganesh and Malipeddi Sudheer Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Government has decided to introduce New Policing System in Hyderabad City on the lines of New York and London to provide adequate security and safety to the citizen;

(b) whether it is also a fact that funds have been sanctioned and released especially for purchasing new vehicles and for installing C.C. Cameras at strategic locations; and

(c) the special measures being taken for the safety and security of Women in Hyderabad?

Minister for Home (Sri Naini Narasimha Reddy):- (a) Yes Sir.

(b) Yes Sir.

The Government have sanctioned an amount of Rs. 312,74,91,000/- (Rupees Three hundred twelve crores seventy four lakhs and ninety one thousand only).

(c) It is proposed to increase the number of women police stations over a period of 3 to 4 years to 80 police stations ie., at least one women police station at each police sub division. It is proposed to have a help desk where the complainant is received in the police station and guided by the department. It is proposed to have a help desk where the complainant is received in the police station and guided by the department. It is proposed to impart counseling to the police station staff on etiquette, culture change management especially towards women and weaker sections and in the next six months each police station, circle office, Sub divisional police office will have a camera that records proceedings 24 hours. This will ensure transparency which

is a key performance indicator of police functioning and to allay fears of police misdemeanor.

*111-Q.- Sri Nallamothu Bhaskar Rao:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether it is a fact that records relating to the then submerged villages and displaced persons during construction of Nagarjuna Sagar Project, are not available;

(b) whether it has been brought to the notice that as a result of which, several problems are arising with regard to submerged villages and nativity of legal heirs of displaced persons of the said areas; and

(c) if so, the measures being taken to safeguard the interests of those displaced persons?

Minister for Irrigation (Sri T. Harish Rao):- (a)&(b) No, Sir.

(c) Does not arise.

*145-Q.- Sri Rasamai Balakishan:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government has decided to protect and promote Film Industry in Hyderabad;

(b) whether the Government is contemplating to construct a Cinema City on the lines of Hollywood in about 2000 acres in the outskirts of Hyderabad City; and

(c) if so, the details thereof?

Chief Minister (Sri K. Chandrasekhar Rao):- (a) Yes Sir.

(b) Matter is under consideration.

(c) Does not arise.

*83-Q.- Sarvasri Solipeta Ramalinga Reddy and Chintala Rama Chandra Reddy:- Will the Minister for Finance and Planning be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to constitute State Advisory Council consisting of Experts, Learned Persons, Intellectuals, Editors and Journalists;

(b) if so, the details thereof; and

(c) whether there is any proposal to constitute such Advisory Committees at district level?

Minister for Finance (Sri Eatala Rajender):- (a) Yes Sir.

(b) It is proposed to constitute a State Advisory Council, under the Chairmanship of the Hon'ble Chief Minister, with experts and specialists from various walks of life, such as, Economics, Public Administration, Governance, Human Rights, Education, Public Health, Journalism, Culture and Sports etc., to advise the State Government on issues of public importance and governance.

(c) No, Sir.

MR. SPEAKER: The remaining questions are deemed to have been answered.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

I have received four notices for adjournment motion. The adjournment motion given notice of by Sri Sandra Venkata Veeraiah regarding lot of injustices caused to the public due to decisions of the Government on Old Age, Disabled and Widow Pensions is disallowed.

The adjournment motion given notice of by Dr. K. Lakshman regarding the establishment of Telangana Public Service Commission and filling up of vacant posts in Government Departments is disallowed.

The adjournment motion given notice of by Sri R. Ravindra Kumar regarding the need to allot 3 acres of agriculture land to each ST family on par with dalits is disallowed.

The fourth adjournment motion given notice of by Sri Sunnam Rajaiah regarding the need to discuss the issue of allotting 3 acres of land to Girijans is also disallowed.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that a Working Lunch has been arranged at 1.00 p.m., for the Hon'ble Members in the Members' Lounge of Telangana Legislative Assembly. The media is also requested to participate in the Working Lunch.

Now, general discussion on Budget.

శ్రీ ఇ. దయాకర్ రావు (పాలకుర్తి) (మైకు లేకుండా): సార్, ఒక చిన్న రిక్వెస్ట్ .

మిస్టర్ స్పీకర్: జానారెడ్డి గారూ ప్రారంభించండి.

శ్రీ ఇ.దయాకర్ రావు(మైకు లేకుండా): సార్, జానారెడ్డి గారు ప్రారంభించబోయే ముందు ఒక చిన్న రిక్వెస్ట్ సార్ .

మిస్టర్ స్పీకర్: బిజినెస్ పూర్తి కావాలి, అనుకున్న షెడ్యులు ప్రకారం సభ నడవాలి. దయాకర్ గారూ ఏదో ఒక రూపంలో రావడం సరికాదు.

శ్రీ ఇ.దయాకర్ రావు(మైకు లేకుండా): వరంగల్ జిల్లా మార్కెట్లో 30వేల మంది రైతులు బాధపడుతున్నారు, ధర్నాలు చేస్తున్నారు. టీవిలో కూడా వార్తలు వస్తున్నాయి, వారు ధైర్యం కోల్పోకుండా మార్కెటింగ్ శాఖ మంత్రి గారిని హామీ ఇవ్వమనండి. మేము ఏం మాట్లాడాలనుకోవడం లేదు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ టి. హరీశ్‌రావు: దయాకర్ రావు గారు చెప్పిన విషయాన్ని ఇప్పుడే మేము అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకొంటుంది.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - చర్చ (మూడవరోజు)

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బడ్జెట్‌పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముందుగా నేను గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడుతాను. నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం తగిన సమయాన్ని తీసుకొని వచ్చే బడ్జెట్‌లో సరిగా అధ్యయనం చేసి మీరు ఇచ్చిన హామీలను, మీరు ఏమేమి చేయాలి అనే ప్రణాళికలను ప్రణాళికా బద్ధంగా సమయాన్ని, నియమాన్ని పాటిస్తూ చేయవలసినటువంటి కార్యక్రమాలను గురించి క్లుప్తంగా, వివరంగా చెప్పవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాను. మేము ఏమి ప్రెజర్ చేయలేదు. అదే విధంగా, ఇప్పుడు వారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వివరాలు, విషయాలు సరైనటువంటి లెక్కలు ఒక పద్ధతి ప్రకారం అధ్యయనం చేసినటువంటివిగా లేవు. ఒకవేళ దీనికి ముందు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సరైన సమయం కావాలంటే మాకు అభ్యంతరం లేదు. నేను చెప్పబోయే విషయాలను వారు గమనించి తిరిగి ఈ రాష్ట్ర ప్రజలకు వివరాలను అందజేయాలని కోరుకుంటున్నాను. అలా కాకపోతే ప్రజలకు అవగాహన లేక అపభ్రంశం కలుగుతుంది. మీరు మీ లెక్కలను సరిచేసుకొని అందించండం మీ వంతు కర్తవ్యం. ఈ విషయం మీకు గుర్తుచేస్తున్నాను. ఇప్పుడే నేను బయట వింటున్నాను. ఆర్థిక శాఖామాత్యులు గణాంకాలు ఇచ్చారు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీలు 114.45 శాతం ఉన్నారు. 14.5 శాతము అధికముగా ఉంది.

శ్రీ ఈటల రాజేందర్: మైనార్టీలను ప్రక్కన పెట్టండి. ఎందుకంటే మైనార్టీలు ఎస్.సిలలో ఉంటారు, బి.సిలలో కూడా ఉంటారు. ముస్లింలు కూడా ఉంటారు. వారు కాకుండా మిగతా వాటిని కలపండి. మైనార్టీలల్లో, సిక్కులు, క్రిస్టియన్లు కూడా ఉంటారు.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులకి మీ ద్వార తెలియజేయునది వారు పదే పదే సమస్యలు, మీరు సృష్టించే సమస్యలు, అందుకు ఇచ్చేటువంటి సమాధానాలు, శాసనసభ్యులకి కలిగిన అనుమానాన్ని బయటపెట్టడానికి వెంటనే ఒక సమాధానం ఇచ్చి సభా సమయం వృథా చేస్తున్నారు. ఈ బడ్జెట్ ప్రసంగంలో 11 శాతము మైనార్టీలు ఉన్నారని చెప్పారు. ఇదంతా గందరగోళం కాదా? ఈ ప్రసంగం పుస్తకములో మైనార్టీలు 11 శాతము ఉన్నారని, బి.సీ.లు 45 శాతం అన్నారు కాని ఇందులో వేరే ఇచ్చారు కాని ఇదంత గందరగోళం కాదా. మీరు సమాధానం ఇవ్వడానికి ముందే వివరాలు సరిచూసుకోండి. అప్పుడు మీరు ప్రజలకు అందించే సమాధానలలో, మీరు మాట్లాడే విషయాలలో స్పష్టత ఉండే అవకాశం ఉంది. కానీ, మాట్లడిన ప్రతిసారికి సమాధానం ఇచ్చాము ఏదో అద్భుతము సృష్టించాం అనేది సరికాదు అధ్యక్షా. దానికి ముందు నేను ఈ బడ్జెటు పైన, మీరు ఇచ్చిన బడ్జెటు అంకెలను బట్టి బడ్జెటు ప్రసంగించే ముందు మీరే ఇచ్చిన ఆర్థిక సర్వే ఆధారంగా మాట్లాడుతాను. మీరు కూడ కోట్ చేశారు .

గత ప్రభుత్వాలు చేసిన వివరాలను కోట్ చేస్తూ బడ్జెటు ప్రసంగాన్ని మొదలు పెట్టారు. దాంట్లోనే సామాజిక, ఆర్థిక పరిస్థితులు అనేటటువంటి విషయం ఉంది. 2005-10 కాలంలో 10.5 శాతము GSDP ఉందన్నారు. ఒకసారి 2012-13లో 4.5కు పడిపోయి ప్రమాదం వచ్చిందన్నారు. అంటే ఈ 5 సంవత్సరాల కాలంలో 2012-13లో ఒక్కటేసారి 4.5కు పడిపోయిందన్నారు ఏదో తికమక పెట్టారు ఈ గ్రోత్ రేట్ ఒక్క సంవత్సరానిది మాత్రమే. ఎక్కడైన ప్లానింగ్ కాని, RBI కాని ప్లానింగ్ కమీషన్ కాని గత గణంకాల ఆధారంగానే ప్రభుత్వాల

5 లేదా పది సంవత్సరములను పరిగణలోకి తీసుకోని చెప్పవలసిన అవసరం ఉంది. మొత్తం మీద 5 నుంచి 10కి 5 సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరం పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.

ఆ సందర్భంగా దానిని సరిచేసుకోవాలి. అదే విధంగా10 సంవత్సరముల సగటు మనము చూడాలి నేను రెండో విషయం చెప్పదలుచుకున్నాను. మీరు 1994-2004 వరకు పాలించిన టిడిపి హాయంలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పలుసార్లు చెప్పడంతో పాటు అప్పుడప్పుడు కాంగ్రెసు మీద విమర్శలు చేస్తుండడం గుర్తు చేయవలసిన అవసరం ఉన్నది . మీరు ఒకసారి గమనించాలి. అది 1984-94 మధ్యలో ఉన్న అభివృద్ధి, 1994-2004 మధ్య ఉన్న అభివృద్ధి జిడిపి సరాసరిగా 5.72 గా ఉంది. మేము పరిపాలించిన 10 సంవత్సరముల కాలంలో జిడిపి సరాసరి 8.23గా ఉంది. జి.డి.పి. ని 5.2 నుంచి 8.23 పెంచినా అది అభివృద్ధి కాదంటారా? ఒకసారి ఆలోచించాలి. 1956 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం సాధించని అభివృద్ధి 2004 నుంచి 2009కు కాంగ్రెస్ పార్టీ సాదించింది. దానికి నేను ఒక్కటే గుర్తుచేస్తున్నాను మీరు ఇచ్చినటువంటి ఈ బుక్‌లో 9 సంవత్సరములకు సంబంధించిన లెక్కలు మాత్రమే ఇచ్చారు. మీ లెక్కల ప్రకారం ఆ ఒక్క సంవత్సరంలోనే 4.5కు పడిపోయింది. భారతదేశవ్యాప్తంగా ఆర్థికసంక్షోభం ఏర్పడినప్పుడు ఆల్ఇండియా గ్రోత్ రేటుకు సమానంగా మన గ్రోత్ రేటు ఉంది. పడిపోతున్న ఆల్ఇండియా గ్రోత్ రేటుతో చూస్తే 9 సంవత్సరములలో ఏ ఒక్క సంవత్సరము కూడా ఆల్ఇండియా గ్రోత్ కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేటు అందులోనూ తెలంగాణ గ్రోత్ రేటు అధికంగా ఉంది.

**12.00 మ.** అధ్యక్షా, మీరిచ్చిన బుక్‌లో పేజి నెం .20లో ఆల్ ఇండియా గ్రోత్ రేటుతో పోల్చి చూస్తే తెలుస్తుంది. ఆల్ ఇండియాలో కంటే ఎక్కువ గ్రోత్ రేటు మేము పరిపాలించిన పది సంవత్సరాల కాలంలోనే ఉన్నదని గుర్తు చేస్తున్నాను. 2004-05 నుండి 2012-13 వరకు తొమ్మిది సంవత్సరాల సమాచారం ఇచ్చారు. తొమ్మిది సంవత్సరాల గ్రోత్ రేటు సగటున తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ 9.8 శాతం వృద్ధి సాధించింది. పది సంవత్సరాలది చూస్తే 10.16 శాతం . ఇది జనాభా ప్రకారం 9.76 శాతం కంటే అధికమైన ఆర్థికాభివృద్ధి సాధించింది. ఇది అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. ఇంత అభివృద్ధి ఎలా వచ్చింది? ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. 1994లో తలసరి ఆదాయం రూ.15,502 ఉంటే 2004లో కాంగ్రెస్ పార్టీ పాలనలోకి వచ్చేటప్పుడు రూ.29,448 అంటే 1994 నుండి 2004వరకు పది సంవత్సరాలలో టిడిపి ప్రభుత్వ పాలనలో సాధించిన తలసరి ఆదాయం కేవలం రూ.8000 మాత్రమే పెరిగింది.

2004 నుండి 2014 వరకు మేము అధికారంలో ఉన్న సమయంలో ఈ బడ్జెట్ ప్రసంగంలో వ్రాసిన వివరాల ప్రకారం రూ.93000 అంటే సుమారు రూ.63000 తలసరి ఆదాయం పెరిగింది. తెలంగాణా రాష్ట్రంలో పెరిగింది కూడా మీ బడ్జెట్‌లో పేర్కొన్నారు. హైదరాబాదుని కూడా కలిపి చూస్తే రూ.93000 అయింది. ఆల్ ఇండియా గ్రోత్ రేటు రూ.75000. తెలంగాణాలోని నాలుగైదు జిల్లాల్లో గ్రోత్ రేటు చాలా తక్కువ ఉంది. కాని ఐదు జిల్లాల్లో ఎక్కువ గ్రోత్ రేటు ఉంది. అంటే తలసరి ఆదాయం అనేది మొత్తం రాష్ట్రంలోని జిల్లాల సరాసరి ఆధారంగా చూస్తారు. ఒక జిల్లాలో ఎక్కువ ఉన్నా, ఒక జిల్లాలో తక్కువ ఉన్న దానికి పోల్చుకోరు. వివిధ రకాల పథకాలతో తలసరి ఆదాయం పెంచడానికి ప్రయత్నం చేస్తాము. ఆ విధంగా రూ.93000 తలసరి ఆదాయం ఈ రాష్ట్రంలో ఉంది. దానికి తోడు నాలుగైదు జిల్లాలలో తక్కువ వృద్ధి రేటు నమోదు అయింది. అందువల్ల తెలంగాణా రాష్ట్రం వెనుకబడి ఉందని అంటున్నారు. అందుకోసం బిఆర్‌జిఎఫ్ ఇచ్చారని అన్నారు. దానికి సంబంధించి ఫైనాన్సు వారిని అడిగి తెలుసుకోండి.

మహారాష్ట్ర చాలా సంపన్నమైన రాష్ట్రం . కాని అక్కడ కూడా 25 జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. తలసరి ఆదాయం చూసినా పది సంవత్సరాలలో ఆర్థికాభివృద్ధి కూడా ఇతర రాష్ట్రాల కంటే ఆల్ఇండియా కంటే ఎక్కువగా ఉండడానికి గల కారణం ఏమిటంటే వ్యవసాయికంగా అభివృద్ధి జరిగింది. అంతేగాక ఇరిగేషన్ పరంగా, విద్యుచ్ఛక్తి పరంగా అభివృద్ధి జరిగింది. అందువల్ల తలసరి ఆదాయం పెరిగింది. టిడిపి పరిపాలించిన పది సంవత్సరాలలో సుమారు ఫుడ్ గ్రెయిన్స్ 1300 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండితే 2004 -14 వరకు 1800లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండాయి. అంటే 500 లక్షల టన్నుల ఆహార ధాన్యాల అభివృద్ధి జరిగింది. అది అభివృద్ధికి తార్కాణం కాదా? దీనంతటికీ కారణం మేము పెట్టిన సంక్షేమ పథకాలే. 107 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పోయిన సంవత్సరం పండించాము. ఇంచుమించు ఆంధ్రప్రదేశ్‌లో ఎంత ఉందో ఒకటి, రెండు శాతం తేడాతో తెలంగాణాలో కూడా పండించడం జరిగింది. తెలంగాణాలో పత్తిని 76 శాతం మంది వేస్తున్నారు. అంటే అది అభివృద్ధి దోహదపడుతుందా లేదా? ఎందుకంటే బిటి విత్తనాల రేటును తగ్గించాము. వ్యవసాయానికి సంబంధించిన సదుపాయాలు

కల్పించాము. మేము రైతుకు ఇచ్చిన భరోసా మూలంగా సాధించగలిగారని అర్థం అవుతుంది. తలసరి ఆదాయం పెంచుతూ ముందుకు సాగుతున్న తరుణంలో ఈ రాష్ట్ర విభజన జరిగింది. ఇది మనందరి ఆకాంక్ష. కాని దీనిలో మీ బడ్జెట్ గురించి కూడా ఒకటే మాట చెబుతున్నాను.

ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.176కోట్ల లోటు బడ్జెట్ పెడితే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రూ.2500 కోట్లు ఓపెనింగ్ బ్యాలెన్స్‌లో మీకు అడిషనల్‌గా డబ్బు ఇచ్చి తెలంగాణా రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో మీకు అందించాము. అందువల్ల మీరు అర్థం చేసుకోండి. బంగారు తెలంగాణా భవిష్యత్తు తెలంగాణాను తీర్చి దిద్దడం మీ చేతులలో ఉంది. అందుకోసం మేమందరం సహాయ పడతామని చెబుతున్నాము. ఈ రోజు రూ.2500 కోట్లు మీకు ఇచ్చిన తరువాత కూడా బడ్జెట్ పెట్టలేదు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి కొంత సమయం తీసుకోవలసిన అవసరం ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడిన ఆరు నెలల తరువాత ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌ను పది నెలల కోసం మీరు సభలో ప్రవేశ పెట్టారు.

ఆశ్చర్యకరమైనది, విచిత్రమైనది ఏమిటంటే ప్రతిసారి మీరు మాట్లాడినప్పుడలా అద్భుతం, అత్యద్భుతం అంటున్నారు. మీ బడ్జెట్ ప్రసంగంలోనే రూ.17398 కోట్లు ఆర్థిక లోటును అంచనా వేశామన్నారు. జిఎస్‌డిపి ఆర్థిక లోటు 4.79 శాతం అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులు ఆశించిన మేరకు వస్తాయని మీరు ఇష్టం వచ్చినట్లు అదనపు నిధులు లభ్యం అవుతాయనే నమ్మకంతో పెట్టారు. ఆధారాలు లేవు. ఎక్కడి నుండి వస్తాయో లెక్కలు చెప్పలేదు. ఏ అంచనాల ఆధారంగా బడ్జెట్ ప్రసంగానికి సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వాలి? ప్లానింగ్ పథకాలు ఏవి పూర్తి అవుతాయో వివరంగా చెప్పవలసిన అవసరం ఉంది. కాని ఆశల పల్లకిలో కూర్చొని వాస్తవ విరుద్ధమైన, ఆధారం లేని వాటిని మా ముందు ఉంచారు. వీటి మీద చర్చ మొదలు పెట్టకున్నా ఇంకొక అద్భుతం వస్తుంది. అప్పుడు మేము కూర్చోవలసి వస్తుంది. అందుకని వీటికంటే ముందు మా వివరాలు వినండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: జానారెడ్డిగారికి అన్ని విచిత్రాలు అద్భుతాలు కనిపిస్తున్నాయి. వంద శాతం సత్యమైన మాట చెబుతున్నాను. తెలంగాణా ప్రజలు అద్భుతంగా పైకి రావాలని ఉద్యమాలు చేశారు. తెలంగాణాలో వంద శాతం అద్భుతాలు జరుగుతాయి. వచ్చే బడ్జెట్ ప్రసంగంలో మీరు మమ్ములను పొగడడం జరుగుతుంది. తెలంగాణా రాష్ట్రంలో వందశాతం అభివృద్ధి కనీవినని రీతిలో జరుగుతుంది.

శ్రీ కె. జానారెడ్డి: అది ప్రజల ఆకాంక్ష. ఆ వైపు పయనించే మీకు అన్ని విధాల సహాయం అందిస్తాము. కాని మీరు చెబుతున్నవన్నీ కూడా ఒక్క రోజులో చేయడమంటే అల్లా ఉద్దీన్ అద్భుత దీపం మాదిరి అవుతుంది.

**12.15 మ.** ఇది అల్లాఉద్దీన్ అద్భుత దీపం కాదు. మీకు అప్రదిష్ట రాకూడదని మేము చెబుతున్నాను. మీరు చేయగలిగితే మంచిది. మేము సహకరిస్తాము. ఆర్థిక మంత్రి గారు, 4.79 శాతం లోటు ఉందని చెప్పారు. మూడు శాతానికి మించి అప్పు తీసుకోకూడదని మనకు ఎఫ్ఆర్‌బిఎం చట్టంలో ఆంక్ష ఉంది. ఇప్పుడు మీరు అడిషనల్‌గా 1.79 శాతం అప్పు తీసుకోవాలి. మీకు అప్పు ఎవరిస్తారు, ఇస్తే మంచిదే. ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి లోబడి మనం ప్రవర్తించాలి. ఆ చట్టాన్ని సవరించాలి. ఆర్డినెన్స్ తీసుకురండి. మనం పాస్ చేసుకుందాం. పాస్ చేసుకున్న తరువాతైనా మనం అప్పు తెచ్చుకోగలమా? మనం ఎంత చెప్పినా ఆర్‌బిఐ వినదు. మీకు ఏ బ్యాంక్ అప్పు ఇస్తుంది, ఎంత ఇస్తుంది? మేము పది సంవత్సరాలలో ఏనాడూ ఎఫ్ఆర్‌బిఎం ఆంక్షలను విస్మరించలేదు. మిగులు బడ్జెట్‌తో పాలన కొనసాగించుకున్నాము. రూ. 18,000/- కోట్లు లోన్ బారోయింగ్ చేస్తామంటున్నారు. మూడు శాతం అంటే, రూ. 11,370 కోట్లు మాత్రమే అప్పు చేయగలరు. రూ. 6700/- కోట్లు అదనంగా అప్పు చేయడానికి వీలు లేదు. ఇప్పటివరకూ మీరు ఎంత అప్పు తెచ్చారు? ఈ నాలుగు నెలల్లో ఎంత అప్పు వస్తుంది?

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, జానారెడ్డి గారు చెప్పినట్లు ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని అతిక్రమించకూడదు. మనకి మనం, దానిని మార్చలేము. కేంద్రప్రభుత్వం అనుమతించాలి. SOTR, SOR రెండింటిని కలిపి, అందులో నుండి 90 శాతం లోన్ తీసుకొనే అవకాశం మనకు ఉంది. మనం గ్యారెంటీ ఇస్తేనే మనకు అప్పు వస్తుంది. మనం అప్పుతీసుకునేది రూ.11,000/- కాదు. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి గారిని కలిసాను. మాది కొత్త రాష్ట్రం, మాకు కొంత వెసులుబాటు కల్పించాలని చెప్పాము. ప్రపోజల్స్ పంపించండని వారు చెప్పారు. ఆ మూడు శాతాన్ని కూడా పెంచమని చెప్పాము. ఆ మూడు శాతం ఇంకా పెరిగే అవకాశం ఉంది. SOTR, SOR క్రింద రూ. 35,000/- కోట్లు మనం లోన్ తీసుకునే అవకాశం ఉంది. మిగిలిన విషయాలు ఫైనాన్స్ మినిస్టర్ గారి రిప్లైలో చెబుతారు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఆ మూడు శాతాన్ని పెంచాలంటే అనుమతి కావాలి. ఆ అనుమతి వచ్చేది ఎప్పుడు? సాధించే లోపల పుణ్యకాలం అయిపోతుంది. నాకు నమ్మకం లేదు. రూ. 6700/- కోట్ల నిధులు అదనంగా వస్తాయని అన్నారు. మీరు అనుమతి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అది కాక, రూ. 6500/- కోట్లు, భూవములు అమ్మితే వస్తాయని చెబుతున్నారు. రాజశేఖర రెడ్డి గారున్నప్పుడు, మొత్తం పది సంవత్సరాల కాలంలోనే అంత డబ్బు రాలేదు. మీకు అయిదు నెలల్లో వస్తుందా? భూములు ఎప్పుడు అమ్ముతారు? అమ్మే భూములున్నాయా, అందుకు సంబంధించిన ప్రకటన ఇచ్చారా? ప్రకటన ఇస్తే టెండర్ పిలవాలి. ఇవన్నీ ఎప్పుడువ్వాలి? ఉదయం ఒక ప్రశ్న వచ్చింది. దానిని పోస్ట్‌పోన్ చేశారు, అది వస్తే బాగుండేది. సరిగ్గా దీనికి రిలేటెడ్ ప్రశ్న అది. మీకు అంత డబ్బు ఎలా వస్తుంది? రూ. 6500/- కోట్లు భూములమ్మి తెస్తామన్నారు. ఇది నవంబర్ మాసం. ఇంక ఎప్పుడు చేస్తారు? మీరు ఏ విధంగా ఊహించుకున్నారు?

అధ్యక్షా, రూ. 21,000/- కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ వస్తుందని చెప్పారు. 2012-13లో రూ. 7685 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ వచ్చింది. 2013-14లో రూ. 8991/- కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆ విధంగా వచ్చింది. 2014-15 లో రూ. 12,000/- కోట్లు అనుకుంటే అందులో మనకు రూ. 6,000/- కోట్లు వస్తాయనుకుందాం. గతంలో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కి సంబంధించిన అసిస్టెన్స్‌ని ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌లో కలుపుకున్నారు. నేను 2012-13 కాగ్ రిపోర్ట్ చూసాను. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కి సంబంధించిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ. 8276/- కోట్లు ఉంది. 2014-15 కి సంబంధించి మొత్తం రూ. 23,000/- కోట్లు రావచ్చు. అందులో తెలంగాణా రాష్ట్ర వాటా ఎంత? రూ. 12,000/- కోట్లు మనకు రావచ్చు. భూములు అమ్మితే మీకు రూ. 500/- కోట్లు కూడా రావు. మీరు ఎక్సెస్ చూపిస్తున్నారు. హరిజనులకు, గిరిజనులకు మీరు ఇచ్చేది తక్కువ. మీకు ఒక పేపర్ పంపిస్తున్నాను.

**12.30 మ.** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ఆరు నెలలు పూర్తి చేసుకొని ఏడవ నెల మొదలైంది. గడచిన ఆరు నెలల లెక్కలు, ప్రవేశపెట్టిన బడ్జెట్, ఆ బడ్జెట్ ఇప్పటివరకు ఎంత ఖర్చు అయింది, ఇంకా ఎంత ఖర్చు పెట్టవలసి ఉన్నది అనేది లెక్కలతో సహా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా గడచిన అయిదు నెలలకు ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారనే లెక్కలు ఇస్తే రాబోయే నెలలకు ఇంకా ఎంత ఖర్చు పెడతారనే విషయం అర్థమవుతుంది, లేదంటే ప్లాన్ కింద రూ.10,000 కోట్లు అయిపోయాయి, ఇంకో రూ.20,000 కోట్లు పెట్టాల్సి ఉన్నది అనుకుంటే కేంద్ర ప్రభుత్వం ఏ పద్ధతిలో చేస్తున్నదో అదే పద్ధతిలో చేస్తే బాగుంటుంది.

కేంద్ర ప్రభుత్వం చేయదల్చుకున్న బారోయింగ్ ఇప్పటికే అంటే ఆరు నెలలకే 91% అయిపోయింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వమే ఆ పరిస్థితులలో ఉంటే ఈ ప్రభుత్వానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఏ విధంగా ఇస్తుంది? లేదంటే బారోయింగ్‌కు మీకు ఏ రకంగా అవకాశమివ్వాలి? ఇంకొక విచిత్రమేమిటంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.1,10,000/- కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. పక్క రాష్ట్రం గురించి ఎందుకు చెబుతున్నానంటే మనం విడిపోయిన తరువాత కూడా లెక్కలు ఇంకా పూర్తిగా తేలలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1,10,000/- కోట్ల బడ్జెట్‌ను పెట్టిందని తెలంగాణ ప్రభుత్వం కూడా రూ.1,00,000/- కోట్లను పోటీ పడి పెట్టిందా? లేదంటే వాస్తవాలను వదిలేసి ఆయన సంగతేంటో చూద్దామనుకున్నారా అనేది అర్థం కావడం లేదు.

ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి 2012-13లో పెట్టిన బడ్జెట్‌ను సుమారు రూ.1,28,000/- కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2013-14లో సుమారు రూ.1,40,000/- కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఒకవేళ ఉమ్మడి రాష్ట్రంలోనే బడ్జెట్ పెట్టినట్లైతే ఇంకొక రూ.20 వేల కోట్లు పెంచబడేది. కానీ ఒక్కసారిగా రూ.1,00,000 కోట్ల బడ్జెట్‌ను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడమంటే అనామతుగా రూ.50,000 కోట్లు ఎక్కడి నుంచి వస్తాయి? ఈ బడ్జెట్ అంచనాలకు తగినట్లుగా, ఆధార హితంగా లేదు. ఊహాజనితంగా ఉన్నదని చెప్పవలసిన అవసరమున్నది. విచిత్రమని, ఊహాజనితమని మిమ్మల్ని విమర్శించడానికి నేను చెప్పాల్సిన అవసరం లేదు. లెక్కలకు సంబంధించి బాధ్యత సభలోని మనందరిది. లెక్కలు నిర్వహించేది ప్రభుత్వమే అయినా దానిని ఆమోదించాల్సిన బాధ్యత మనందరిది. అంతే కాకుండా ఈ సభ ద్వారా మీరు ప్రజలకు సేవలందించాలి. అలాంటి మా బాధ్యతను మేం గుర్తెరిగి మీకు తెలియజేయాల్సిన అవసరమున్నది. రాబోయే బడ్జెట్‌కైనా మీరు సవివరమైన లెక్కలతో ముందుకు వస్తారని ఆశించడానికి వీలుగా నా ప్రసంగాన్ని, సూచనలను గమనించాల్సిన అవసరమున్నది. నేను ఇది మచ్చుకు మాత్రమే చెబుతున్నాను. మీరు చెప్పిన దాంట్లోనే గ్రోత్ రేటు, ఆదాయం విషయం తెలియజేశారు.

మైనారిటీలకు సంబంధించి రూ. 1000/- కోట్లు ఖర్చు పెట్టామన్నారు. అంటే రూ.500/- కోట్లు ఖర్చు పెట్టడానికి మన సమావేశాలు పూర్తి చేసుకున్న తరువాత డిసెంబర్ నెలలో వెళ్లి మన కార్యక్రమాలు మూడు నెలల్లో మొదలు పెడితే మా ప్రభుత్వం ఖర్చు పెట్టిన రూ. 500/- కోట్లు కూడా ఖర్చు కావు. రెండవది ఆశించిన నిధులు వచ్చేది కూడా నమ్మకం లేదు. మైనారిటీలకు న్యాయం చేయాలని మీ ప్రభుత్వానికి ఆత్రుత ఉండొచ్చు, అందుకు అభినందిస్తున్నాను, సంతోషిస్తున్నాను కానీ ఎక్కడా ఆధారాలు లేని దానిని పెట్టి మమ్మల్ని గందరగోళపరచడం వలన మమ్మల్ని అవగాహన లేనివారుగా సభలో అనుకుంటున్నారు, బయటకు వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వమే నిధులు సమకూరుస్తానని చెప్పినది కాబట్టి మమ్మల్ని నిధులు తెమ్మని అడిగితే మేం ఏమని వారికి సమాధానం చెప్పాలి? మీ పార్టీ సభ్యులను కూడా నిధులకు సంబంధించి ఏమైందని వారు అడిగితే ఏం సమాధానం చెబుతారు? అందువల్ల ఈ విషయాన్ని గమనించమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

రైతుల రుణ మాఫీకి సంబంధించి మా ప్రభుత్వ హయాంలో వ్యవసాయం ఎంత అభివృద్ధి చెందింది, ఫుడ్ గ్రెయిన్స్ ఎంత ఎక్కువైందనే విషయం ఇందాకనే చెప్పాను. ఎన్నికలకు ముందు ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని చెప్పడాన్ని నేను వ్యతిరేకించాను. ఆ తరువాత అన్న మాటను తప్పకూడదనే ఉద్దేశంతో ఇప్పటివరకు రూ. 4,200/- కోట్లను ప్రభుత్వం విడుదల చేసినందుకు అభ్యంతరం లేదు కానీ ఇది ఎంత గందరగోళ పరిస్థితులలో ఉన్నదనే విషయాన్ని మీరు గమనించారా? వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి, రైతులను ఆదుకోవడానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో పంట రుణాల వడ్డీని 7%కి తగ్గించి, 7% నుంచి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి 4%కి తగ్గించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం కొంత కాలం 1% ఆ తరువాత 4% ఆ తరువాత జీరో పర్సెంట్‌ను భరించి లక్ష రూపాయల రుణం తీసుకునే రైతుకు జీరో వడ్డీని కల్పించింది. ఇది రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఘనమైన కానుక. రూ. 2,00,000/- రుణం తీసుకున్న రైతుకు పావలా వడ్డీకే ఇచ్చింది. ఈ ప్రక్రియ 2008 నుంచి కొనసాగింది.

మా ప్రభుత్వ హయాంలో కూడా రైతులకు ఇచ్చిన కొన్ని హామీలను కొన్ని ఇబ్బందుల వల్ల నెరవేర్చలేకపోయాం. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గారు రైతు రుణాలను మొత్తం మాఫీ చేస్తామని రెండు సంవత్సరాల క్రితం నుండే చెప్పినందుకు రైతులు రుణాలు సకాలంలో చెల్లించక గందరగోళంలో పడ్డారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరం నుండి రైతులు రుణాలు చెల్లించడం లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బ్యాంకులకు 25% రుణం చెల్లించినందున రైతులు సుమారు యాభై శాతం వరకు మళ్లీ రుణాలు తీసుకున్నారని గౌరవ మంత్రి గారు చెప్పారు. ఒక రైతు లక్ష రూపాయలు రెండు సంవత్సరాల క్రితం అప్పు తీసుకొని ఉంటే, జీరో వడ్డీని ఉపయోగించుకొని ఉండుంటే వారికిప్పుడు భారం ఉండేది కాదు. కానీ రెండు సంవత్సరాల నుంచి రుణాలు చెల్లించని రైతు మొదటి సంవత్సరం రూ.7,000/- కట్టాలి, రెండవ సంవత్సరం పెనాల్టీతో కలిపి రూ.12,000/- చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.1,00,000/- రుణం తీసుకుంటే తిరిగి రూ.1,19,000/-లు చెల్లించాల్సి ఉంటుంది. కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే మొత్తం రుణాలను మాఫీ చేస్తారనే ఉద్దేశంతో జీరో పర్సెంట్ రైతులు రుణాన్ని ఉపయోగించుకోలేకపోయారు, డబ్బులు ఉన్నప్పటికీ సకాలంలో రుణాలు తిరిగి చెల్లించలేదు. అందువల్ల ఇప్పటికైనా రుణమాఫీ విషయంలో బ్యాంకర్లు తిరిగి రైతులకు అప్పులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని భారం పడకుండా చూడాలి. నేను ప్రభుత్వానికిస్తున్న సలహా ఏమిటంటే చాలా మంది రైతులు రుణాలను వెంటనే తిరిగి రీ-షెడ్యూల్ చేయకపోతే అటువంటి వారు ఇంకొక సంవత్సరం రుణం చెల్లించకుండా ఆపితే 12% చొప్పున ఇంకొక రూ.12,000/- అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అంటే మొత్తం రూ. 24,000/- రైతు కోల్పోతాడు. ప్రభుత్వం రైతు రుణం చెల్లించాలన్నా ఒకవేళ అతను రుణం తీసుకొని ఉంటే ప్రభుత్వానికి జీరో పర్సెంట్‌లో కడితే ఆదా అవుతుంది. రుణాల చెల్లింపు ఆలస్యం చేస్తే రైతుకు ఇబ్బంది కల్గుతుంది. వెంటనే రుణాన్ని రీ- షెడ్యూల్‌చేయించి బ్యాంకుల ద్వారా రైతులకు కొత్త రుణాల మంజూరుకు ఏర్పాటు చేసినట్లైతే రైతులకు మేలు జరిగేది. నేను చెప్పబోయేది ఏమిటంటే మీరు ఎన్నికల ముందు రైతులకిచ్చిన హామీ మేరకు హామీని అమలు చేయడానికి కృషి చేస్తున్నారు కానీ అమలులో కొంత జాప్యం జరిగినందున రైతులకు ఇబ్బంది కలగడంతోబాటు గందరగోళంలో పడ్డారు. ఆ విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదన్నది మా బాధ.

రైతుల ఆత్మహత్యల గురించి సభలో నిన్న గౌరవ సభ్యులు మాట్లాడారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ఈ ప్రభుత్వమే కారణమని చెప్పడం సరికాదు. కానీ ఆత్మహత్యలు జరిగిన వెంటనే వారిని ఆదుకోవడానికి గతంలో జారీ చేసిన జీ.ఓ ప్రకారం రూ.1,50,000/- వారికి పరిహారం కింద చెల్లిస్తే మీ ప్రభుత్వానికి మంచి జరిగేది. ఒకవేళ మేం ఈ ప్రభుత్వాన్ని

విమర్శించడానికి ప్రయత్నం చేసినా బాధిత కుటుంబాలు మీ ప్రభుత్వానికే మద్దతు తెలిపేవారు. మేం పరిహారం కింద రూ.1,50,000/- చెల్లించమని అడిగితే మమ్మల్ని మీరు తప్పుపడుతున్నారు.

**12.45 మ.** ఇప్పుడు ఇస్తున్నారు . రైట్ ఎందుకు ఇస్తున్నారు, చాలా సంతోషం, అభినందిస్తున్నాను. ఈ నెల నుంచి ......

(అంతరాయం)

ఇది చెప్పడానికి ఇవన్నీ మాట్లాడుతే, దాడి చేస్తున్నారు, ఒర్వు లేక , ఆసూయ పడుతున్నారని, గుంజుతున్నారండి అంటె మీకు తగునా, అది కాదు ద్రోహం చేస్తున్నారు , మమ్మల్ని ద్రోహులు అనండి కాని మీ అందరికి విజ్ఞప్తి ఎమిటంటె, మమ్మల్ని ద్రోహులు అనండి కాని తెలంగాణా ప్రజలను ద్రోహులను చేయకండి మేము ద్రోహులమైనా ఫర్వాలేదని విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, రుణమాఫీ విషయం వుంది . ఆరు నెలల్లో input subsidy 480కోట్లు బడ్జెట్‌లో ఇచ్చారు . సంతోషం, అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- గతంలో కూడా ఇచ్చారు . ఎంతో శ్రద్ధగ వింటున్నాము చూడండి? ఎంద నిబద్ధత వుందో, ఎంత concerned వుందో చూడండి . గతంలో ఈ సభ ఎట్లా జరిగిందో చూడండి? కాని, మీరు తెలంగాణ ప్రజల విముక్తి కొరకు ఎన్నో కష్టాలపడి రాష్ట్రాన్ని సాధిస్తే, మాకు ద్రోహంచేస్తే చేయండి గాని తెలంగాణా ప్రజలకు ద్రోహం చేయకండి అని పెద్దలు అనడం ఇది సమంజసమా, న్యాయమా? Is it fair ఇది న్యాయమా? 57 సంవత్సరాల్లో కష్టాలను, నష్టాలను ఆరోజుల్లో, సమైఖ్యాంధ్రలో మన పుణ్యమా అని, ఎన్నో రకాలుగా దుఖాలు, బాధలు అనుభవించారు. దానిని దూరం చేయడానికి రాష్ట్రాన్ని సాధించుకున్నాము. తెలంగాణా ప్రజానీకానికి న్యాయం చేసేందుకు ఈ ప్రభుత్వం విశ్రమించదు. మీరు వుండగానే మీ నోటితోనే తెలంగాణా ప్రభుత్వం భేష్ అనీ అంటారు . ఆ పద్ధతికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది . అది కూడా మీరు చూస్తారు .

శ్రీ కె. జానారెడ్డి:- తెలంగాణా ప్రజల ఆకాంక్షలు తీర్చుకుంటె అడుగడుగునా, అభినందిస్తాము ఈ విషయాలు మీకు తెలియచేస్తే, చాలా జాగ్రత్తగా మీరు సేవలు అందిస్తారని, ఆ విధంగా చేస్తారని, మేము అభినందిస్తున్నాము . మీ మీద విమర్శ కాదు, ద్రోహులు కాదు . యతిప్రాస కలిపాము తప్పవేరే కాదు . వారికి మాత్రం అన్యాయం చేయకుండా చూడండి? మేము ద్రోహులు అయినా మీరు ద్రోహులు కావద్దు అని మీకు తెలియచేస్తున్నాను. ఈ ప్రణాళిక లో 2,3, అంశాలు మాత్రవే మీకు కళ్లకు కట్టినట్లు చెప్పుతాను. ప్రణాళికా బద్ధంగా 48 కోట్లతో పూర్తికావు అందులో సగం మాత్రమే వచ్చే పరిస్థితి వుంది . మీ ప్రణాళిక అంతా ఎట్లా పూర్తి అవుతుంది . నిజంగా పూర్తి అవుతుంది అనుకుంటే, ఇప్పటివరకు మీరు తెచ్చిన అప్పులు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎంత? ఇప్పటివరకు ఖర్చు పెట్టింది ఇంకా ఖర్చు చేయడానికి నాలుగు నెలలు మాత్రమే వుంది . సాధ్యాసాధ్యాలను గురించి మేము సలహా చెప్పుతాము . మీ లెక్కలు లేవు . ఉరికనే చెప్పుతున్నారు. పెద్ద బాలశిక్షపుస్తకం సరిగా వుంటుంది అయినా కూడా ప్రణాళికా బద్ధంగానే పోతాము . మీరు పెట్టినటు వంటి మూడు ఎకారాలు భూమి వుందో ఆది చాలా సంతోషం. హరిజన, గిరిజనలకు అందచేస్తామని వుంది . ఇది ఇంకో రూపంలో గత ప్రభుత్వాలు అందచేశాయి. కాని సుమారు తెలంగాణాలోని ఫారెస్టు అథారిటి – రైట్ ఆఫ్ ఫారెస్టు యాక్ట్, సీలింగు లాండ్సు, భూదాన భూములు ఆ తరువాత గవర్నమెంటు ల్యాండు అన్ని కలుపుకొని ఇస్తున్నారు. 30 లక్షలు ఎకరాలు పైనా కావాలి. ఎప్పటివరకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు పంపిణీ చేస్తుంది? ప్రభుత్వం చేసింది ఆ లెక్కలు మీ దగ్గర వున్నాయి. సిసిఎల్‌ఏ దగ్గర చూడవచ్చు. ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చిన దానికంటే ప్రభుత్వం కూడా ఇచ్చింది ఎక్కువ చేయడానికి పూనుకున్నారు . సంతోషం . ఎస్‌సి, ఎస్‌టి , మైనారిటీల కార్పొరేషన్‌లో తీసుక్ను అప్పులు సుమారు రూ.400 కోట్లు మాఫీ చేసింది, కాంగ్రెసు ప్రభుత్వం .వారిని ఇంకా బాగు చేయడానికి మీకు అవకాశం వచ్చింది. ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ వుంది. ఆ నిధులను మళ్లించ కుండా వారి కొరకు ఉపాధి కల్పనగాని భూములు కొనడానికి ,ఉద్దేశించడం జరిగింది. అయినా మాకు అవకాశం లేకుండా పోయింది. మీకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించి న్యాయం చేయడంలో అభ్యంతరం లేదు. కాని, ఇవాళ బడ్జెట్‌లో , ఈ ప్రణాళికలో 5 నెలలకు వెయ్యి కోట్లు పెట్టారు . ఈ రాష్ట్రంలో అర్బన్‌కు ఇస్తామన్నారు మన ఫైనాన్సు మినిస్టర్‌గారు. చాలా సంతోషం. అర్బన్‌లో ఉన్న ఎస్‌సి,ఎస్‌టిలకు కూడా ఇస్తామన్నారు.

శ్రీ ఈటల రాజేందర్:- భూమి అని చెప్పాము .

శ్రీ కె. జానారెడ్డి:- అందుకే నేను తీసేసి లెక్క కట్టుకున్నాను. గ్రామ ప్రాంతాలలో ఎస్‌సిలు 40 లక్షలు, ఎస్‌టిలు గ్రామాలలో 19-20 లక్షలు కుటుంబాలు వున్నాయి. ఆవరేజ్‌గా నాలుగు మంది కుటుంబంలో వుంటె, 18 లక్షల కుటుంబాలు వున్నాయి. 18 లక్షలు ఫామిలీస్‌కు ఆవరేజ్‌గా , సపోజ్ అందులో సగం మందికి పోతుంది . సగం లేదు అనుకో, 10 లక్షల కుటుంబాలకు ఇవ్వాలి

భూమి . 1, లేదా 2, 3, ఎకరాలు వున్నవారు వుండవచ్చు అసలు లేనివారు 7, 8 లక్షలు వుంటారు. కాబట్టి కనీసం 1౦ లక్షలు అయినా వుండాలి . నేను తక్కువ అంచనా కడుతున్నాను. ఈ 10 లక్షలకు మూడు ఎకరాల చొప్పున ఇవ్వాలంటె, ఎవరేజ్‌గా ఇప్పుడు కాంపెన్‌సేషన్ యొక్క ప్రకారంగా, తప్పనిసరిగా ఇవ్వాలని అనుకుంటె, 4 లక్షలు అవుతుంది. ఎవరేజ్‌గా 6, 7 లక్షలు అవుతుంది. 4 లక్షల చొప్పున మీరు పెట్టిన బడ్జెట్‌లో వెయ్యి కోట్లకు 8వేల 333 కుటుంబాలకు మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుంది . అంటే, గ్రామ పంచాయతి మంత్రిగారు, కేటిఆర్ దగ్గర అదే లెఖ్ఖ వుంది. గ్రామ పంచాయతికి ఒకటి వస్తుంది . ఒక కుటుంబానికి మాత్రమే ఇవ్వగలము . ఒకేసారి పెంచితే మంచిది. ఇందులో ఎమి వ్రాశారు? భూమి దొరికితే ఇచ్చేది లేకుంటె లేదు. ఇది నిరంతర కార్యక్రమం . కొంతవరకు అందచేస్తాము. భూమి దొరుక్కపోతే ఇచ్చేది లేదు . దొరికితేనే ఇస్తాము . అధ్యయనం లేకుండానే స్కీము పెట్టారా? అని నేను నా తొలి ప్రశ్నలోనే చెప్పాను . సాధ్యాసాధ్యాలను మీరు అధ్యయనం చేసి, మళ్లి ఒకసారి చేయండి అన్నాము అని గుర్తు చేస్తున్నాను. ఎట్లా సాధ్యం చేయాలో, తీవ్రాతి తీవ్రంగా ఆలోచించండి అని చెప్పుతున్నాను గాని అందులో ........... ఛ ... మీరు ఎమి పెట్టారని అనడం లేదు. సాధ్యాసాధ్యాలను బాగా అధ్యయనంచేసి,రాబోయె నాలుగు సంవత్సరాలలో మీరు ఇచ్చిన మాట, హామీలను నిలబెట్టుకోవడానికి తీవ్రమైన ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వెయ్యి కోట్లు పెడితే 12౦ సంవత్సరాలు పడుతుంది . కాబట్టి, 5౦ వేల కోట్లు వ్రాశారు . 5౦ వేల కోట్లు నాలుగు సంవత్సరాల్లో నాలుగు లక్షల కుటుంబాలకు వస్తుంది . 18 లక్షల కుటుంబాలకు కావాలంటె, రెండు లక్షాల 16 వేల కోట్లు, కావాలి. అంటె, 18 లక్షలకు కావాలంటె, రెండు లక్షలు 16 వేల కోట్లు కావాలి. అంటె, ఈ విధంగా అయినా, కూడా ఎన్ని సంవత్సరాలు పడుతుంది. 15 సంవత్సరాలు అంటే, 3 , 4 టరమ్‌లు కావాలి . ప్రభుత్వంలోకి వస్తే, గాని కాదు. కుదరదు. అందుచేత నేను చెప్పింది . ఎక్కిడికి అయినా, కాలపరిమితి లేదు అన్నారు. మంచి పనిచేశావు. అందుచేత ఇది ఒక మచ్చు మాత్రమే నని తెలియచేస్తున్నాను. గృహ నిర్మాణం విషయంలో ఇప్పటికీ ఇందులో వెయ్యి కోట్లు పెట్టారు. అందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చే

(అంతరాయం)

IAY కి ఇస్తున్నారు . 580 కోట్లు పెట్టారు . కేంద్రం నుంచి 300 కోట్లు, ప్లస్ 188 కోట్లు మొత్తం 588 , ఎదో ఇంకా సాలరీస్‌కి పోతే అసలు ఐఏవై ఇల్లు మాత్రమే చేస్తారు . కొత్తగా చేసింది ఏమి లేదు . బడ్జెట్‌లో లేదు. బడ్జెట్‌లో లేని విషయాన్ని గుర్తు చేస్తున్నాను . 119 కోట్లు తో రెండు బెడ్‌రూంల ఇల్లు పెట్టారు. రూ.119 కోట్లకు ఎన్ని ఇళ్లు వస్తాయి. ఒకటి, మూడున్నర, ఒకటి నాలుగు, ఒకటి ఐదు, ఆరు వస్తాయి. అన్ని నాలుగు లక్షల 55 వేలు ఎవరేజ్ చేసుకున్నాము. కొన్ని పిల్లర్స్,మరికొన్ని వివిధ లెవెల్‌లో వుంటాయి. నాలుగు లక్షలు ఎవరేజ్‌గా తీసుకున్నా మూడు వేల ఇళ్లు మాత్రమే వస్తాయి. 119 కోట్లకకు , కాన్‌స్టిట్యుయెన్సికి 30 , 30 వస్తాయి. అసలు, ఈ సంవత్సరం కూడా ఒక ఇళ్లు కట్టాలం టే, ప్లానింగు చేసి, స్టార్టు చేస్తే, అయిదు నెలలు అంటె మార్చి వరకు పది, ఇళ్లు కడతారు. అంటే, బడ్జెట్ మాత్రం ఖర్చు కాదు. అందుకే ఈ అంకెలు ఈ సందర్భంలో చెప్పారు . ఈ 119 కోట్లు ఖర్చు కాదు . కనీసం సంవత్సరం పడుతుంది . ఇది చాలా ముఖ్యమైన విషయం. 4,69,000 రిలేజ్ .......

1.00 మ. శ్రీ ఈటెల రాజేందర్:- శ్రీ జానారెడ్డిగారు పెద్దలు వారు. ఇక్కడ వారు పది సంవత్సరాలు మంత్రిగా వున్నారు . ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లు ఆదర్శం, ఇందిరమ్మ ఇళ్లు సౌభాగ్యం అన్నారు . 2004 లో ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ......... నేను ఎగతాళి చేయడంలేదు . 2009 వరకు ప్రతి గ్రామానికి తొమ్మిది ఇళ్ల గొప్పగా సిసి రోడ్లు, నల్లటి డాంబరు రోడ్లు, మురికి కాలువ లేని గ్రామం, ఒక మంచి దుకాణం, ఒక మంచి స్కూలు బిల్డింగు, అరచేతిలో బెల్లం పెట్టి, మోచేయు దాకా నాకించిన ప్రభుత్వం మీది. మీరు చెప్పారు, బ్రహ్మాండంగా ఆదేశాలు ఇచ్చారు. మేము కొత్తగా వచ్చిన శాసన సభ్యులం. బుక్కులు పట్టుకుని మేము కూడా పోయి చెప్పి వచ్చాము . ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలు అయింది. కాంగ్రెస్ వారు 50 సంవత్సరాలు కేంద్రంలో. 40 సంవత్సరాలు పాలించారు. అంబెద్కర్‌గారు, గాంధిగారి వారసులం అని మీరు చెప్పుతారు. గ్రామస్వరాజ్యం, పాలన అంటె, వారు ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని చెప్పారు . రాజ్యాంగం ప్రకారంగా మీ బాధ్యత కాదా? అందుకే వెయ్యి కోట్లు మాత్రమే పెట్టారు అంటున్నారు . మాకు తెలుసు, గతంలో, ఏవైతే శాంక్షన్ ఇచ్చారో, incomplete shapeలో వున్నాయో సర్దుకుందాం అంటున్నారు . గొప్పగా మాకు స్కెచ్ ఇస్తున్నారు . ఎవరేజ్‌గా సగం వుంది . ఇవన్ని మీ ప్రభుత్వంలో గతంలో ఎన్ని అవసరమో, అవి మాకు వర్తించవు .

శ్రీ కె. జానారెడ్డి:- చాలా సంతోషం . రికార్డులలో వుంది. వివిధ దశలలో వున్న పూర్తి చేసుకుని మిగతావి కట్టుకుందాం

అంటున్నాము . చాలా సంతోషం . అదీ మాట రాలేదని చూస్తున్నాను . వివిధ దశల్లో వున్నవాటికి 4 లక్షల 69 వేలు అంటె, సుమారు నాలుగు కోట్ల 70 కోట్లు కావాలి. బేస్‌మెంట్, లింటల్ లెవెల్‌లో వున్నాయి. ఇంకో మాట అన్నారు . అది ఒప్పుకుంటాను . మేము అదే ఇందిరా ప్రొగ్రామ్ తీసుకుని ఎంగ్జైటిగా పోయిన విషయం , దాంట్లో నిజంగా మా మూలంగా మొత్తం ఇళ్లు కట్టుకున్నారు . మేము ఇచ్చిన ప్రోత్సాహం, సబ్సిడీవలన కట్టుకున్నారు . మేము 30 ,40,50, వేలు ఇచ్చినాము, వాటికి ఇంకా రెండు లక్షలు కలుపుకుని కట్టుకున్నారు . ఆ విధంగా ఆ రూపంలో చాలా మంది నివాసం ఏర్పాటు చేసుకున్నారు . లక్షలాది మంది తిట్టుకున్నారు . బాధపడ్డారు . ఇల్లు ఇచ్చి ఇబ్బంధి పెట్టారన్నారు . 40 లక్షలు పూర్తి కాకపోతే, అందులో 5 లక్షలు పోతే, 35 లక్షల ఇళ్లు –ఉన్నాయని, మీ సమగ్ర సర్వేమూలంగా టు బెడ్‌రూం ఇళ్లు తగ్గాయి. ఆ ఇల్లు కడితే చాలా ఇబ్బంధి పడే పరిస్థితి వచ్చేది. అయినప్పటికి ఈ నాలుగు లక్షల 69 వేల ఇళ్లు గత సంవత్సరం నుంచి వివిధ దశలలో వుండి, కూలిపోయే పరిస్థితి వస్తుంది . అందుచేత చాలావరకు వచ్చిన ప్రభుత్వం పరంపరలో ఇది మీరు పూర్తి చేయలేకపోతే పేద ప్రజలు అన్యాయం అయిపోతారు 4,69000 కుటుంబాలు ఇవాళ అప్పులపాలు అయ్యే అవకాశం వుంది . ఒక వేళ దానిని టుబెడ్‌రూం గా కన్‌వర్టు చేయించి 4 లక్షల ఇల్లు పూర్తి చేస్తే నాలుగు లక్షల కుటుంబాలకు ఇళ్లు సరిపోయె పరిస్థితి వస్తుంది . వెంటనే వారికి ఇవ్వండి? అదేవిధంగా అవకతవకలు జరిగిన మాట వాస్తవం . నిజం , ఇది జరుగుతున్నటువంటి సమయంలో ఎన్ని పోలీసు స్టేషన్లు వున్నా క్రైమ్ పెరుగుతూనే వుంది. కంట్రోల్ చేయడం కష్టం. అందుచేత క్రైమ్ కంట్రోలు చేయడానికి నిరంతరం శ్రమ చేస్తున్నాము . అవకతవకలు జరిగి అనర్హులను తీసుకోవడం జరిగింది. డబ్బులు తీసుకున్న విషయం ఆనాడు మా దృష్టికి వచ్చింది . ఇది యధార్థం . అనర్హులను తీసివేయండి? తగిన విధంగా రికవరి చేయాల్సిన అవసరం వుంది . అభ్యంతరం లేదు . కాని, అనర్హులు అందరికి ఇళ్లు కొనసాగించండి . పూర్తి కావాలి . రెండు లక్షల ఇళ్ల విషయంలో అవకతవకలు జరిగాయి. వాటిని కనిపెట్టి ఆర్డరు ఇచ్చి ఆఫీసర్సును సస్పెండు చేయడం జరిగింది. కొంతమంది మీద చర్యలు తీసుకున్నాము . కొంతమంది మీద తీసుకోలేదు. అది పరిస్థితి మనం ఉద్యమం మీద పడ్డాము . అందువల్ల ప్రభుత్వం ఎక్కువ పట్టించుకోలేదు . ఈ విధంగా జరిగిపోయింది. 8 లక్షల మంది సర్వే చేసి అర్హులుగా గుర్తించారు . ఇక కట్టుకునే వాటికి ఈజీగా మీ దగ్గర వున్నవి కొనసాగించవడి. ఇళ్లను అవు చేస్తామన్నారు . అన్యాయం జరుగుతుంది . పేద ప్రజలకు మొదలు పెట్టనందుకు మీకు, పూర్తి చేయలేదని మా మీద ఇద్దరి మీద రియాక్షన్ వుంటుంది . పేద ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను .

డెప్యూటీ స్పీకరు:- శ్రీ జనారెడ్డిగారు కంక్లూడ్ చేయండి? మీ టైమ్ పూర్తి కావస్తున్నది.

శ్రీ కె. జానారెడ్డి:- రైట్ . .. ఆ పార్టీ, ఈ పార్టీ కాదు, కులమతాలు, తరతమ బేధం లేకుండా అర్హులైన వారందరికి ఇచ్చాము . ......

(అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, వారి సూచనలను మేము మనస్ఫూర్తిగా స్వీకరిస్తున్నాము . ఇంతమందిలో వారు పెద్దవారు, సభలో అనుభవం వున్నారు . ఆందులో ఒక మాట చెపుతూ అర్హులకు ఇచ్చామన్నారు . ఫేజు వన్, ఫేజు టు , వైట్ కార్డులు అనే నిబంధనలు లేకుండా ముందు వారికి ఇచ్చారు . సాచ్యురేషన్ అయింది. కులమతాలకు సంబంధం లేకుండా ఇచ్చామన్నారు . ఆ సందర్భంలో డ్వాక్రా మహిళల ద్వారా , గ్రూపుల ద్వారా పేమెంటు చేశారు . ఫేజు వన్ ఫేజు టు లో ఇళ్లు దుర్వినియోగం అయింది. నా నియోజకవర్గంలో కొత్తపల్లి గ్రామం, కోరుట్ల మండలంలో 150 బోగసు పేర్లతో తీసుకున్నారు . వాటిలో కనీకెడు మట్టి కూడా తీయలేదు . 150 ఇళ్లను బోగసు పేర్లతో ఒకే వ్యక్తి తీసుకున్నాడు. పెద్దలు అన్నారు యాక్షన్ తీసుకున్నామని. అధికారులు బలి అయ్యారు. తీసుకున్నవారు మాత్రం హాయిగా వున్నారు . డిఇ.లు ఏఇలు డిస్‌మిస్ అయ్యారు . కనీసం డబ్బులు కాజేసిన వ్యక్తి నాకుఏమి సంబంధం లేదని రోడ్లమీద తిరుగుతున్నారు . ఇట్లాంటివి కోకొల్లలు వున్నాయి. దయచేసి, ఒక గ్రామం గురించి చెప్పుతాను. చాలా గ్రామాలలో, జిల్లాలలో అర్హులు కాకుండా బోగస్ వారు తీసుకున్నారు, అందువల్ల గవర్నమెంటుకు డబ్బు పోయింది. చెడ్డ పేరు వచ్చింది కాబట్టి, ఇప్పటికైనా, ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, అర్హులైన , పేదలకు ఇస్తామని చెప్పారు. ఈ రోజు, 70 వేలు రూపాయలు ఇళ్లకు ఇచ్చాము . SC, ST లకు లక్ష, లక్షన్నర రూపాయలు ఇచ్చారు. 70 వేలు రూపాయలు కూలీలకు సరిపోతాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు పేదవారు కట్టుకుంటె, వారు అప్పుల పాలు కావద్దని మూడు లక్షలకు పెంచారు. నిజమైన పేదలకు ఇవ్వాలని మాత్రం నబంధన వుంది.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, నాకు ఎక్కువ సమయం ఇవ్వండి, మొత్తం బడ్జెట్‌లో ఇక మాట్లాడను.

డిప్యూటీ స్పీకరు :- మీ సమయం ఇప్పటికే పూర్తి కావచ్చింది. ఎక్కువ టైమ్ అయింది.....

శ్రీ కె. జానారెడ్డి:- తప్పదు అండి..... అధ్యక్షా, ఒకటి, రెండు సూచనలు పరిశ్రమల గురించి ఇస్తాను. పరిశ్రమలు రోజురోజుకు మూత పడుతున్న విషయం మీకు తెలుసు. ఇక్కడ నుంచి తరలించాలని ప్రయత్నం చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. వీటివి మనం తెలంగాణాలో అభివృద్ధి ఆశించి వీటికి ప్రత్యామ్నాయ పరిస్థితులను వెంటనే సరిచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. అందుకు మా సహకారం వుంటుంది. మంత్రిగారు చెప్పిన విధంగా అర్హులు కానటువంటి వారికి ఇవ్వకూడదు, ఎమి ఎక్షన్ తీసుకున్నా ఫర్వాలేదు. అర్హులైన వారు కట్టుకుంటె కొనసాగించాలని నేను తెలియచేస్తున్నాను. పరిశ్రమలను ప్రోత్సహించడంలో, పూర్తి చేయడంలో, కాంగ్రెసు పాత్రం వుందని తెలియచేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెసు పార్టీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, ఎంతో కృషి చేసింది. ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ప్రోత్సహించడం జరిగింది కొన్ని ఇబ్బందులు వుండవచ్చు. ఉదాహరణకు హైదరాబాదు పట్టణమే. ఒకసారి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ నేనే ఈ పట్టణాన్ని చాలా సుందర భవనంగా తీర్చి దిద్దాను అన్నారు. మేమే తీర్చి దిద్దుతామని మీరు అంటారు. మధ్యలో మేము మా విషయం చెప్పుకోవడానికి అవకాశం వుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్రంలో వున్న, రాష్ట్రంలో వున్న ప్రభుత్వం ఏ విధంగా హైదరాబాదు మీద అత్యంత ప్రేమతో వుండేదో జరిగిన అభివృద్ధి చూస్తే మీకే అర్థమౌతుంది. BHEL, HMT, BDL, MIDANI HCL, DRDL, BDL, HCL, HAL, IDPL, CCMB, NGRI ECIL,NMDC, సంస్థలను పెట్టాము. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టడం జరిగింది. IIT, Indian Business School వంటి వాటినన్నింటిని స్థాపించడం మీకు సాధ్యం అవుతుందా? ఒకసారి గమనించండి? ఇవాళ గుజరాత్‌లో, లక్నోలో, రాజస్థాన్‌లో, జైపూర్‌లో, భువనేశ్వర్‌లో అహ్మదాబాదులో, సకల సౌకర్యాలు కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన విషయం గమనించాలి. 6490 కోట్లతో పూర్తి చేసి, బంగారు తెలంగాణకు బాట వేసింది కాంగ్రెసు ప్రభుత్వం అని ఒకసారి ఆలోచించండి.

(అంతరాయం)

ఇవాళ వాటర్ సప్లయి స్కీము గురించి చెప్పుతున్నారు. కృష్ణా వాటర్ సప్లయి ,హైదరాబాదు కు1,2,3, ఫేజులలో చేయడానికి శంకుస్థాపన చేసింది కాంగ్రెసు ప్రభుత్వం. అందులో నేను వున్నాను. అక్కడ రైతాంగం ఎదురు తిరుగుతే ఫైరింగు జరిగింది. ఇద్దరు మనుషులు చనిపోయారు. చాలా ఇబ్బందికర పరిస్థితులు వున్నాయి. నేను, విజయ బాస్కరరెడ్డిగారు శంకుస్థాపన చేశాము. తరువాత వచ్చిన ప్రభుత్వం పూర్తి చేసినా, స్టార్టు చేసింది మేము. రెండవ ఫేజు మేము పూర్తి చేశాము. కాంగ్రెసు ప్రభుత్వం మూడవ ఫేజు పూర్తిగా కావడానికి పని చేసింది. హైదరాబాదుకు నీరు ఇచ్చి ఇంతవరకు ఆదుకున్నాము. ఆఖరుకు నిన్న మన ముఖ్యమంత్రిగారు మల్కాజ్‌గిరిలో శంకుస్థాపన చేశారు. మేము కాదా దానిని శాంక్షన్ చేసింది ? It is largest in the world. ఇప్పటివరకు వచ్చిన మెట్రో రైలు ఈ హైదరాబాదుకు ఇచ్చినటువంటిది. 14 వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఎసిస్టెన్సు ఇచ్చింది. కాంగ్రెసు ప్రభుత్వం సహకారం చేయలేదా? ఐటి .మంత్రిగారు చెప్పుతున్నారు. చాలా సంతోషిస్తునాను. ఐటిఐఆర్ సాధించిన ఘనత కాంగ్రెసు పార్టి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలది కాదా? కాని, సుమారు 15 లక్షల ప్రత్యక్షంగా,పరోక్షంగా 40-50 వేలు ఉద్యోగాలు వచ్చే స్కీము వేలాది కోట్లు ఖర్చు పెట్టాల్సి వుంది. నాలుగు వేలకోట్ల రూపాయలు Infracture తో స్టార్టు చేయాల్సింది. ఇప్పుడు రూ. 67 కోట్లు పెట్టుకున్నారు. మంత్రిగారు ఎక్కువ డబ్బు పెట్టి త్వరత్వరగా వచ్చే సంవత్సరం పూర్తి చేయాలి. ITIR. ఏమి చేసిందని కాంగ్రెసు ప్రభుత్వం అంటున్నారు. GHMC best infracture award ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం తీసుకున్నది. కెటిఆర్ తీసుకున్నారు. ఇది అంతకు ముందు చేసిన బెస్టు infracture ది కాదా? మీరు ఒకసారి గమనించండి? ఇదే సందర్భంలో ఐటి కూడా చేసినటువంటిది. శ్రీ పి.వి. నర్సింహారావుగారు చేశారు. చంద్రబాబునాయుడుగారు పదే పదే మేము చేశామంటున్నారు .......

MADAM DEPUTY SPEAKER :Please conclude........

శ్రీ కె. జానారెడ్డి:- 1991 సాఫ్టువేర్ టెక్నాలజి కార్పొరేషన్ ఈ హైదరాబాదులో ఏర్పాటు చేసింది మేము కాదా, కాంగ్రెసు హయాంలో కాదా? స్థలాలు ఎలాట్ చేయడం జరిగింది. 30 వేల ఐటి ఉద్యోగాలు వున్న సంగతి గుర్తు చేస్తున్నాను. శ్రీ పి.వి. నర్సింహారావుగారు చేసిన కృషి, మరువ రాదు అని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

1.15 మ. శ్రీ టి. హరీష్‌రావు మీరు గవర్నమెంట్‌లో ఉండి వారి జయంతిని, వర్ధంతిని చేయలేకపోయారు.

శ్రీ కె. జానారెడ్డి: మీరు ఆయన వర్ధంతి, జయంతి జరిపి తెలంగాణా ప్రజల సానుభూతిని పొందారు. తెలంగాణాలో పుట్టిన పి.వి. నర్సింహరావుగారిని కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిని చేసింది.

శ్రీ కె. తారక రామారావు (పంచాయితీరాజ్ శాఖ మంత్రి): గౌరవ సభ్యులు, పెద్దలు జానారెడ్డిగారు చాలా సుదీర్ఘంగా మాట్లాడారు. వాటిలో కొన్ని వ్యంగ్యాస్త్రాలు వదిలారు. 52 సంవత్సరాలు పరిపాలన చేశామన్నారు. వారు ఏమేమి సాధించారో చెప్పారు. రక్షణ రంగంలో ఇన్‌స్టిట్యూట్సు అన్నీ మన హైదరాబాదులోనే నెలకొల్పారు. దానికి ఏ ఒక్కరో కారణం కాదు. శత్రు దుర్భేద్యమైన హైదరాబాదు నగరంలో రక్షణ రంగాన్ని పెట్టాలని ఆనాటి పెద్దలు చాలామంది ఎంపిక చేయడం జరిగిందే తప్ప, అది ఏ ఒక్కరి కృషి వల్ల కాదు. హైదరాబాదు నగరం ఈ రోజు ఇన్ని రకాల రక్షణ రంగ సంస్థలకు కేంద్రంగా ఉన్నమాట వాస్తవం. ఇంకా చాలా విషయాలు చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్ తెచ్చామన్నారు. మేం కూడా చెప్పొచ్చు. రంధ్రాన్వేషణ పెద్ద విషయం కాదు. ఔటర్ రింగ్ రోడ్ ఎన్నిసార్లు అనకొండలాగా ఎన్ని మలుపులు ఎంతెంతమంది భూములను కాపాడుకుంటూ అప్పటి ముఖ్యమంత్రులు, మంత్రులు ఎన్నెన్ని కార్యక్రమాలు చేసిందీ, మా ఈటల రాజేందర్‌గారి భూమి విషయంలో ఏ రకంగా పిలిచి మరీ బెదిరించిందిందీ అవన్నీ మేం కూడా చెప్పొచ్చు. రంధ్రాన్వేషణ పెద్ద విషయం కాదు.

పరిశ్రమలకు సంబంధించి, మౌళిక వసతులకు సంబంధించి వారు మాట్లాడుతున్నారు. నేను వారిని అభినందిస్తున్నాను. అధికారంలో ఉన్నన్ని రోజులు కనీసం పెద్దలు శ్రీ పి.వి. నర్సింహరావుగారి పేరును ఉచ్చరించే సాహసం చేయలేదు. ఇప్పుడైనా ఆ సాహసం చేశారు. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఒక్కటి మాత్రం వారికి గుర్తు చేస్తున్నాను. వారు తెలంగాణా బిడ్డగా, దక్షిణాది నుండి ఏకైక ప్రధానమంత్రిగా పదవిని అధిష్టించి, ఒక మైనారిటీలో ఉన్న ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాలు నడిపిన ఘనమైన నాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. ఆ తరువాత వాళ్లు దాదాపు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నారు. ఇప్పుడే గౌరవ మంత్రి గారు చెప్పినట్టు, అధికారికంగా వారి జయంతిని జరుపలేదు కాదు గదా, కనీసం భారతరత్న పతకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కేంద్రానికి వారి పేరును కూడా ప్రతిపాదించలేదు. వారు చేయని పనిని మేం చేయబోతున్నాము. ఈ రోజు పి.వి. నర్సింహారావు గారిని భవిష్యత్ తరాల వారు ఘనంగా గుర్తుంచుకునే విధంగా, వారి పార్టీ నాయకులే వార్ని మర్చిపోయినా కూడా, మాకు ఆ సంస్కారము ఉంది కాబట్టి, మా పార్టీకి సంబంధించిన నాయకుడు కాకపోయినా, తెలంగాణా బిడ్డ కాబట్టి, ఈ రోజు వారి జీవిత చరిత్రను మేం పాఠ్యాంశాల్లో చేర్చబోతున్నాము. భారత రత్న పురస్కారానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా బిడ్డగా శ్రీ పి.వి. నర్సింహారావు గారందించిన సేవలు శాశ్వతంగా గుర్తుండాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పంపింది. వారు చేసేందేమిటి అధ్యక్షా? ఏ పీ.వీ. నర్సింహారావు గారైతే, ఐదేళ్లపాటు మైనారిటీ ప్రభుత్వాన్ని నడిపి, వారి నాయకురాలి చేతుల్లో అధికారాన్ని పెట్టి పోయారో, అలాంటి వ్యక్తి దేహాన్ని పూర్తిగా కాలకుండానే వదిలిపెట్టి పోయిన పరిస్థితి ఈ పార్టీది. కాబట్టి, దయచేసి మేం సెంటిమెంటు కోసం ప్రయత్నం చేశామని గానీ, ఇంకొకటని గానీ వారు మాట్లాడేముందు దయచేసి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్దలు, సుదీర్ఘకాలం వారు మంత్రిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్ర సృష్టించారు. కాబట్టి, వారు మాట్లాడే ప్రతి మాటకూ సమాధానం చెప్పే సత్తా ఇక్కడ కూర్చున్న వాళ్లకు ఉంది. కానీ, వారికున్న అనుభవం దృష్ట్యా, వారి ప్రసంగాన్ని మేం శ్రద్ధగా వింటున్నాము. దయచేసి, సానుకూల ధోరణిలో దీన్ని ముందుకు తీసుకువెళ్లాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీరు జరిపినా, మేం జరిపినా మన తెలంగాణా బిడ్డకు ఇచ్చినటువంటి నివాళులు చాలా సంతోషం. కానీ, ఒకవేళ వాదప్రతివాదాలు వద్దు. తెలంగాణా బిడ్డ అయినటువంటి పీ.వీ. నర్సింహారావు గార్ని పార్లమెంటు మెంబర్ కానప్పటికీ, వచ్చి ఇంట్లో కూర్చుంటే కాంగ్రెస్ పార్టీ తీసుకువెళ్లి ప్రధానమంత్రిని చేసి, ఈ దేశానికి సేవ చేసే అవకాశం కల్పించింది. అందుచేత, అంతకంటే ఘనమైంది చేశాము కదా అనే విషయాన్ని మీరొక్కసారి..

మేడమ్ డిప్యూటీ స్పీకర్: జానారెడ్డి గారూ... ఒక్క నిమిషం. విద్యాశాఖ మంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి (విద్యా శాఖ మంత్రి): ఆనాడు పీ.వీ. నర్సింహారావు గారు తప్ప, కాంగ్రెస్ పార్టీకి మరొక గతి లేదు. వారు మాత్రమే దేశాన్ని నడప గలిగిన శక్తి ఆనాడున్న ఏకైక వ్యక్తి, మన తెలంగాణా బిడ్డ, కానీ, 5 సంవత్సరాలు వాడుకున్నారు, మైనారిటీ ప్రభుత్వాన్ని నడిపారు, తరువాత జైలుకు కూడా ఆయన్ని పంపించారు. వారు చనిపోయాక, కనీసం ప్రధానమంత్రులందర్నీ పెట్టే చోట పెట్టే అవకాశం వారికివ్వలేదు. కనీసం వాళ్ల ఏఐసీసీ ఆఫీసుకు తీసుకువెళ్లలేదు. చనిపోతే, సక్కగా హైదరాబాదు పంపించి, ఆర్డరిచ్చి, సగం కాలకుండా వదిలేసిపోయిన పాపం కూడా

వారిది. అది మర్చిపోయి, ఇవాళ మమ్మల్ని సానుభూతి కొరకు ఇవన్నీ చేస్తున్నామని మాట్లాడితే ఎట్లా? ఇప్పట్లో ఎలక్షన్లున్నాయా, ఓట్లున్నాయా? సానుభూతి మాకు ఏమవసరముంది? తెలంగాణా బిడ్డకు గతంలో కూడా అన్యాయం జరిగింది కాబట్టి, ఆ అన్యాయం సరిచేసుకుంటూ వస్తున్నాము. ఎవరైనా, ఏ పార్టీ అయినా తెలంగాణా బిడ్డలు ఎక్కడున్నా పైస్థాయికి వెళ్లిన వాళ్లను, స్ఫూర్తినిచ్చిన వాళ్లను తలుచుకోవాలన్నది, రేపటి తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం తప్ప వేరే కాదు. మేమేదో, కీర్తి కొరకు, మరొక దాని కొరకు ఇవన్నీ చేయడం లేదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: జానారెడ్డి గారూ.. ప్లీజ్ కంప్లీట్...

శ్రీ కె. జానారెడ్డి: కంక్లూడ్ చేస్తాను. అధ్యక్షా, నేను వారికి సమాధానం చెప్పడం సవ్యం కాదు. జాతి ఆలోచిస్తుంది. మేధావులు ఆలోచిస్తారు, ఆలోచనాపరులు గమనిస్తారు. కేవలం ఆ చిన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, మీరు విలువలు గురించి..

శ్రీ టి. హరీష్‌రావు: ఇది చిన్న విషయమా?

మేడమ్ డిప్యూటీ స్పీకర్: జానారెడ్డి గారూ.. మీరు సబ్జెక్టులోకి రండి.

శ్రీ కె. జానారెడ్డి: మీరు మాట్లాడిన చిన్న విషయానికి నేను ఎలాబరేట్ చేయడం మంచిది కాదు. కానీ, జైలుకు పంపించారనే మాటను మీరు విత్‌డ్రా చేసుకోవాలి. మీరు నివాళులు అర్పించినారనే విషయం చెప్పండి.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: విత్‌డ్రా చేసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. కానీ, మా సెంటిమెంట్‌ని ఏదైతే బాధపెట్టారో, దాన్ని కూడా ఎక్స్‌పంజ్ చేస్తే, వారు విత్‌డ్రా చేసుకుంటే వారి హుందాతనానికి గౌరవంగా ఉంటుంది. వారి మీద ఆ విధంగా కేసులు పెట్టింది వాస్తవం. పాపం చనిపోయేంతవరకు కోర్టుల చుట్టూ తిప్పి వేధించిన మాట వాస్తవం.

శ్రీ కె. జానారెడ్డి: మంచిది. ఇవన్నీ కూడా ప్రజలు గమనిస్తారు, జాతి గమనిస్తుంది. చరిత్రలో ఉంటుంది. నేను కూడా మాట్లాడింది. ఏ పెద్ద వ్యక్తినీ, గొప్ప వ్యక్తినీ వారికి గౌరవ ప్రదమైన మాట ఎవరు మాట్లాడున్నా, నేను మాట్లాడున్నా కూడా విత్‌డ్రా చేయించండి. అభ్యంతరం లేదు. అధ్యక్షా, ఆఖరిగా.. మా ఫ్లో పోగొట్టావయ్యా.. ఆఖరిగా పరిశ్రమల గురించి మాట్లాడే విషయానికి వస్తే, పరిశ్రమలను బాగు చేయడానికి మీరు చేయాల్సింది చాలా ఉంది. నూతన పారిశ్రామిక విధానాన్ని ఏర్పాటు చేయడం గానీ, లేక ఎలక్ట్రిసిటీకి కావాల్సిన 24 గంటల కరెంటు ఇవ్వడం గానీ, అంతసేపు ఇవ్వలేకపోతే, కనీసం డీజిల్ మీద చిన్న పరిశ్రమల వారు డీజిల్ సెట్ కొనుక్కుంటే దాని మీద వ్యాట్ అన్నా తీసివేసి, వాళ్లకు ఉపయోగపడి, ఆ విధంగానన్నా పరిశ్రమలకు ఊతమివ్వమని ఈ ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చి, విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే సందర్భంలో మీ మ్యానిఫెస్టోలో చెప్పిన విషయం కనీసం బడ్జెటులో ఎక్కడా స్పష్టం కాలేదు. అంటే, ఇప్పుడే చేయమని చెప్పడం లేదు. కనీసం వచ్చే బడ్జెటు నాటికన్నా మీరు చెప్పినటువంటి ఆజంజాహీ మిల్లు, ప్రాగాటూల్స్, ఆల్విన్, హెచ్‌ఎంటి, ఐడిపిఎల్, హెచ్‌సిఎల్, రామగుండం వంటి పరిశ్రమలను, దీనితోబాటు బోధన్ షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామన్న విషయంలో దేనికి, దేనికి ఏం చేస్తున్నారు, ఎప్పుడు చేస్తారు, మీ ప్రణాళికలేమిటో ఈ బడ్జెట్‌లో లేని విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. వచ్చే బడ్జెట్ నాటికన్నా మీరు చెప్పిన హామీని నిలబెట్టుకోండి. ఆ తరువాత, ఈ రిజర్వేషన్ విషయంలో, ఇరిగేషన్ విషయంలో సుమారు మేం తలపెట్టిన ప్రాజెక్టుల్లో లోపాలున్నాయంటున్నారు. లోపాలుంటే వాటిని సరిచేసి, ఇప్పటికే మేం 8 నుండి 10 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాము. ఇంకా లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే పథకాల పనులు వివిధ స్థాయిల్లో జరుగుతున్నాయి. ఇరిగేషన్ మినిస్టర్ గారూ... వినండి. గత ప్రభుత్వం మొదలుపెట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిల్లో లోపాలుంటే సరిచేసి, వేగవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుని, సుమారుగా 30, 40 లక్షల ఎకరాలు ఈ ఇరిగేషన్‌కు రావాల్సింది చేసి, వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాల్సిందిగా కోరుతున్నాను. అందులో కూడా 70, 80 శాతం ఇప్పటికే పూర్తి చేసిన ప్రాజెక్టులను సత్వరం మొదటి దశలో ప్రాముఖ్యతపైన తీసుకుని, వాటిని పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. అదేవిధంగా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించేందుకు ప్రభుత్వం తరఫున కృషి చేయండి. అందుకు అఖిలపక్షంగా మా సహకారం ఉంటుంది. అందరం కలిసి ప్రాణహిత-చేవెళ్ల, కాంతానపల్లి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: జానా రెడ్డి గారూ.. ప్లీజ్ కంక్లూడ్.. ఇప్పటికే ఒకటిన్నర గంటయ్యింది. దయచేసి, కంక్లూడ్ చేయండి. ఉ.11.45కి మీరు మాట్లాడటం ప్రారంభించారు. ఇప్పుడు మ.01.30 కావొస్తోంది.

శ్రీ కె. జానారెడ్డి: అదేవిధంగా ముఖ్యంగా ఈ బడ్జెట్ సందర్భంగా ఎవరూ ఏం చెప్పలేదు. మన తెలంగాణా ఆకాంక్ష కొరకు,

తెలంగాణా వస్తే, ఉద్యోగాల కల్పన, ఆ తరువాత పేదపిల్లలకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఆశించి ఉన్నారు. ఇప్పటికే లక్షఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఆ తరువాత లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని మీరు, మేము అందరం హామీలిచ్చాము. కానీ, కనీసం ఇవాళ ఆ ఉద్యోగాల కల్పన విషయంలో ఏం జరుగుతుందన్నది బడ్జెట్‌లో స్పష్టంగా ఎక్కడా లేదు. ఇది చాలా బాధాకరం. అంతేకాదు. విద్యార్థుల గురించి గానీ, రిక్రూట్‌మెంట్ల గురించి గానీ లేదు కదా.. ఆఖరికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ గురించి ఎక్కడా తెలియజేయలేదు. ఈ విషయాన్ని బడ్జెట్‌లో చెప్పకున్నా, మీ సమాధానంలో చెప్పి, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ని వెంటనే ఇప్పించడానికి ఏర్పాటు చేయించండి. ఆ తరువాత, వ్యవసాయ అనుబంధ సంస్థలకి ప్రోత్సాహమివ్వండి, నూతన పారిశ్రామిక విధానాన్ని పాటించండి. విద్యుత్ రంగంలో ఎన్టీపీసీ నాలుగువేల మెగావాట్ల ప్రాజెక్టును వెంటనే ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయండి. మళ్లా మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడ లేకున్నా, ఈ సభ ద్వారా వారికి తెలియపరచండి. నిన్న చెప్పిన దాంట్లో మళ్లా ఒక్కసారి గుర్తు చేస్తున్నాను. సబ్జెక్టు చాలా అయ్యింది. విభజన చట్టం మేరకు ఇవాళ నాలుగు వేల మెగావాట్లు ఎన్టీపీసీ ద్వారా ఉత్పత్తి జరగాల్సి ఉంది. అలాగే, నిర్మాణంలో ఉన్న సింగరేణి, కృష్ణపట్నం, భూపాలపల్లి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా రాబోయే మూడేళ్లలో సుమారు 7700 మెగావాట్ల విద్యుత్‌ని మనం తీసుకోగలుగుతాము. అంటే, ఎన్టీపీసీ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 4000 మెగావాట్ల విద్యుత్ మనకు వస్తుంది. మూడు నాలుగేళ్లలో ఈ 8000 మెగావాట్ల విద్యుత్‌ని ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను పూర్తి చేస్తే కొరత ఉండదు. మన హరీష్‌రావు గారు చెప్పారు. సుమారు 1400, 1500 మెగావాట్ల విద్యుత్ కొరత ఉందని చెప్పారు. కానీ, నాకు తెలిసి 2000 మెగావాట్ల కొరత ఉండొచ్చు. అందువల్ల, ఈ 8000 మెగావాట్ల కొత్త ప్రాజెక్టులు సత్వరమే పూర్తయితే, మరో 4000 మెగావాట్ల ఎన్టీపీసీ ప్రాజెక్టు పూర్తయ్యి, ఇంకో 4000 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చి, మీరు చెప్పినట్లు మూడేళ్ల తరువాత అన్ ఇంటరప్టెడ్ పవర్ సప్లై జరుగుతుంది. అది ఈ 8000 మెగావాట్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తే చాలని చెబుతున్నాను. కానీ, 8000 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులు పూర్తి చేస్తేనే కరెంటు వస్తుంది. మూడేళ్ల తరువాత అందరికీ అందుతుంది. దీనికితోడు సోలార్ పవర్‌ని కూడా ఇంక్లూడ్ చేయండి. అట్లాగే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి సత్వరం ప్రయత్నం చేయమని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయమని కోరుతున్నాను. జాతీయ రహదారులు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయమని తెలియజేస్తూ, చివరిగా ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, మైనారిటీలకు ఇస్తామన్న రిజర్వేషన్ల విషయం అధ్యయనం చేసి రమ్మన్నారు. ఆఖరికి ఎవర్నో జడ్జిగా వేశామన్నారు. ఆయన రిపోర్టు ఎప్పటికిస్తాడు.

**1.30 ను.** ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ స్టేటస్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణా రాష్ట్రానికి కూడా స్పెషల్ స్టేటస్‌ను సాధించడానికి ప్రయత్నించాలి. మనం ఐక్యంగా ఉండి సాధించి తీరాలి. తెలంగాణా రాష్ట్ర ప్రజలు ఆశించిన విధంగా పాలనను సాగించండి. అందుకు మా వంతు సహకారాన్ని అందిస్తాము. సోనియా గాంధీ గారికి ఈ రాష్ట్ర ప్రజలు ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుకోవాలని, భారతదేశంలో పారదర్శకంగా, అవినీతిలేని పాలనను ప్రజలకు అందించాలని, తెలంగాణా రాష్ట్రం భారతదేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, కొత్తగా ఏర్పడినటువంటి ఈ తెలంగాణా రాష్ట్రం, ముఖ్యంగా అమరవీరుల యొక్క బలిదానాలతో ఏర్పడింది. ఉద్యమంతో సాధించుకున్నటువంటి ఈ రాష్ట్రం అందరి భాగస్వామ్యంతో ఏర్పడింది. భారతీయ జనతా పార్టీ కూడా తెలంగాణా రాష్ట్ర సాధనలో అత్యంత కీలక పాత్రను పోషించడమే కాకుండా, పార్లమెంట్‌లో, ఢిల్లీలో కూడా పోరాడింది. భారతీయ జనతా పార్టీ మొదటి నుండీ తెలంగాణా రాష్ట్రానికి అనుకూలంగా వ్యవహరించింది. రాజకీయాలతో, లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అనేటువంటి ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి, ఓట్లతో, సీట్లతో ముడిపెట్టకుండా తెలంగాణా ప్రజల మనోభావాలను గౌరవిస్తూ పార్లమెంట్‌లో పూర్తిగా మద్దతు తెలిపి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగానికి లోబడి సాధించుకున్న రాష్ట్రం ఇది. అమరవీరులు ఈ తెలంగాణా ఉద్యమానికి ఊపిరి పోసారు. మనకు రావలసిన నిధులు, నీళ్లు, నియామకాలు రాబట్టుకోలేకపోతున్నాం కాబట్టి, తెలంగాణా రాష్ట్రం వస్తే సంపూర్ణ న్యాయం జరుగుతుందని అందరూ పోరాడి కొత్త రాష్ట్రాన్ని సాధించారు. తరువాత ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పట్టంగట్టడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, కొత్త రాష్ట్రంలో బడ్జెట్ ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఎదురు చూసారు. ఆలస్యం అయినప్పటికి, మేము గొప్ప బడ్జెట్‌ను తీసుకొస్తామన్నారు. మన ఊరు, మన ప్రణాళిక అని చెప్పారు.

ప్రజల యొక్క ఆలోచనా విధానాలకు అనుగుణంగా బడ్జెట్ ఉంటుందని, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల యొక్క భాగస్వామ్యంతో ఈ బడ్జెట్ రూపకల్పన చేస్తున్నామని అన్నారు. బడ్జెట్ పెట్టడానికి నాలుగు సార్లు అసెంబ్లీ సమావేశాలను వాయిదా వేసి ఒక వినూత్నమైన బడ్జెట్‌ను తీసుకొస్తున్నాము కాబట్టి సమయం కావలసి వస్తుందని చెప్పారు. తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంలో కొన్ని హామీలైతే చేసింది, వాగ్ధానాలు చేసింది. వారి మేనిఫెస్టోలో ప్రస్తావించిన అంశాలను చూస్తే, దానికి పూర్తి భిన్నంగా ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. ఎన్నికల ముందు చేసిన వాగ్ధానాలు, హామీలు, ఎన్నికల తరువాత మంత్రులు ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుంటే, దాదాపు ఆరు లక్షల కోట్ల రూపాయలకు సంబంధించిన హామీలు ఇవ్వడం జరిగింది. ఈ హామీలు నిలబెట్టుకునే దిశలో బడ్జెట్ రూపొందలేదు. బంగారు తెలంగాణా నిర్మాణం కోసం మనం ఎదురుచూస్తున్నాం. ఈ అయిదు సంవత్సరాలలో నవ తెలంగాణ, బంగారు తెలంగాణ నిర్మాణం అవుతుందని ఆశించిన ప్రజలకు నిరాశ మిగిలింది. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నటుగా ఈ బడ్జెట్ ఉందని అర్థం అవుతుంది. ఇందులో కొత్తదనం లేదు. మసిపూసి మారేడు కాయ చేశారు. అసలు మనకున్న ఆదాయవనరులేంటి? గొప్పలకు పోయి, ప్రతిష్టలకు పోయి లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను రూపొందించారు. సమైక్య రాష్ట్రంలో లక్షా ఇరవైవేల కోట్ల రూపాయలతో ఆ రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుమారు లక్షకోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది కాబట్టి వారి కంటే మేము ఏం తక్కువ అని ఈ బడ్జెట్‌ను మీరు ప్రవేశపెట్టారు. రూ.17,398/- కోట్లు లోటుతో ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. ఒక లక్షా ఆరు వందల ముప్పై కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెడితే, ప్లాన్ ఎక్స్‌పెండీచర్ రూ. 48,648/- కోట్లు, ప్రణాళికేతర వ్యయం రూ.51,989/- కోట్లు చూపించారు. కేంద్రం నుండి వచ్చే ఆదాయం రూ. 83,239 కోట్లు. ఇది సామాన్యమైన విషయం కాదు. కేంద్రం ద్వారా గ్రాంట్స్, ఇతరత్రా వచ్చే ఆదాయం రూ. 27,000/- కోట్లు. కేంద్రం ద్వారా పన్నుల వాటా రూపంలో మనకు వచ్చేది రూ. 9000/- కోట్లు. కేంద్రం నుండి మనం ఆశిస్తున్నది రూ.36,000/- కోట్లు. రూ.17,398/- కోట్ల రెవెన్యూ లోటును మీరు విస్మరిస్తున్నారు. ఈ విషయమై బడ్జెట్‌లో స్పందన లేదు. ఇది సామాన్యమైన విషయం కాదు. ఇందాక జానారెడ్డి గారు ఎఫ్ఆర్‌బిఎం గురించి చెప్పారు. దాదాపు రూ.36,000/- కోట్లు మనం కేంద్రం నుండి ఆశిస్తున్నాం. ఈ రాష్ట్రంలో డెబ్బై శాతం మంది వ్యవసాయాన్ని ఆధారం చేసుకొని జీవిస్తున్నారు. మీరు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గిట్టుబాటుధర కోసం వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తున్నారు. రైతులకు తోడు నిరుద్యోగ యువత, తెలంగాణా వస్తే లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని, ఇంటికి ఒక ఉద్యోగం వస్తుందని ఉద్యమాలు చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ కేంద్రంగా ఉద్యమాలు ఉవ్వెత్తున కొనసాగుతున్న సందర్భంలో మన బిడ్డలు వీరోచితమైన పోరాటం చేశారు. వాళ్లలో ఆశలు కల్పించారు. మీకు ప్రభుత్వోద్యోగాలు వస్తాయని చెప్పారు.

1.45 మ.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, లక్ష్మణ్ గారు మాట్లాడుతూ శాఖల వారీగా లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, భవిష్యత్తు మీద యువతరం చాలా ఆశతో ఉన్నారని చెప్పారు, అది అక్షర సత్యం. మేం ఎన్నికల సమయంలో కూడా స్పష్టంగా చెప్పిందేమిటంటే మా ఉద్యమ శీర్షికనే నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన నిర్లక్ష్యం. అందులో ఎటువంటి అనుమానం లేదు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి వారి దృష్టికి ఒక ప్రాక్టికల్ ప్రాబ్లమ్‌ను తీసుకొచ్చే బాధ్యత మా మీద ఉన్నది. మా పార్టీ అధికారంలోకొచ్చి అయిదు నెలల పైచిలుకు మాత్రమే. నిన్న గౌరవ ముఖ్యమంత్రి చెప్పినట్లుగా కేవలం నలభై మంది పైచిలుకు అధికారులతో మాత్రమే మా ప్రభుత్వం నడుస్తున్నది. శాఖలవారీగా ఖాళీలను తీసి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేసుకొని నోటిఫికేషన్‌లను ఇద్దామంటే ఇప్పటివరకు కూడా మనకు పూర్తి స్థాయిలో ఐఏఎస్ అధికారులు లేకపోవడం వల్ల ఇబ్బంది వచ్చింది. తెలంగాణకు చెందిన నాయకుడు పెద్దలు దత్తాత్రేయ గారికి కేంద్రంలో మంత్రి పదవి లభించినందుకు మేం కూడా సంతోషిస్తున్నాము. I request Laxman Garu to use his sources and good offices in Delhi. వారి పలుకుబడిని ఉపయోగించి గౌరవనీయులు ప్రధానమంత్రి గారి మీద అదే విధంగా DOPT మీద ప్రెషర్ అయి తొందరగా మనకు అధికారుల కేటాయింపులు జరిగితే మన పాలన పూర్తి స్థాయిలో పట్టాలెక్కడానికి అవకాశముంటుంది. ఇప్పటివరకు కూడా ఆ కార్యక్రమం పూర్తి కానందువల్ల నలభై నిమిషాలలో ఒడిచిపోయే కార్యక్రమం నాలుగు నెలల పైచిలుకు కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందున కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అందువల్ల పెద్దలు లక్ష్మణ్ గారు

సంబంధిత విషయంలో చొరవ చూపితే బాగుంటుందన్నది నా విజ్ఞప్తి.

డా. కె. లక్ష్మణ్‌: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా in the larger interest of Telangana people, we are for the Telangana people's interest, irrespective of caste, creed and religion. We are all one. తప్పనిసరిగా మా శక్తిమేసరకు మా వంతు సహకారముంటుంది. అసలు ప్రజలు ఎందుకు ఇంత అసంతృప్తి చెందుతున్నారు, ఎందుకు వీధుల్లోకివచ్చి ధర్నాలు చేస్తున్నారు? Just I am trying to draw the attention of the Government. గత మూడు నెలలుగా ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా నిరుద్యోగ యువత ఉద్యమం చేస్తున్నారు, దీక్షలు చేపట్టడానికి కారణం కనీసం ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను పూర్తి చేయడం కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయలేదు.

గ్రూప్-I, గ్రూప్-II సర్వీసెస్ నోటిఫికేషన్ లేదు. పబ్లిక్ సర్వీస్ కమిసషన్ ఏర్పాటు చేయలేదని ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమం చేస్తున్న నిరుద్యోగ యువత ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంలో పాల్గొన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఆరోజు పని చేశాము. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత కూడా ప్రతిరోజు వారిని కలవాల్సిన పరిస్థితి వస్తున్నది. ఎస్.ఐ పోస్టులు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లు, విలేజ్ సెక్రటరీలు, టీచర్ల నియామకం వంటి వాటికి కూడా నోటిఫికేషన్ ఇవ్వడం లేదు.

మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి కూడా నూటికి నలభై శాతం కనీస అక్షర జ్ఞానం లేకుండా నిరక్షరాస్యులుగా ఉన్నారంటే చాలా బాధాకరం. నిజంగా బంగారు తెలంగాణ నిర్మాణం కావాలంటే నూటికి నలభై మంది నిరక్షరాస్యులుంటే వారిని విస్మరించి ఏదో సాధిస్తాం, నిర్మాణం చేస్తామనుకుంటే అది సాధ్యం కాదు. మనం వారిని ఇందులో భాగస్వాములను చేయాలి. నిరక్షరాస్యులను కూడా విజ్ఞానవంతులుగా తీర్చడంతోబాటు నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరమున్నది. అంతే కాకుండా దానికి కావలసిన సదుపాయాలు కల్పించాల్సిన అవసరమున్నది, బడ్జెట్‌లో ప్రతిబింబించాల్సిన అవసరమున్నది.

ప్రధానంగా విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం ఉద్యమం చేసే పరిస్థితి ఎందుకొస్తున్నది? బకాయిలు చెల్లించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తుంటే ఇంజనీరింగ్, మెడిసిన్, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఏ ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టినా ఇక్కడున్న ఎమ్మెల్యేలందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు. ఒక బిడ్డ పై చదువులు చదువుకుంటే ఆ కుటుంబం సామాజిక హోదా పెరుగుతుంది. ఆ గ్రామంలో సామాజికంగా వారు గుర్తింపబడుతున్నారు. గౌరవ ఆర్థిక మంత్రి గారు చెప్పినట్లుగా హ్యూమన్ రిసోర్స్ మీద పెట్టే పెట్టుబడి, లేదంటే సమాజంలో ఎవరైతే విస్మరింపబడుతున్నారో వారి మీద పెట్టే పెట్టుబడిని మానవ వనరుల మీద పెట్టే పెట్టుబడిగా మనం గుర్తించాల్సిన అవసరమున్నది. అందువల్లనే ఒక బిడ్డకు ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం కలిగినప్పుడు అటువంటి వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే పరిస్థితులున్నాయి. ఇప్పటివరకు రూ.1300 కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్ల అర్థాంతరంగా చదువులు మాన్పించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకవైపు కాలేజీల యాజమాన్యం కూడా మాకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంటు రాలేదు కాబట్టి మీరు ఫీజు కడితే కట్టండి లేదంటే చదువులు మానుకోమని అంటున్నారు. ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించకపోతే విద్యార్థుల పరిస్థితి చాలా ధారుణంగా ఉంటుంది. దీనివల్ల వీకర్ సెక్షన్‌కు చెందిన విద్యార్థులు నష్టపోతారు. ముఖ్యమంత్రిగారు తన మొదటి సమావేశంలో Telangana is a weeker section state, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలతో కూడుకున్న రాష్ట్రమని చెప్పారు. వీకర్ సెక్షన్‌కి చెందిన విద్యార్థులు మంచి చదువులు చదువుకోవడానికి ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం ఎంతో ఉపయోగపడుతున్నది. ఈ ప్రభుత్వం కె.జి నుంచి పీ.జి వరకు ఉచిత నిర్బంద విద్య అని చెప్పారు. అది సాధించాలంటే బడ్జెట్‌లో నిధులు సమార్చుకోవడంతోబాటు కావలసిన వనరులు కూడా సమార్చుకోవలసిన అవసరమున్నది.

నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత స్వయంగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను పరీక్షించినప్పుడు నా కళ్లకు నీళ్లు వచ్చాయి. కనీసం అక్కడ మరుగుదొడ్లు కూడా లేవు. మనం డ్రాపవుట్స్ గురించి మాట్లాడుతున్నాం. బాలికలకు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడం వల్లనే హైస్కూళ్లలో 70% డ్రాపవుట్స్ ఉంటున్నాయి. గౌరవ మంత్రి గారు చెప్పినట్లుగా విద్య మీద పెట్టే పెట్టుబడి మానవ వనరుల మీద పెట్టే పెట్టుబడి కాబట్టి ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని మనం మెరుగుపర్చాల్సిన అవసరమున్నది.

కేంద్రం ద్వారా సర్వశిక్షా అభియాన్, రాజీవ్ విద్యా మిషన్ వంటి రకరకాల పేర్ల మీద కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అందువల్ల

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని ప్రాథమిక విద్యను, ఉన్నత విద్యను కల్పించలేకపోతే భవిష్యత్తులో వారు ఈ సమాజానికి, రాష్ట్రానికి భారంగా మారే ప్రమాదమున్నది.

బాల కార్మికులకు సంబంధించి హైదరాబాదు నగరంలో 2,400 మురికివాడలున్నాయి. మురికివాడలలోని పిల్లలు ఇరవై శాతం ర్యాక్ పిక్కర్స్‌గా మారుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సదుపాయమున్నదని చెప్పినా వారు పాఠశాలలకు వెళ్లడానికి సిద్ధంగా లేరు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ వెల్ క్వాలిఫైడ్, బాగా అనుభవజ్ఞులున్నప్పటికీ పిల్లలను ఎందుకు పనికి పంపిస్తున్నారని అడిగితే ఆర్థిక స్థోమత లేదని చెబుతున్నారు. పిల్లవాడిని పనికి పంపిస్తే పది రూపాయలొస్తాయనే ఆశతో పనికి పంపుతున్నారు. అటువంటి వారికి విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. కంపల్‌సరీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కిందఉన్న కార్పోరేట్ కంపెనీలన్నీ విధిగా 2% ఆదాయాన్ని ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడానికి వెచ్చించమని గౌరవ ప్రధాన మంత్రి గారు చెప్పారు. దానిని ఆధారం చేసుకొని మా ప్రాంతంలోని పాఠశాలల అభివృద్ధికి మేం కృషి చేస్తున్నాం.

ఉపాధ్యాయులకు మంచి జీతాలు చెల్లిస్తున్నారు కానీ ఏ పాఠశాలలో చూసినా విద్యార్థుల సంఖ్య 70కి మించి ఉండటం లేదు. ప్రభుత్వ పాఠశాలలో వివిధ రకాల దాతల ద్వారా ఎన్ని సదుపాయాలు కల్పించినా వాటిని మెయింటెయిన్ చేయడానికి స్వీపర్, వాచ్‌మెన్ కావలసి ఉంటుంది. ఈ పాఠశాలలో ఒక వాచ్‌మెన్ పోస్టు కూడా లేదు. ప్రభుత్వం మంచి మంచి అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచన చేస్తున్నప్పుడు చిన్న చిన్న వాటి గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదు? కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కోసం ప్రతి ఒక్క పాఠశాలకు ఒక వాచ్‌మెన్, ఒక స్వీపర్‌ను నియమించాలి. వాచ్‌మెన్ లేకపోతే రాత్రి సమయాలలో ప్రభుత్వ పాఠశాలలు తాగుబోతులకు నిలయంగా మారుతున్నది. అంతే కాకుండా వాటిని శుభ్రపర్చడానికి స్వీపర్లు ఉండాలి. సమైక్య రాష్ట్రంలో ఇటువంటివన్నీ విస్మరింపబడ్డాయి. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దానిని బంగారు తెలంగాణగా రూపు దిద్దుకోవాలని ఆశిస్తున్నాం కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని పరిగణనలోనికి తీసుకుంటారనే విశ్వాసం నాకున్నది.

వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయ శాఖా మంత్రి గారు నిన్న చాలా విషయాలు చెప్పారు. వ్యవసాయానికి మరియు రైతు రుణ మాఫీకి కలిపి 7.5% అంటే రూ. 7,531 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. దాదాపు 330 మండలాలు తీవ్ర కరవు, దుర్భిక్షంతో ఎదుర్కొంటున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. పక్క రాష్ట్రాలైన ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కనీసం వచ్చే బడ్జెట్‌లోనైనా వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. మార్కెట్ యార్డులలో కనీస సదుపాయాలు ఉండటం లేదు. ఇటువంటి వాటి మీద ప్రత్యేక దృష్టిసారిస్తే ఆత్మ స్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను ఆదుకోవడానికి, ఆత్మహత్యలు నివారించడానికి దోహదపడుతుంది.

ముఖ్యంగా రంగారెడ్డి , నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో వేరుసెనగ, పొద్దుతిరుగుడు, పెసర వంటి పంటలను ప్రోత్సహించి రైతులకు అమ్ముకోవడానికి ఎటువంటి ప్రణాళిక బడ్జెట్‌లో లేదు. రైతు రుణమాఫీ ఇప్పటివరకు 20% మాత్రమే చేశారు కాబట్టి కనీసం రబీ సీజన్‌కైనా ఒక స్పష్టమైన విశ్వాసాన్ని రైతులకు కల్పించడానికి ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాల్సిన అవసరమున్నది. మొన్నటి వర్షాకాలంలో మన రైతులు పత్తి విత్తనాలు, ఎరువులు సకాలంలో అందక రైతులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు మధ్య దళారీల ద్వారా కొనుగోలు చేశారు కాబట్టి మధ్య దళారీలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే ఛత్తీస్‌ఘడ్ వెళ్లి వచ్చారు. రైతులు పండించిన పంటలను అక్కడి ప్రభుత్వమే మద్దతు ధరనిచ్చి కొనుగోలు చేస్తున్నది. అదే మాదిరిగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వమే రైతులకు మద్దతు ధరను చెల్లించి కొనుగోలు చేస్తుందని ఆశిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడివారు అధికారంలోకి వస్తే ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తామని చెప్పారు. ప్రతి ఎకరాకే కాకుండా ప్రతి నియోజకవర్గానికి కూడా లక్షఎకరాలకు సాగునీటిని అందిస్తామంటున్నారు కానీ బడ్జెట్ కేటాయింపులు మాత్రం అందుకు తగినట్లుగా లేవు. ప్రాణహిత - చేవెళ్లను ఒక జాతీయ ప్రాజెక్టుగా అందరం కలిసి ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు సాధించుకోవలసిన అవసరమున్నప్పటికీ దానికి కేటాయించిన నిధులు రూ.1500 కోట్లు మాత్రమే. ఎస్.ఎల్.బి.సి, దేవాదుల, కల్వకుర్తి ఎత్తిపోతల, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఒక్కొక్క దానికి రూ.200/- కోట్లు కేటాయించారు, ఇవి పాత బకాయిలకు కూడా సరిపోవు.

2.00 మ. డా.కె. లక్ష్మణ్ :- నెట్టెంపాడు, కోయల్‌సాగర్, భీమ, కాంతాలపల్లి వంటి ప్రాజెక్టులకు 10 కోట్లు కేటాయించారు. చెరువుల మరమ్మత్తు కోసం 2000 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. కేంద్రప్రభుత్వం RRR కింద ప్రత్యేకమైన నిధులు మరమ్మత్తుల కోసం కేటాయించిన విషయం దృష్టిలో పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. గొలుసు చెరువుల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు నేను ప్రాథమిక విద్య గురించి మాట్లాడాను. దానికి చాలా స్పష్టంగా నిధులు కేటాయించాలి. చాలా తక్కువగా వున్నాయి. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ప్రధానంగా రెండు వున్నాయి. తెలంగాణా ఉద్యమంలో వీరు, చాలా కీలక పాత్ర వహించారు. ప్రొఫెసర్లు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు : - అధ్యక్షా, లక్ష్మణ్‌గారు ప్రొఫెసర్, వారు మంచి విద్యావేత్త. విద్య గురించి చాలా చక్కగా చెప్పుతున్నారు. వారు ఒక విషయాన్ని గమనించాలి. సలహా చేస్తున్నాను. విద్యకు సంబంధించి మన రాష్ట్రంలో జరిగినటువంటి, గత ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు మీకు తెలియనివి కావు. జీవితం అంతా కూడా ఎకడమిక్‌తో ముడిపడి వుంది. అనేక పరిణామాలు ఊరుగుతూ, జరుగుతూ, చాలా వరకు విద్య ప్రేరితం కావచ్చు. విద్య ప్రయివేటు చేతుల్లోకి వెళ్లి పోయింది. తీవ్రంగా వెళ్లి పోయింది. దాన్ని పనికట్టుకుని ప్రోత్సహించాయి. మీకు తెలియని విషయం కాదు. రకరకాలుగా పోయిందని లక్ష్మణ్ గారు వారి స్పీచ్‌లో చెప్పారు. మంచి టీచర్లు వుంటే, మేము ప్రయివేటు స్కూళ్లకు పోతామని అంటున్నారు. క్వాలిటి టీచర్లు వున్నా, అక్కడికే పోయే పరిస్థితి వుంది. నేషనలైజేషన్ చేద్దామంటే, అది ఒక ఇబ్బంది. టీచర్సు సంఘాలు న్నాయి. అక్కడ నాలుగు క్లాసులను కలిపి ఒక దాని కింద నడుపుతున్నారు. 100 శాతం కరెక్టు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా వున్న పరిస్థితిలో వారసత్వంగా లభించిన పరిస్థితిలో ఒక అవగాహన చేసుకుని ఉచిత నిర్బంధ విద్యను over night గా తేచ్చేది కాదు. ఆదరాబాదరగా చేస్తే, అది దుష్ఫలితాలను ఇచ్చే ఆస్కారం వుంది. ఉచిత విద్య ఎక్కడ నుంచి స్టార్టు కావాలి, ఒకటి తరగతి నుంచి మొదలు పెట్టాలా? 5 నుంచి స్టార్టు చేయాలా? విశ్వాసంలోకి తీసుకోవలసిన అవసరం వుంది. ఒక నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ అవకాశం వుంటే, శాసనసభ జరిగే టైమ్‌లో మీటింగు పెట్టడం జరుగుతుంది. ఎకడమిక్ విద్యావేత్తలు, అన్నిపార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి సమీక్షచేస్తాము. మంచి చెడ్డలు చర్చించడం జరుగుతుంది. ఒక రోజు కాదు. పర్‌ఫెక్టుగా చర్చ చేసి విద్య గురించి నిర్ణయం చేయడం, దానిని ప్రభుత్వం ఇంప్లిమెంటు చేస్తుందని హామి ఇస్తున్నాను.

డా.కె. లక్ష్మణ్ :- ప్రభుత్వ పాఠశాలలు విద్యను సాధించే అవకాశం వుంది. సూక్ష్మ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. ఒక స్కూలుకు నైట్‌వాచ్‌మెన్, స్వీపర్ లేకపోవడం వల్ల జరిగే అనర్థాలు చాలా వున్నాయి. వారు చెప్పినట్లుగా విద్య ప్రయివేటు సంస్థల చేతుల్లోకి పోయింది. విద్య చదువుకుందామనే పరిస్థితి నుంచి చదువు కొందామనే పరిస్థితికి వచ్చింది. కార్పొరేట్ స్కూళ్లు సాధించేది ఏమి లేదు. OMR sheets fill up చేయడం తప్ప ఏమి లేదు. Talented persons దేశంలో, రాష్ట్రంలో చాలా మంది IAS,IPS చదువుకున్న వారు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చారు. ఈరోజు విద్యా విధానం పెడదోవ పట్టింది. కార్పొరేట్ సెక్టారులోకి పోయింది. కబంధహస్తాల నుంచి విముక్తి చేయాలి. ఉస్మానియా విశ్వ విద్యాలయం చారిత్మాక యూనివర్సిటి. కాకతీయ యూనివర్సిటిని కూడా కాపాడుకోవాలి. గర్వంగా ఫీల్ అవుతున్నాను. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిగారు 170 కోట్లు కేటాయించారు. గతంలో బడ్జెట్ గ్రాంటు వుంది. ప్రక్క రాష్ట్రంలో బడ్జెటును రెట్టింపు చేశారు. తెలంగాణను సాధించుకోవడంలో వాటి పాత్ర ఘననీయంగా వుంది. ఉస్మానియ, కాకతీయ యూనివర్సిటిలకు కేవలం 170 కోట్లు పెట్టారు. డిమాండు 450 కోట్లు వుంది. లోటు బడ్జెట్‌తో నడుస్తున్నది. అది నడిచే పరిస్థితి లేదు. Vice Chancellor posts ఖాళీగా వున్నాయి. టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి. 130 కోట్లు అరియర్స్ వున్నాయి. ఇవన్ని ఆలోచన చేయండి? ఫాస్టు స్కీము ద్వారా వెంటనే ఆదుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో వైద్యానికి రూ.2280 కోట్లు కేటాయించారు. ఎన్నికల్లో, జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్‌కు అన్నారు. ఏరియా ఆసుపత్రుల్లో 42 కోట్లు స్కానింగ్ మెషిన్లు కొనడానికి సరిపోదు. రూ.100 కోట్లు, గాంధి ఆసుపత్రికి ఇచ్చారు. అర్బన్ హెల్తు సెంటర్సు గ్రామీణ ప్రాంతాలలో వుండే ఆరోగ్య కేంద్రాలకు చెందిన జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. రూరల్‌లో పని చేయడానికి సిద్ధంగా వున్నారు. పూర్తిస్థాయిలో రిక్రూట్‌మెంటు, చేసుకోవాలని కోరుతున్నాను. దీనిని ఆలోచించి చేయండి? ఒక ఉరుకు పంపించి రూరల్ సర్వీసు చేయించాలి. పుల్‌ఫ్లెడ్జుడుగా 1000 పోస్టులు వున్నాయి, అప్లికేషన్స్ పెట్టుకున్నారు. వారు పని చేయడానికి సిద్ధంగా వున్నారు. రిక్రూట్‌మెంటు

చేయాలి. బేషజాలకు పోకుండా డాక్టర్ల నమ్మోను నిరమింప చేయాలి. అర్బన్ హెల్తు సెంటర్సును నేను చూశాను. అక్కడికి పోతే, నా కాన్స్టిట్యుయెన్సిలో కరెంటు బిల్లు కట్టకపోతే, కట్ చేస్తున్నారు. 2 మాసాల నుంచి ఆసుపత్రిలో పని ఆగిపోయింది. జాప్యం కరెంటు బిల్లులు కట్టాలని, లక్ష రూపాయలు కట్టాలని కోరుతున్నారు.. అలాంటి పరిస్థితి వుంది. 43 అర్బన్ హెల్తు సెంటర్సు అన్నిట్లో ఇదే పరిస్థితి వుంది. చిన్న చిన్న విషయాల వల్ల మనకు వున్న ప్రతిష్టను కోల్పోతున్నాము. కరెంటు బిల్లులు కట్టని పరిస్థితి వుంది. హైదరాబాదులో గ్రంధాలయ సంస్థ వుంది. గ్రేటర్ హైదరాబాదు కమిషనరు , సోమేష్ కుమార్ చొరవ తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పిల్లలు చదువుకోవడానికి సిటి సెంట్రల్ లైబ్రరికి వస్తారు. వారు పుస్తకాలు కొనుక్కునే పరిస్థితి లేదు. వాటిపై దృష్టిసారించండి? విషజ్వరాలు వస్తున్నాయి. పూర్తిగా డాక్టర్సుని రిక్రూట్మెంటు చేయాలి. వైద్య రంగంపై దృష్టి పెట్టాలి. హైదరాబాదును విశ్వనగరంగా మార్చాలనే తాపత్రయం చాలా సందర్భాలలో చెప్పారు. హైదరాబాదు, అసెంబ్లి దగ్గర మోకాలు లోతు నీరు, రాజ్భవన్ దగ్గర మోకాలు లోతు నీరు వుంటుంది, ఇది హైదరాబాదు దుస్థితి గురించి వారు చెప్పారు. ITIR శాంక్షన్ అయింది. డ్రయినేజి, వాటర్, సీవరేజ్ ఫెసిలిటిస్ లేకుండా హైదరాబాదును కాపాడుకోలేని పరిస్థితి వుంది. ఈ విధంగా వుంటె, బేసిక్ ఎమినిటిస్ లేకుండా ఎలా కాపాడతారు? 5 సంవత్సరాల క్రితం MNS, సికిందరాబాదు, మారేడుపల్లి నుంచి పనులు మొదలు పెడితె, డ్రయినేజి పైపులు నిర్మాణం జరపకుండా కొన్ని కోట్లు ఖర్చు చేశారు. 20-33 చోట్ల రాక్ వచ్చిందని పని ఆపేశారు. ఆ నెపంతో లక్ష రూపాయలు అయ్యేది కోట్లు ఖర్చు చేస్తున్నారు. డ్రయినేజీ వ్యవస్థ కొరకు కోట్లు ఖర్చు చేస్తున్నారు. కాంట్రాక్టర్లకు మేలు చేయడానికి, దానిని పునరుద్దరించలేకపోతున్నాము. 40-50 లక్షలు ఖర్చు చేస్తే రాక్ను తీసివేయవచ్చును. 5-6 ఫీట్లు తో పైపు లైను సమకూర్చవచ్చు. చిన్న ప్రాబ్లమ్ వల్ల డ్రయినేజి పరిస్థితి అంత దారుణంగా వుంది. ఇప్పటివరకు 14 కోట్లు ఖర్చు చేశారు. చిన్న పనులు మిగిలి వున్నాయి. నేను విమర్శ కోసం చెప్పడం కాదు. మీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. 8 అసెంబ్లి కాన్స్టిట్యుయెన్సిలలో పోతున్నది. దీనిపై చర్యలు తీసుకోండి, స్పందించండి? గోదావరి జలాల తరలింపు, కృష్ణా 3వ ఫేజు, డ్రయినేజి వ్యవస్థ పథకం కు 1773 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించాగా అందులో కేవలం రూ.600 కోట్లు కేటాయించారు. అది సరిపోదు. మూడవ ఫేజును రెగ్యులర్గా మానిటర్ చేయకపోవడం వల్ల పూర్తి కావడం లేదు. తుది దశకు వచ్చేది. రు. 3375 కోట్ల అంచనాతో 2007లో ప్రారంభించిన గోదావరి జలాల తరలింపు పథకం ఇప్పటికికూడా జాప్యం జరుగుతున్నది. 600 రూపాయలు ప్రతిపాదిస్తే, 203 కోట్లు కేటాయించింది. గోదావరి జలాలు హైదరాబాదుకు వస్తే గాని శాశ్వత పరిష్కారం కాదు. 2003లో వాజ్పేయి ప్రభుత్వం ఎనౌన్సు చేసి, ప్రారంభించింది. MMTC, రెండవ ఫేజుపూర్తి కాలేదు. నామమాత్రంగా బడ్జెట్ కల్పించారు. HMDA,MMTC రెండూ ఇంప్రూవ్ చేసుకోవాలి. 30 కోట్లు మాత్రమే ఇచ్చారు.

శ్రీ పి. మహేందర్ రెడ్డి:- అధ్యక్షా, అజమయిషిలేక కాదు, మొత్తం ఫేజ్లను , రెండింటిని విజిట్ చేసి, వచ్చే డిసెంబరు లాస్టు వీక్ వరకు మంత్రివర్గం అక్కడికి పోతున్నది. మార్చిలో కాదని చెప్పి, డిసెంబరు వరకుఅయినా ఇవ్వాలని చెప్పి, ముఖ్యమంత్రిగారికి రిపోర్టు చేయడం జరిగింది. వ్యవసాయానికి 12 గంటలు డ్రా చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎండితో మాట్లాడారు. ఖచ్చితంగా మార్చి 30 లోపల వాటర్ హైదరాబాదుకు రావడం జరిగుతుంది.

శ్రీ డా.కె. లక్ష్మణ్:- హైదరాబాదుకు తలమానికమైనటు వంటిది, మెట్రోపొలిటన్ ఎలైనుమెంటులో వివిధ పనులు జరిగాయి. దానపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, త్వరగా పూర్తి అయ్యేలాగా దృష్టి పెట్టి చర్యలు తేసుకోవాలి. HMDA, ORR నగరంనుంచి 16 లింకు రోడ్లు 90 కిమి.వైడ్తో 290 పోడవుతో, పెట్టిన ప్రాంతీయ రింగు రోడ్లుకు నిధులు కేటాయింపు ఏమీ లేదు. 510 చెరువులు పునరుద్ధరణ కోసం , మిని ట్యాంకు బండ్లుగా తయారు చేయాలని కోరాను. వాటకి ఏమీ కేటాయించలేదు. హైదరాబాదులో చెరువులు ఆక్రమణకు గురి అవుతున్నాయి. అటువంటి చెరువుల ఆక్రమణలను తొలగించి కాపాడుకోవలసిన అవసరం వుంది. ఇందిరా పార్కును చెరువును చేస్తామన్నారు. నగరం నడిబొడ్డున వున్న ఇందిరాపార్కును చెరువుగా మార్చే ప్రయత్నం చేయకూడదు. NTR Stadium ను, కళాభవన్ను చేయడం జరిగింది. ఆరోజు చంద్రబాబు పెద్ద షాపింగు కాంప్లెక్సు కట్టుతామంటె మేము అడ్డుకున్నాము. అటువంటి ఆలోచన మానుకోవాలి. నగరంలో వున్న ఖాళీ మైదానాలను పార్కులుగా కట్టుకుని ఈ భూ కబ్జాల నుంచి విముక్తిచేయాలి. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కావస్తున్నది. స్థానిక సంస్థల విషయం ఆలోచించాలి. రాజ్యాంగం 73-74 కు విరుద్ధంగా వ్యవహరించ కూడదు. వరంగల్లు, ఖమ్మం, నగరపాలక సంస్థల ఎన్నికలకు జరగాల్సి వుంది. ఊరగలేదు. పాలక మండలియొక్క పదవికాలం ఈ డిసెంబరుతో పూర్తి అవుతోంది.

కొత్త డివిజన్లు ఏర్పాటు చేసి ఎన్నికలకు పోవాలి. అందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నగర పంచాయతీలకు కలిపి రూ.670 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది ఏమాత్రం సరిపోదు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి.

2.15 మ. 73 మరియు 74 రాజ్యాంగ సవరణలు కాపాడవలసిన అవసరం ఉంది. వాటర్‌గ్రిడ్ విషయంలో కూడా కేవలం రూ.2000వేల కోట్లు కేటాయించారు. దీని ప్రకారం చూస్తే వాటర్‌గ్రిడ్ పూర్తికావటానికి 2 దశబ్దాలు సమయం పడుతుంది. ఈ గొప్ప ఆలోచనకు కావాల్సిన 12వేల మెగావాట్ల విద్యుత్తును, అదే విధంగా 4 సంవత్సరాల కాలంలో 25వేల కోట్ల రూపాయలు కూడా అవసరం, వాటిని ఏవిధముగా సమకూరుస్తారో, పూర్తిచేస్తారో కూడా స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు నీటిపారుదల విషయంలో కూడా జూరాల, పాకాల, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులను ప్రారంభించాలని గుర్తుచేస్తున్నాను. అదేవిధముగా మిడ్‌మానేరు సంగతి కూడా ఇందులో ఖచ్చితంగా ప్రస్తావించాలి.

రెండవ విషయం మీరు సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రిగా మీరు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు సంక్షేమం చూడాలి. మా సభ్యుడు రామచంద్రారెడ్డి గారు ఈ అధికారుల లెక్కలపై నమ్మకం పెట్టుకోవడం మంచిది కాదని చెప్పారు. నాకు ఆశ్చర్యం కలుగుతుంది. మీరు బడ్జెట్‌లో బీసీలు 45శాతమని, ఈ సమగ్ర సర్వేలో 51శాతము అని చెప్పారు. మొత్తం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు కలిపితే 109శాతము వస్తుంది. ఇంత తప్పిదాలు జరిగితే .....

శ్రీ టి. హరీశ్ రావు: సమగ్ర సర్వేలో మీరు గమనించవలసిన విషయం ఏమిటంటే మైనారిటీలలో చాలా మంది బిసిలలో ఉంటారు. మీరు మైనారిటీలు కాకుండా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఓసిలను కలిపితే 99.99శాతము వస్తుంది. మైనార్టీలో ఉన్న ముస్లీం మైనారిటీలు ఓసీలలో వస్తారు, ముస్లిం మైనారిటీలలో ఉన్న దూదేకుల వారు బిసిలలో వస్తారు, క్రిస్టియన్‌లలో కొంతమంది ఎస్‌సిల్లో వస్తారు, చాలా మంది బిసిలలో వస్తారు. కాబట్టి మీరు ఆ నాలుగు కలిపికూడితే 99.99శాతము వస్తుంది. కాబట్టి గౌరవ సభ్యులు దానిని సరిచూసుకోవాలని కోరుతున్నాను.

డా. కె.లక్ష్మణ్: మనకు సరైన స్పష్టత లేకపోతే ఈరోజు 50శాతము ఉన్న బిసిల కోసం మీరు కేటాయించింది రూ.2000వేలకోట్లు, గతంలో ఇంతకంటే ఎక్కువగానే ఉంది. బిసి సబ్‌ప్లాన్ కోసం రూ.20,000 వేల కోట్లు కావాలని వారు ప్రతి మీటింగ్‌లలో అడిగితుంటే మీరు 2 వేల కోట్లు కేటాయించారు. బిసి కార్పోరేషన్‌లలో మార్జిన్ డబ్బు ఇస్తే తప్ప బ్యాంకులు లోను ఇవ్వడం లేదు. గతంలో ఎన్నికల ముందు చాలా ఫెడరేషన్‌లు వచ్చాయి, వాటిలోడబ్బులు లేవు చైర్‌లేదు, ఛైర్మెన్ లేదు, ఫ్యాన్ లేదు, ఫ్యాన్ లేదు, గొప్పకు మాత్రం ఫెడరేషన్. ఈ రోజు నేత, గీత, మత్స్య కార్మికులు, చాకలి, కుమ్మరి, కమ్మరి, నాయి, బోయ మొదలైనటువంటి చేతివృత్తుల మీద ఆధారపడ్డవారికి ఈ 2000వేల కోట్లు ఏ విధంగా సరిపోతాయి..

శ్రీ కె. చంద్రశేఖర రావు: లక్ష్మణ్ గారు, ఒక చిన్న రిక్వెస్ట్ మీరు చెప్పినట్లుగా ఈ బోర్డులు ఎందుకు చేశారో భగవంతునికే తెలుసు, పనిపాట లేక పేరుకే చేశారు. ఒకసారి ఆర్థికమంత్రిగారు చేతివృత్తుల వారిని చూస్తే బాదగా ఉంది, వీరికి బడ్జెట్ కేటాయిద్దామా అని అడిగారు. ఒక సారి అఖిలపక్షాన్ని పిలుద్దాం, వాట్ టు డూ విత్ దీస్ కార్పోరేషన్స్? చేతివృత్తుల వారి కోసం కూడా శాస్త్రీయంగా ఆలోచించ వలసిన అవసరం ఉన్నది. లక్ష్మణ్ గారు మీరు అనుమతిస్తే త్వరలోనే అఖిలపక్షం ఏర్పాటు చేస్తాం. ఉన్న స్టాటిస్టిక్స్ అన్ని కూడా మీ ముందు పెడుతాం, దాని ప్రకారం పద నిర్దేశం చేసుకుని ముందుకు వెళ్దాం. అప్పుడు మీ సూచనలను ఇవ్వండి. తరువాతి బడ్జెటు కూడా ఫిబ్రవరిలో పాస్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అప్పటి వరకు మనము అన్ని సమావేశాలు కంప్లీట్ అయితే ఒకస్టాండ్ క్లియర్ అవుతది. ఆ విధంగా ముందుకు పోతే తరువాత బడ్జెట్ రూపొందించుకోవచ్చు. అప్పుడు మీ విలువైన సలహాలు ఇవ్వండి.

డా.కె. లక్ష్మణ్: 50 శాతం జనాభాను విస్మరించి ఈ రోజు తెలంగాణా అభివృద్ధి, బంగారు తెలంగాణ అంటే ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు. మీరు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఎస్‌సి, ఎస్‌టి లను, షాది ముబారక్ క్రింది ముస్లింలను చేర్చారు. బీసీ లలో పేదవారు లేరా? వారు చేసిన పాపం ఏమిటి? అగ్రవర్ణాల్లో కూడ పేదవారు ఉన్నారు. ఈరోజులలో పురోహితులకు కూడా పౌరోహిత్యం దొరకకపోతే ఆకలితో అలమటించవలసిన పరిస్థితి ఉంది, ఈ విషయంపై పెద్ద మనసుతో ఆలోచించాలి, రాజకీయ కోణంతో కానీ, ఓట్లతో ముడి పెట్టి చూడటం మంచిది కాదు. బీసీలలో, ఈబీసీలలో కూడా పేదవారికి కూడా ఈ కళ్యాణ లక్ష్మి పథకంను అందించడానికి మంచి మనసుతో మీరు ముందుకు రాండి. ఎస్‌సి, ఎస్‌టి ల కోసం మీరు ప్రవేశ పెట్టిన పథకాన్ని అభినందిస్తున్నాను, మేము స్వాగతిస్తాం. ఇదొక వెల్‌కమ్ డెసిషన్. బీసీలలో, ఈబీసీలలో పేదవారు ఈరోజు పెళ్లిచేయలేక ఎన్నో

కుటుంబాలు ధ్వంసం అవుతున్నాయి. పేదవారు ఈరోజు పెళ్లి చేయాలంటే గుండెల మీద కుంపటిలాగ మారిందిని భావిస్తున్నారు. మనము ఇచ్చే రూ.51,000వేల రూపాయలు పెద్దమనసుతో ఇచ్చేందుకు ముందుకు రావాలి. ఎస్‌సి, ఎస్‌టిలకు సబ్ ప్లాన్ చట్టాలు చేశాము. వారికి సబ్‌ప్లాన్ అమలుచేసి వారి నిధులు, జనాభా నిష్పత్తి ఆధారంగా వారి సంక్షేమం కోసం ఖర్చు చేయవలసి ఉంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు, please conclude.

డా.కె. లక్ష్మణ్: మేడమ్ నేను వేరే విషయమేమీ మాట్లాడం లేదు, గౌరవ ముఖ్యమంత్రి గారు వినడానికి రెడీగా ఉన్నారు, హరీశ్ రావు గారు చాలా ఉత్సాహంగా సభనం 50రోజులు నడిపించుకుందాం, 100గంటలు నడిపిస్తాం అని చెబుతున్నారు..

మేడమ్ డిప్యూటి స్పీకర్: మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి.

శ్రీ టి. హరీశ్‌రావు: లక్ష్మణ్ గారూ మీరు మంచిని మంచని చెప్పండి, గత 10సంవత్సరాల్లో ఎప్పుడైన ఈ విధంగా డిబేట్ జరిగిందా? గవర్నమెంట్ స్టాండ్‌ను మీరు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

డా.కె. లక్ష్మణ్: మా రైట్స్‌ని కాపాడండి మేడం, we are prepared to discuss.

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు, మీకు కేటాయించిన ఒక గంట సమయం పూర్తయ్యింది.

డా.కె. లక్ష్మణ్: మేడమ్, మంచి విషయానికి టైమ్ లిమిటేమీ ఉండదు. SC,ST లకు సబ్‌ప్లాన్ అనుగుణంగా, జనాభ ప్రాతిపదికన వారి సంక్షేమానికి కావలిసిన నిధులు సమకూర్చాలి, వారి అభివృద్ధి కోసమే ఖర్చుచేయాలి. దళితులకు, గిరిజనులకు ఇవ్వవలిసిన 3ఎకరాల భూపంపిణీకి ఎంత డబ్బు ఖర్చు అయినా వెనుకాడకుండ కట్టుబడి ఉండి ఈ విషయంలో తెలంగాణ మిగతా వారికి ఒక ఉదాహరణగా ఉండాలి.

రెండో విషయం ముఖ్యంగా అంగన్ వాడి సేవలు, సమీకృత శిశు అభివృద్ధి సేవలు, మహిళ సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులు సరిపోవు, సగభాగం ఉన్న మహిళలకోసం మనం అధికంగా కేటాయించాలి. కేంద్రం నుంచి వచ్చే పథకాలు చాలా ఉన్నాయి వాటిని లింకప్ చేయండి. తెలంగాణాలోని అంగన్ వాడి వర్కర్లకు ఇప్పటికి రూ.4200 చెల్లిస్తున్నారు. అదేవిధంగా హెల్పర్లకు ఇచ్చే రూ.2200 చెల్లిస్తున్నారు. ఇది ఏ మాత్రం సబబు కాదు. అంగన్ వాడి కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్ వాడి మరియ పిల్లల సంరక్షక కేంద్రాలుగా మార్చాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మీరు ఆశ్చర్యపోయే విషయం ఏమనగా అంగన్‌వాడి కేంద్రాలకు 32వేల బిల్డింగ్‌లు ఉండగా అందులో ప్రక్కభవనాలు దాదాపు16శాతం మాత్రమే, మిగతా 84శాతం అద్దె బిల్డింగులలో ఉన్నాయి. 50శాతం అంగన్ వాడిలలో సరైన మురుగుదొడ్లు లేవు కావున పిల్లల సంరక్షణ ఏవిధంగా సాధ్యం అవుతుంది, సరైన పౌష్టికాహారం కూడా అందించలేక పోతున్నారు.

తెలంగాణాలోని అంగన్ వాడివర్కర్లకు రూ.4200 చెల్లిస్తున్నారు. అందులో కేంద్రం రూ.3000, రాష్ట్రం రూ.1200 చెల్లిస్తున్నది. అదేవిధంగా హెల్పర్లకు ఇచ్చే రూ.2200 ల్లో కేంద్రం రూ.1500, రాష్ట్రం రూ.700 చెల్లిస్తున్నది. అంగన్ వాడీవర్కర్లకు ఖచ్చితంగా రూ.15,000 అదే విధంగా హెల్పర్లకు10,000 ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచన చేయాలి. బాల్యం నుంచే పౌష్టికాహారం, నాణ్యమైన విద్య, ఆటపాటలు కల్పించాలంటే అంగన్‌వాడి కేంద్రాలు చాలా అవసరం. పౌష్టికాహారం కోసం శిశువుల కోసం రోజుకి 7రూపాయలు, గర్భిణి మహిళలకోసం 9రూపాయలు కేటాయిస్తున్నారు, ఇది ఏమాత్రం కూడా సరిపోదు, ఈ పారితోషకాన్ని పెంచాల్సిన అవసరం ఉన్నది.

ఈమధ్య కాలంలో మనకు కేంద్రప్రభుత్వం నుంచి సహకారం లేదు, మన పైన కేంద్రం వివక్ష చూపుతుంది అంటున్నారు. కానీ, మనకు కేంద్రం ద్వారానే గిరిజన విశ్వ విద్యాలయం, ఉద్యానవిశ్వవిద్యాలయం, ఫారెస్ట్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్, ఆల్ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం మొదలైనవి సమకురుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది మనకు రావలిసిన నిధులు, వనరులు కోసం సహృద్భావంతో వెళ్లి రాబట్టుకుందాం.

ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్‌ధన్ పథకం ద్వారా బ్యాంకింగ్ రంగానికి దూరమైన పేదలందరికి, జీరో బ్యాలెన్స్‌తో బ్యాంక్ ఖాతాను తెరవడం జరిగింది. వీరికి ఒక లక్ష రూపాయల జీవితభీమా, రూ.5వేల రుణం (ఓ.డి.) ఇచ్చేటటువంటిది, 30వేల వైద్య భీమ , రూపే కార్డు లభిస్తాయి. ఈ పథకాన్ని మన ప్రభుత్వం ఎందుకు టేకప్‌చేయడం లేదు,ఎందుకు ముందుకు తీసుకపోవడం లేదు. మన రాష్ట్రంలో చాలా మంది పేదవారున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాన్ని ముందుకు తీసుకుపోవాలి. దేశంలో ఈ రోజున 5నుంచి

6కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరవడం జరిగింది. ఈ రోజున ఏ పేద వర్గాలు అయితే బ్యాంకింగ్ వ్యవస్థకు దూరమయ్యాయోవారికి బ్యాంకుల ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఈ విధంగా ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని తీసుకోవాలి, రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకూడదు, ఇది కేంద్రప్రభుత్వ పథకం మనకెందుకు అనకుండా మంత్రులు దీనిని ముందుకు తీసువెళ్లాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా మరొక వినూత్నమైన పథకం స్వచ్ఛ భారత్ దీనిని ప్రదానమంత్రి ప్రారంభిస్తే అన్ని రాష్ట్రాల్లో ఒక ఉద్యమంలాగా కొనసాగుతుంటే సామాజిక బాధ్యతగా మన ప్రభుత్వం ఎందుకు టేకప్ చేయడం లేదు, మన ప్రభుత్వం, మంత్రులు, ముఖ్యమంత్రికూడ పాల్గొని దీనిని విజయవంతం చేయవలసిన అవసరం ఉంది, ఒక ఉద్యమంలాగా చేయాల్సిన అవసరం ఉంది. మన ఇంటిని, వంటిని మాత్రమే కాకుండా పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి, ఆ రకంగా ఒక రకమైన ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడాలి, ఆరోగ్యకరమైన తెలంగాణా రాష్ట్రం ఏర్పడాలి, అటువంటి ఈ కార్యక్రమానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా రాష్ట్రీయ సమైక్య దివాస్‌ను కేంద్రం ప్రకటించింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ దేశంలోని అన్ని రాజ్యాలను విలీనం చేసిన గొప్పవ్యక్తి, వారి జయంతిన రాష్ట్రీయ సమైక్యదివాస్‌ను ఏర్పాటు చేస్తే మన ప్రభుత్వం కూడా పాల్గొని ఉంటే బాగుండేది, మంత్రులు కానీ, ఎవ్వరూ కానీ, ఇది కేంద్రంకు సంబందించిన పథకం అని భావించడం మంచిది కాదు. ఇలాంటి వైరుధ్యాలతో, వైషమ్యాలతో మనము ముందుకు పోలేము, కేంద్ర, రాష్ట్రాలు ఒకరికొకరు సహకరించుకోవాలి. ఈరోజు రైతు ఏదైతే ఆశించాడో, మనకు అన్నం పెట్టిన రైతులకు సున్నం పెట్టకుండా దయచేసి పెద్దమనసుతో చూడాలని ఆర్థికమంత్రి గారిని కోరుకుంటున్నాను. ఆర్థిక మంత్రి గారు చెపట్టిన మన ఊరు -మన ప్రణాళిక అన్నారు. కానీ, బడ్జెట్ చూస్తే మన పార్టీ మన ప్రణాళికలాగా ఉంది. మీ పార్టీ -మీ ప్రణాళికలాగా ఉంది.

(అంతరాయం)

సరే ఇప్పుడు ఇబ్బందులు ఉంటే సరిచేసుకోవాలి, కానీ ఇంట్లో ఎలుకలు దూరితే ఇల్లు తలుగాబెట్టినట్లుగా ఉండకూడదు.మనసుంటే మార్గాలు ఉన్నాయి. దయచేసి మనం ఎక్కడ ఖర్చు పెడితే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందో ఆలోచించాలి, ఆ విధంగా కాకుండా మీరు5 మాసాల తరువాత ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినారు. కాని ప్రజలు ఆశించినంతగా లేదు, ప్రజలు హర్షిస్తే మంచిది, ఈ రోజు ఏం జరుగుతుందో చూస్తున్నాము. ప్రజలు వీధుల్లోకి వచ్చి పోరాటాలు చేస్తున్నారు. మీరు తీసుకునే నిర్ణయాలను ప్రజలు హర్షించేలా ఉండాలీ. కానీ, వాటిపై కోర్టులకు పోయే విధంగా ఉండకూడదు. మీ నిర్ణయాలు అనేకసార్లు కోర్టులు తప్పుపట్టేలాగా ఉన్నాయి. Survey is not mandatory, Survey is optional అన్నారు. There is no question of nativity. మన పనితీరు బండిముందుకు గుర్రం వెనుకకు అనే విధముగా ఉండకూడదు. మీ నిర్ణయాలను కోర్టులు 5సార్లు తప్పుపట్టడం జరిగింది. అది ఎంసెట్ కౌన్సిలింగ్ విషయంలో కానివ్వండి, సమగ్ర సర్వే విషయంలో, నేటివిటిలోకానివ్వండి కోర్టులు తప్పుపట్టేలా ఉన్నాయి. ఇవ్వన్ని జరుగుతున్నాయి కావున మీరు పార్టీ పటిష్టం, నిర్మాణం కోసం పెట్టే సమయాన్ని పాలన మీద పెట్టండి. పట్టు సాధించండి, పాలనకు అధిక సమయం కేటాయించండి.

**2.30 మ.** ప్రజలు మీకు స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు. ఇప్పుడు మీకు వలసలు అవసరమా? బడ్జెట్ చూస్తే ఏమనిపిస్తుందంటే .......

(అంతరాయం)

ఏ పార్టీ పేరు మీద ఎన్నిక అయ్యారో ఆ పార్టీలోనే ఉండాలి. కాని ఒక పార్టీ ద్వారా గెలిచి వేరే పార్టీకివెళ్లడం ఏమి సాంప్రదాయం? మనం ప్రజాస్వామ్యయుతంగా పని చేస్తున్నాము. బడ్జెట్ అంతా చూస్తే ఎలా ఉందంటే మన లీడర్ వ్రాసిస్తే రీడర్ చదివినట్టుగా ఉంది. ఇందులో ప్రజల ప్రమేయం మంత్రుల ప్రమేయం ఉన్నట్టుగా కనిపించడం లేదు.

శ్రీ టి. హరీష్ రావు: విమర్శించడం కోసం విమర్శించడం మంచిది కాదు. పేదలకు నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇవ్వడం ఇష్టం లేదా? నాలుగు కేజీల బియ్యం సరిపోవడం లేదంటే ఆరు కేజీల బియ్యం ఇచ్చి వారికి రెండు పూటల అన్నం పెట్టడం మంచిది కాదా? కాకతీయుల కాలంలో త్రవ్విన చెరువులకు మహర్దశ తేవాలనుకోవడం మంచిది కాదా? ప్రజలకు మంచి జరగాలని మేము చూస్తుంటే మేము చేయలేదని, ప్రజల భాగస్వామ్యం లేదనే రీతిలో మాట్లాడడం మంచిది కాదు. మీరు ఒక ప్రొఫెసర్‌గా, మేధావిగా ఈ విధంగా మాట్లాడడం మీకు తగదని మనవి చేస్తున్నాను.

డా.కె. లక్ష్మణ్: పెన్షన్స్ కోరుకుంటున్నాము. కేంద్రప్రభుత్వం రూ.800 కోట్లు కంట్రిబ్యూటరీ ఫండ్ ఇస్తుంది. కేంద్ర మానవతా దృక్పథంతో మీరు చేసే కార్యక్రమాలకు ఇతోధికంగా సహాయం

చేస్తుంది. బడ్జెట్‌ను చూసి చదవడం కాకుండా ఆయన ప్రమేయం కూడా ఉండాలని కోరుతున్నాను. మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయి, చేతలు చూస్తే గడప దాటడం లేదు. కరెంటు కోతల విషయంలో, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో, పెన్షన్స్‌లో , గిరిజనులకు చేసే భూ పంపిణీలో , కాలేజీ సీట్లలో, అమరుల ఆత్మహత్యలలో కోతలు పెడుతున్నారు. ఈ కోతలకు కోత పెట్టకపోతే త్వరలో ప్రభుత్వానికి వాత పెట్టడం ఖాయమని చెబుతున్నాను. మీరు వేసే తప్పటడుగు దిద్దుకోకపోతే చాలా ఇబ్బంది పడతారు. సరైన దిశలో పోవడానికి ప్రజలను ప్రజాస్వామ్యయుతంగా పాలించే పరిస్థితిలో నిర్మాణం చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఈశ్వర్ (ధర్మపురి): బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు చాలా ఆనందపడుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. అమరవీరుల త్యాగం, ఉద్యమనేత కెసిఆర్‌గారి పట్టుదల కార్యదీక్ష, వ్యూహరచన ప్రజలందరిని సంఘటితం చేసింది. ఆయన ఉద్యమంలో అనుసరించిన ఎత్తుగడలు, వ్యూహాలు, పుష్కరకాలంగా పడిన తపన ఎట్టకేలకు విజయం సాధించింది. 60 సంవత్సరాల బానిసత్వం నుండి తెలంగాణా ప్రజలు విముక్తిని పొందారు. స్వేచ్ఛ కోసం స్వతంత్రం కోసం తపించిన తెలంగాణా బిడ్డలు ఎట్టకేలకు తమ ఆశయాన్ని సాధించుకున్నారు. తమ ఆశయం గమ్యాన్ని ప్రజలు ముద్దాడారు. 60 సంవత్సరాల కల నేరవేరిందనే భావంతో ఉన్నారు.

తెలుగుభాష అనే పాల సముద్రంలో పుట్టిన హాలాహలం సమైక్య ఆంధ్రప్రదేశ్. హాలాహలంను అంతం చేస్తేనే అమృతం వస్తుందని గుర్తించాడు ఆ శంకరుడు. సమైక్య ఆంధ్రప్రదేశ్ అనే గరళాన్ని అంతం చేస్తేనే తెలంగాణా అనే అమృతం వెలువడుతుందని గుర్తించాడు ఈ చంద్రశేఖరుడు. అమరణ దీక్షను పూని సమైక్యాంధ్రమనే గరళాన్ని మింగి తెలంగాణా రాష్ట్రం అనే అమృతాన్ని సాధించాడు. ఆత్మగౌరవం, స్వయం పాలనను కోరుతూ, కెసిఆర్‌గారి నేతృత్వంలోని టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. ప్రజల ఆశయాలు లక్ష్యాలు నెరవేర్చాలన్నదే కెసిఆర్‌గారి ప్రధాన లక్ష్యం. ప్రజల యొక్క కోటి ఆశలను నెరవేర్చే బాధ్యత ఉద్యమ పార్టీగా మాపై ఉంది. అభివృద్ధి బ్రతుకు దెరువులపై కలలు కన్న తెలంగాణా ప్రజలకు సుదీర్ఘకాల పోరాటం అనంతరం సాధించిన విజయ భూమిని చూస్తే గుండె చెరువు అయింది.

ఏ రంగంలో చూసినా పొక్కిలి లేచిన భూమే కనిపించింది. వలసవాదుల చేతుల్లో రెండు శతాబ్దాల కాలంలో సైతం జరగనంత విధ్వంసం, దోపిడి, సమైక్య పాలనలో జరిగింది. పొక్కిళ్లు పడ్డ వాకిళ్లలో తిరిగి అందమైన ముగ్గులు వెలిసేలా ఎడారిని తలపించేలా ఉన్న చెరువుల్లో జలకళ సంతరించుకునేలా పాడుపడ్డ సేద్యాన్ని తిరిగి సిరులు కురిపించే సేద్యంలా మార్చేందుకు మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మరో ప్రస్థానం ప్రారంభమైంది. 60 సంవత్సరాల సమైక్యాంధ్ర పాలకులు చేసిన తప్పిదాలు, జరిపిన దోపిడి, సృష్టించిన విధ్వంసం కేవలం 6 నెలల కాలంలో సరిచేసే అంశం . వలస పాలకులు చేసిన విధ్వంసాన్ని సరిదిద్దే ప్రయత్నం స్వరాష్ట్రంలో ఈ బడ్జెట్ తొలి అడుగు. ఎన్ని వేల మైళ్ల ప్రయాణం అయినా తొలి అడుగుతోనే ప్రారంభమైనట్టు, స్వర్ణ తెలంగాణా సాధన ప్రయాణం పది నెలల ఈ బడ్జెట్‌తో ప్రారంభమైంది. దీన్ని లక్ష్యంగా పెట్టుకునే ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్‌గారు అట్టడుగు వర్గాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్‌ను రూపొందించారు. తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత మొట్టమొదటగా గొప్ప ప్రయత్నం జరుగుతుంది. ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు తెలంగాణా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 60 సంవత్సరాలుగా తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలను సవరించుకోవడం కోసం చేసిన ప్రయత్నంలో భాగమే ఈ బడ్జెట్.

బడ్జెట్‌పై పెద్దలు జానారెడ్డిగారు, లక్ష్మణ్‌గారు మాట్లాడారు. వారు మంచి సలహాలు, సూచనలు చేస్తారని ఆశ పడ్డాము. కాని ఆరు నెలల పసిగుడ్డులాంటి ప్రభుత్వం పైన వారు మాట్లాడుతున్న తీరు చూస్తే చాలా ఆశ్చర్యం వేసింది. ప్రతిపక్ష పార్టీలు సలహాలు సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉంది. వాటిని స్వీకరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. విమర్శలు చేయాలి కాబట్టి విమర్శలు చేస్తున్నట్టుగా కనపడుతుంది. ఒక గొప్ప ప్రయత్నం చేద్దామని చేసే ప్రయత్నం తప్పు కాదు. మేము చాలా గొప్పగా బంగారు తెలంగాణా నిర్మాణం చేద్దామనే ప్రయత్నం చేస్తున్నాము. దానికి మీ సలహాలు స్వీకరించే ప్రయత్నం చేస్తాము. అంతే కాకుండా వెంటనే విమర్శలు చేయడం చాలా బాధాకరము.

తెలంగాణాకోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన అమరుల త్యాగాలు మరువలేనివి. అమరుల త్యాగాలను స్మరించి, ఆపై మరిచిపోయే తత్వం తెలంగాణా ప్రభుత్వానికి లేదు. తెలంగాణా కోసం అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. కెసిఆర్‌గారి నాయకత్వంలో అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పాము. వారి కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. 459 అమర వీరుల కుటుంబాలకు పది లక్షల రూపాయల చొప్పున ఆర్థిక

సాయం అందించి వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తుంది మా ప్రభుత్వం . దీని పైన కూడా విమర్శలు చేస్తున్నారు. అమరుల కుటుంబాలు 459 మంది మాత్రమే ఉన్నారా అని అంటున్నారు. ఇది ప్రయత్నం మాత్రమే. ప్రభుత్వం సేకరించిన లెక్కల ప్రకారం 459 మంది మాత్రమే. కాని వారి కోసం పెట్టిన బడ్జెట్ రూ.100 కోట్లు. అంటే పూర్తిగా రూ.46 కోట్లు కూడా పూర్తి అవడం లేదు. వారి కోసం డబ్బులు కేటాయించాము. అమరువీరుల గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు. మీరు మాట్లాడితే వారి ఆత్మలు ఘోషిస్తాయి. అమరుల ఆత్మార్పణకు కారణమే వాళ్లు. అమరులు రాసిన మరణ వాంగ్మూలాలే అందుకు సజీవ సాక్ష్యం .

కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తెలంగాణా ప్రజల ప్రాధాన్యతలను గుర్తించి వారి అభిరుచుల మేరకే బడ్జెట్‌ను రూపకల్పన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే మన ఊరు ప్రణాళిక అన్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మన తెలంగాణా ప్రజల ప్రాధాన్యతలను గుర్తించి మండలంలో జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల అవసరాల మేరకు ప్రజల కోరికల మేరకు ఒక గొప్ప ప్రయత్నం చేసింది. గతంలో అధికారులు హైదరాబాదులోని ఏసి గదుల్లో కూర్చుని రూపొందించే ప్రణాళికల వ్యవస్థకు తెలంగాణా ప్రభుత్వం స్వస్థి పలికింది. గతంలో ఇచ్చిన వాటికి ప్రజల నుండి వచ్చిన డిమాండ్సుకు పూర్తిగా వ్యత్యాసం ఉంది. ప్రభుత్వం చిత్తుశుద్ధితో ప్రజల అవసరరాలను గుర్తించి ఆ ప్రాంత అవసరాలు తీర్చే విధంగా ఒక ప్రణాళిక ద్వారా గొప్ప ప్రయత్నం చేయడం జరిగంది ఈ కార్యక్రమం ద్వారా వినతుల ద్వారా స్వల్పకాలిక ప్రభుత్వం ముందుకు పోవడానికి చేసిన ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు.

2.45 మ. దీనిపైన విమర్శలు చేయడం మంచిది కాదు. సమగ్ర సర్వే అధ్యక్షా. అయిన వారికి ఆకుల్లో.... కాని వారికి కంచాల్లోఅన్న సమైఖ్యాంధ్ర పాలకుల విధానం ఆరు దశాబ్దాల పాటు, తెలంగాణను ముంచిన విషయం తెలిసిందే. అయిన వారికి అప్పనంగా సొమ్ములు కట్టబెట్టేందుకు పనికి ఆహారం, ఆదర్శ రైతుల వ్యవస్థలను సృష్టించారు. అనర్హులకు బియ్యం కార్డులు, కారుల్లో తిరిగే వారికి వృద్దాప్య పింఛన్లు కట్టబెట్టి, ప్రజల సొమ్మును కరగనాకిన విషయం మన కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. నిజమైన అర్హులందరికి లబ్ది చేకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం ప్రభుత్వం, ఆగస్టు 19న రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేను, ఒక్క రోజులోనే పూర్తి చేసింది. తెలంగాణ ప్రజల సంపూర్ణ సహకారంతో, సమగ్ర సర్వే సంపూర్ణ ఫలితాలను ఇచ్చింది. అర్హుల గుర్తింపు, అనర్హుల తొలగింపులో, ఈ సర్వే ఒక కొలమానంగా ఉపయోగపడనుంది.

ఇక విద్యుత్ అధ్యక్షా. విద్యుత్ ఉత్పత్తిపై మా ప్రభుత్వం చిత్తశుద్దితో ఉంది. ఐదేళ్ల కాలంలో విద్యుత్ మిగులు రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు మా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇరవైవేల మెగావాట్ల విద్యుత్‌తో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో వెయ్యి మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకున్నాం. జెన్‌కో ఆధ్వర్యంలో ఆరువేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం బిహెచ్ఇఎల్‌తో ఒప్పందం పూర్తి అయింది. సోలార్ విద్యుత్ ద్వారా పంపుసెట్ల నిర్వహణ కోసం 200 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు చేసాము. ఎన్టీపీసీ ద్వారా రామగుండంలో 4వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సమైఖ్య పాలనలో జరిగిన తప్పిదాలను తుడిచివేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది. అయినా ప్రతిపక్షాలు, ప్రభుత్వాన్ని అకారణంగా విమర్శల పాలు చేస్తున్నారు. "తల్లి రత్న గర్భ ... కొడుకులు మాత్రం బిచ్చగాళ్లు" అనే సామెత విన్నారా, ఆ సామెత లెక్కనే ఉంది మన పరిస్థితి. తెలంగాణ భూగర్భంలో నిండా బొగ్గులే, అయినా ఇక్కడ కరెంటు ఉత్పత్తి మాత్రం జరుగదు. తట్టెడు బొగ్గు లేని ఆంధ్రాలో మాత్రం అన్ని ఉత్పత్తి ఫ్యాక్టరీలే. అరవై ఏళ్ల ఆంధ్రప్రదేశ్‌లో మనము మూట గట్టుకున్న దౌర్భాగ్యం ఇది. రాష్ట్ర విభజన చట్టంలోనే తెలంగాణకు 53.89 శాతం విద్యుత్ ఇవ్వాలని పేర్కొన్నా, దాన్ని తుంగలో తొక్కి కరెంటు మనకు రాకుండా సీమాంధ్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది. తెలంగాణ రైతుల కోసం కొట్లాడాల్సిన మన వాళ్లు సీమాంధ్ర నాయకుల మాటలకు వత్తాసు పలుకుతూ, తెలంగాణ చిమ్మచీకట్లలో కూరుకుపోవాలని చూస్తున్నారు. సింహాద్రి, ఆర్‌టిపిపి, విటిపిపిల పేరుతో మన బొగ్గు, మన నీళ్లతో వాళ్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటున్నారు. మనకు దక్కాల్సిన వాటా మాత్రం సీమాంధ్రులే తరలించుకుపోతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం )

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, నిన్న దాదాపు సుదీర్ఘ చర్చ జరిగిన తరువాత తెలంగాణ శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. తెలంగాణకు నష్టం చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరి ఉందని, మనకు రావలసిన విద్యుత్‌ను చోరీ చేస్తుందన్న నేపథ్యంలో, స్పష్టంగా, ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించుకున్నాము. ఈశ్వర్ గారు చెబుతుంది కొత్తదేమి కాదు.

నిన్న అందరూ తీర్మానానికి సహకరించారు, ఆమోదించారు. ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించిందని ఈశ్వర్ గారు ప్రస్తావించారు తప్ప మరొకటి కాదు. మన తెలుగుదేశం పార్టీ సభ్యులను చూస్తుంటే విచిత్రంగా ఉంది. చట్టం ప్రకారం మన శాసనసభకు ఒక ఆంగ్లో ఇండియన్‌ని నామినేట్ చేసుకుంటాం. వీరి పరిస్థితి చూస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వీరిని, ఎంఎల్ఏలుగా నామినేట్ చేసి ఇక్కడకి పంపినట్లు కనబడుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారు. తెలంగాణ ప్రజల గురించి వీరికి పట్టడంలేదు. ఆంధ్రప్రదేశ్ నామినేటెడ్ ఎంఎల్ఏలుగా ఇక్కడ కూర్చోడం మంచి పద్ధతి కాదు.

శ్రీ కె. ఈశ్వర్ : పిపిఏలను రద్దు చేయడం సరైనది కాదని పేర్కొన్న ఈఆర్‌సి ఛైర్మన్ భాస్కరన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలగించింది నిజం కాదా. ఈయన స్థానంలో రిటైర్డ్ జడ్జి భవాని ప్రసాద్‌ను నియమిస్తే, మీకు ఇది కనిపించడం లేదా. పిపిఏల రద్దును, కేంద్ర ప్రభుత్వం నియమించిన నీరజా కమిటీ సైతం తప్పుపట్టింది. తాను వేసిన కమిటీ నివేదిక ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఈ విషయంలో తెలంగాణ బిజెపి నాయకులు ప్రశ్నించడం లేదు. అడిగేందుకు చంద్రబాబునాయుడు, వెంకయ్యనాయుడుల బంధం మీకు అడ్డు వస్తుందా? ఉమ్మడి రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విండ్ ఎనర్జీలో తెలంగాణకు వాటా లేదా? ఈ విషయాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు. హిందుజా విద్యుత్‌లో తెలంగాణ వాటాపై ఎందుకు నోరు మెదపరు. సీలేరు నుండి 280 మెగావాట్లు రావాల్సి ఉన్నా, దానిపై స్పందన లేదు. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తిపై టిడిపి నాయకులు కాకిగోల చేస్తున్నారు. మా వాటా మేము వాడుకోవడం నేరమా? రైతులు పంపుసెట్లపై ఆధారపడి తెలంగాణలో సేద్యం చేసుకుంటున్నారన్న సోయి మీకు ఆనాడే ఉంటే విద్యుత్ ప్రాజెక్టులు తరలిపోయేవి కావు. శంకరపల్లి, నేదునూర్ గ్యాస్ కేటాయింపులు ఇంత వరకూ జరగకపోవడానికి కారణం మీ అసమర్థత కాదా? కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా జైపాల్‌రెడ్డి పనిచేసినా, మనకు కేటాయింపులు జరగలేదంటే అది కేవలం తెలంగాణ కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యమని చెప్పక తప్పదు. విద్యుత్‌పై టిడిపి విమర్శలు చూస్తే, దొంగే - దొంగ, దొంగ అన్నట్లుగా ఉంది. 2000 సంవత్సరంలో చంద్రబాబు రాష్ట్రంలో విచ్చలవిడిగా విద్యుత్ టారిఫ్‌ను పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టిన విషయాన్ని మరిచిపోతే ఎలా. 2000, ఆగస్టు 28న బషీర్‌బాగ్ చౌరస్తాలో విద్యుత్ బిల్లుల పెంపును నిరసిస్తూ, ఉద్యమించిన ప్రజలను పిట్టలను కాల్చినట్టు కాల్చిచంపిన విషయాన్ని తెలంగాణ ప్రజలు అప్పుడే మరిచిపోరు. సీలేరు ప్రాజెక్టును కాజేసేందుకు చంద్రబాబు కుట్రపూరితంగా ఏడు మండలాలను కలుపుకుంటే బీజేపి నాయకులు, ఇక్కడి టీడిపి నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఇప్పుడు సీలేరు నుండి ఒక్క యూనిట్ విద్యుత్ రావడం లేదు. ఈ విషయంలో టిడిపి, బిజెపి నాయకుల వైఖరి స్పష్టం చేయాలి.

అధ్యక్షా, వ్యవసాయం మీరు దండగ అన్నారు. మేము పండుగ అంటున్నాం. సమైక్య పాలనలో పూడుకు పోయిన చెరువులను పునరుద్ధరించడానికి రూ.2 వేల కోట్లను కేటాయించింది. మన ఊరు మన చెరువు పేరుతో చెరువుల పూడికలు తీసి భూగర్భ జలాలు పెంచడంతో పాటు, మత్స్య పరిశ్రమను సైతం ప్రోత్సహించాలన్న సంకల్పం మాది. తెలంగాణ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు, సాంస్కృతిక అంశాలకు కేంద్ర బిందువులు చెరువులు. చెరువుల ప్రాధాన్యతను గుర్తించి, 11 వ శతాబ్ధంలోనే కాకతీయులు వందలాది గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. 1950 వరకు 265 టిఎంసిల నీటి సామర్థ్యం కలిగిన చెరువులు తెలంగాణలో ఉండగా, 68 శాతం సాగు వాటికిందే జరిగేవి. సేద్యంతో పాటు, మత్స్య, రజక, ముదిరాజ్ తదితర కులస్తుల జీవనోపాధి చెరువుల నుండే పొందేవారు. తలాబోంకి షెహర్ అని పేరున్న హైదరాబాద్‌లో 1948 లో 128 చెరువులు ఉంటే, ప్రస్తుతం కేవలం 24 చెరువులు మాత్రమే ఉన్నాయనంటే చెరువుల విధ్వంసం ఏ స్థాయిలో జరిగిందో చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలోని 45 వేల చెరువులను బతికించి, 265 టీఎంసిల నీటిని రైతుల సాగుకోసం అందుబాటులోకి తేవాలని సంకల్పించింది. తెలంగాణ ప్రభుత్వం చెరువులను పునరుద్ధరించి, తిరిగి పూర్వ వైభవాన్ని సాధించాలనుకుంటుంది. అందుకే ఈ ఏడాది 9 వేల చెరువుల మరమ్మతుల కోసం బడ్జెట్‌లో 2 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. చెరువులను అభివృద్ధి చేయడంతో విద్యుత్ డిమాండ్ తగ్గిపోతుంది. రైతులకు భరోసా ఇవ్వడం లేదని విమర్శిస్తున్నారు. గత టీడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు భరోసా ఇవ్వకపోగా వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టివేశాయి. దీని ఫలితమే రైతుల ఆత్మహత్యలు. 2010 నుండి 2014 వరకు ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టపోయిన రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదు. మేము అధికారంలోకి రాగానే 480.43 కోట్ల రూపాయలను విడుదల చేసి నేరుగా రైతుల ఖాతాలోకి జమ చేసిన విషయాన్ని సభ్యులు గుర్తించాలి.

3.00 ఎర్రజొన్నలకు సంబంధించిన బకాయిలు అడిగిన
ని. రైతులపై అప్పటి ప్రభుత్వాలు లాఠీచార్జీ చేయించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రిగారు రూ.11.50 కోట్ల బకాయిలను చెల్లించడం జరిగింది. ఎన్నికల సందర్భంగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన మాటకు కట్టుబడి, రిజర్వు బ్యాంకు అంగీకరించనప్పటికీ, విడతల వారీగా రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో మొదటి విడతగా 25 శాతం అంటే రూ.4,250 కోట్లు విడుదల చేయడమే కాకుండా ఆయా రైతులకు తిరిగి రుణాలను అందజేయడం జరిగింది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు, ధరల స్థిరీకరణ కోసం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌గా రూ.400 కేటాయించింది. సూక్ష్మ సేద్యానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. డ్రిప్ ఇరిగేషన్ చేసే రైతుల్లో ఎస్సీలకు పూర్తి సబ్సిడీతో, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీపై, మిగిలిన రైతులందరికీ 80 శాతం సబ్సిడీపై పరికరాలను అందజేస్తున్నది.

ప్రభుత్వం ఉద్యానవన పంటల కోసం రూ.250 కోట్లు కేటాయించింది. అలాగే పాడి పరిశ్రమల అభివృద్ధికి రూ.16.3 కోట్లు కేటాయించడమే కాకుండా రైతులను ఆదుకునేందుకు లీటరు పాలకు నాలుగు రూపాయల చొప్పున అదనంగా చెల్లించేందుకు నిర్ణయించింది.

అదే రకంగా కోళ్ల పరిశ్రమను సైతం వ్యవసాయాధారిత పరిశ్రమగా గుర్తిస్తూ రూ.20 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించింది. విత్తనోత్పత్తి కేంద్రాల ఏర్పాటు, గిడ్డంగుల నిర్మాణం కోసం రూ.50 కోట్లు కేటాయించింది. రైతు ఆత్మహత్యల గురించి ప్రతిపక్షాలు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి. కాంగ్రెస్, టిడిపి హయాంలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం నిజం కాదా అని అడుగుతున్నాను.

చంద్రబాబునాయుడు గారి హయాంలో 1996 నుండి 2004 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో 18 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. పంటలకు మద్దతు ధర లభించడం లేదని చెబుతున్న టిడిపి నాయకులు, చంద్రబాబునాయుడు గారి తొమ్మిదేళ్ల పాలన కాలంనాటి మద్దతు ధరను గుర్తుకు తెచ్చుకోవాలి. 1996 నుండి 2004 వరకు వరికి మద్దతు ధర కేవలం రూ.360 మాత్రమే. 1999-2000 మధ్య రూ.490 మద్దతు ధర చెల్లించిన చంద్రబాబునాయుడు, 2004లో రూ.560 మద్దతు ధరను చెల్లించారనే విషయాన్ని మరచిపోయి టిడిపి నాయకులు మాట్లాడుతున్నారు.

ప్రజలకు వైద్యం అందించడం తన ముఖ్య కర్తవ్యంగా మా ప్రభుత్వం భావిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాదులో వైద్యం ఉచిత అంశంగా ఉండేది. నిజాం కాలంలోనే అత్యాధునిక ఆస్పత్రుల నిర్మాణం చేపట్టి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడ్డాయి. వైద్యం ఉచితంగా పొందడం ప్రతి భారతీయుడి ప్రాథమిక హక్కుగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో రూ.2282.80 కోట్లు కేటాయించింది. అంతే కాకుండా, హైదరాబాదులోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు వందేసి కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. సుల్తాన్‌బజార్, పేట్ల బురుజు ప్రసూతి ఆస్పత్రుల ఆధునీకరణకు యాభై కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. నీలోఫర్ ఆస్పత్రికి ముప్పై కోట్ల రూపాయలు, కింగ్ కోటి ఆస్పత్రికి ఇరవై అయిదు కోట్ల రూపాయలు ప్రతిపాదించింది. అంతే కాకుండా, జిల్లా కేంద్రాలలో ఉన్న ఏరియా ఆస్పత్రులను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చర్యలు చేపడుతున్నది. దీనికిగాను 42 ఆస్పత్రులకు రూ.42 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే, కంటి, ఛాతి, మానసిక, చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రుల అభివృద్ధి కోసం రూ.40 కోట్లు కేటాయించడం జరిగింది. మెడికల్ కాలేజీల భవనాల కోసం రూ.152 కోట్లు కేటాయించడం జరిగింది. అంతే కాకుండా వరంగల్‌లో హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించడం హర్షదాయకం.

గత ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ ఆస్పత్రులు ధ్వంసమయ్యాయి. ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రులు మాత్రమే బాగుపడ్డాయి. కనీస వసతులు కల్పించకపోవడంతో, ప్రభుత్వ ఆసుపత్రులపై "నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు" అన్న సినీ గేయాన్ని అక్షర సత్యం చేశారు. ఇప్పటికీ హైదరాబాద్ నగరంలో నిజాం కాలం నాడు నిర్మించిన ఉస్మానియా, నిమ్స్, నిలోఫర్, ఎర్రగడ్డ, ఇఎన్‌టి ఆస్పత్రులు మాత్రమే ఉచిత వైద్యాన్ని అందించడం గమనార్హం. గాంధీ ఆస్పత్రి మినహా, 60 సంవత్సరాల పాలనలో రాజధానిలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించకపోవడం వైద్యంపై గత పాలకులకు ఉన్న శ్రద్ధను తెలియజేస్తున్నది.

అదే విధంగా దళిత సంక్షేమానికి సంబంధించి దళితులు గొప్పగా అభివృద్ధి చెందాలని వారి కోసం చక్కటి కార్యక్రమాలు అమలు చేసిన దాఖలాలు గతంలో లేవు. ఇప్పటికి కూడా సమాజంలో పేదలు ఎవరంటే దళితులని చెప్పవచ్చును. గతంలో సబ్‌ప్లాన్ నిధులను కేవలం బడ్జెట్‌లో కేటాయించడం ఆ తరువాత ఇతర కార్యక్రమాలకు దారి మళ్లించేవారు. కానీ మా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్.సిలను కచ్చితంగా అభివృద్ధి చేయాలని, వారిని ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గత పాలకులు చెసిన తప్పులకు చరమగీతం పాడనుంది. దామాషా ప్రకారం ఎస్.సిలకు రూ.7579.45 కోట్లు కేటాయించడం జరిగింది.

ముఖ్యమంత్రి గారు చాలా గొప్పగా చేపట్టిన దళిత కుటుంబానికి మూడెకరాల సాగు భూమిని పంపిణీ చేయాలన్న వారి నిర్ణయం ప్రపంచ పాలనా వ్యవస్థలోనే గర్వించదగింది. ఆగస్టు, 15న నిరుపేద దళిత కుటుంబాలకు భూమి పంపిణీ చేసే పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇదొక నిరంతర ప్రక్రియ. భూమి అందుబాటులోకి ఎలా వస్తే, అలా భూ పంపిణీని కొనసాగించడం జరుగుతుంది. ఈ పథకం నిర్వహణ కోసం రూ.50 వేల కోట్లు కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించడాన్ని ఒక దళిత ఎమ్మెల్యేగా స్వాగతిస్తున్నాను, హర్షిస్తున్నాను. అంతే కాకుండా కేవలం పది నెలల బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.1000 కోట్లు కేటాయించడం సంతోషదాయకం.

గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం మొదటి నుండి చిత్తశుద్ధితోనే ముందుకు వెడుతున్నది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనుల సంక్షేమం కోసం ఐటిడిఏ తంహా పథకానికి రూపకల్పన చేసింది. కొమరం భీమ్ అమరుడైన జోడేఘాట్‌లో స్మారక నిర్మాణం, గిరిజన మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయించడం గిరిజనులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఒక మచ్చుతునక అని చెప్పక తప్పదు. గిరిజన విద్యా సంస్థల కోసం రూ.245.92 కోట్లు కేటాయించడంతోబాటు సంక్షేమానికి రూ.4559 కోట్లు ప్రతిపాదించడం ప్రతి గిరిజనుడిలో ఆత్మవిశ్వాసాన్ని, భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచుతుందనడంలో సందేహం లేదు.

మైనారిటీ సంక్షేమానికి టిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి కూడా కట్టుబడి ఉన్నది. రాష్ట్రంలో ఉన్న 11 శాతం మైనారిటీలు గతంలో తెలంగాణ ప్రాంతంలో గొప్పగా బతికి, నవాబులుగా పిలిపించుకున్న మైనారిటీలు సమైఖ్య రాష్ట్రంలో గరీబులుగా మారిపోయారు. కేవలం ఓటు బ్యాంకుగానే మైనారిటీలను గత ప్రభుత్వాలు పరిగణించాయి. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలలో 24 శాతంగా ఉన్న మైనారిటీలు నేడు కేవలం 2 శాతం లోపుగా ఉండటం గమనార్హం. దుకాణ్, మకాన్ పేరిట ప్రభుత్వాలు మైనారిటీలను మోసం చేశారే తప్ప వారి ప్రయోజనాల కోసం చేసింది మాత్రం శూన్యం. గతంలో మైనారిటీల కోసం రూ.100 కోట్లు కేటాయించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నా, రూ.1,30,000 కోట్ల బడ్జెట్‌లో అది కేవలం ఒక్క శాతం అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం పది నెలల బడ్జెట్‌లో రూ. ఒక వెయ్యి 30 కోట్లు కేటాయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నది.

గృహ నిర్మాణానికి సంబంధించి తెలంగాణ ఉద్యమ సమయం నుండి టిఆర్ఎస్ నేత కేసీఆర్ గారు చెబుతున్న అంశం ఒక్కటే. ప్రతి వ్యక్తి ఆత్మ గౌరవంతో జీవించాలి. అరవై సంవత్సరాల పాలనలో వేలాది ఇండ్లు నిర్మించామని చెప్పుకోవడమే తప్ప ఒక గది ఇండ్ల లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించేలా చేశాయా అన్న అంశాన్ని మాత్రం పాలకులు విస్మరించారు. అవినీతి నిలయాలుగా అందినకాడికి దండుకునే మార్గాలుగా గృహ నిర్మాణ పథకాలను మార్చివేశారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ప్రజలు సంతోషంగా, ఆత్మగౌరవంతో బతికేందుకు ఎన్నికల ముందు నుండి చెప్పిన విధంగా రెండు పడక గదులు, హాల్, వంటగది, మరుగుదొడ్డి సౌకర్యాలతో ఇంటిని నిర్మించేందుకు సంకల్పించింది. రూ.3,50,000 వ్యయంతో నిర్మించబోయే గృహాల కోసం ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించడం నిజంగా బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపే పథకం అని చెప్పక తప్పదు.

కళ్యాణ లక్ష్మికి సంబంధించి ఆకాశంలో సగం .......అన్నింటా సగం అంటూ మహిళల గురించి పేర్కొనడమే తప్ప ఏనాడూ మహిళా సంక్షేమానికి గత ప్రభుత్వాలు కృషిచేసిన దాఖలాలు లేవు. ఆడపిల్ల పుడితేనే భారంగా చూసే రోజులు, ఆడపిల్లలు పుడితేనే గుండెలపై కుంపటిగా భావించే రోజులివి. నల్గొండ, ఆదిలాబాద్ లాంటి జిల్లాలలో ఆడపిల్లలను అమ్ముకుంటున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆడపిల్లలను పెంచి పెద్ద చేయడం ఒక ఎత్తు అయితే, వారికి వివాహం చేయడం మరో ఎత్తుగా భావించే రోజులివి. స్త్రీ, పురుష నిష్పత్తులు రోజు రోజుకు తగ్గిపోతున్నాయి. ఒకప్పుడు

1000-964గా ఉన్న గణాంకాలు ప్రస్తుతం 1000-820గా మారింది. ఇదే నిష్పత్తి కొనసాగితే సమాజంలో అరాచకం తలెత్తే ప్రమాదమున్నది. అందుకే తెలంగాణ ప్రభుత్వం అమ్మాయిలను ఆదుకునేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కళ్యాణలక్ష్మి పథకానికి అంకురార్పణ చేశారు. ఆడపిల్లలకు వివాహం చేయలేని తల్లిదండ్రులకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వమే తల్లిదండ్రులుగా బాధ్యత మోసే విషయం దేశ చరిత్రలో ఒక్క టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కనుంది. ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ, సిక్కు వర్గాలకు ఇట్టి పథకం వర్తించనుంది. వివాహం చేసే అమ్మాయిల పేరిట రూ.51,000 అందించనుంది. ఎస్.సిల కోసం రూ.150 కోట్లు, ఎస్.టిల కోసం రూ.80 కోట్లు, మైనారిటీల షాదీముబారక్ పేరిట రూ.100 కోట్లు కేటాయించడం సంతోషకరం.

ఆసరా పథకానికి సంబంధించి వృద్ధులకు పెద్ద కొడుకుగా, వితంతువులకు సోదరుడిగా, వికలాంగులకు ఊతకర్రగా మారేందుకు ప్రభుత్వం ఆసరాగా ఉండనుంది. నిత్యావసర వస్తువుల ధరలను విహరించేలా చేసిన ప్రభుత్వాలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ముష్టిరెండు వందల రూపాయలను గత ప్రభుత్వం పింఛనుగా ఇచ్చేది. ప్రజా సంక్షేమం పట్టే ఏ ప్రభుత్వాలు, ప్రజలను ఇంత హీనంగా చూడదు. తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, గీత, బీడీ కార్మిక సంక్షేమం కోసం ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టడంతోబాటు దానిని అమలులోకి తెచ్చింది. వికలాంగులకు నెలకు రూ.1500 వితంతువులు, వృద్ధులు, చేనేత, గీత, బీడీ కార్మికులకు నెలకు రూ.1000 చొప్పున అర్హులందరికీ అందించనుంది.

3.15 మ. గతంలో వితంతువులు, వృద్ధులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడి కార్మికులుకు రూ. 200 వున్న దానిని వెయ్యి చేయడం చాలా గొప్ప విషయం. దీనికోసం 1315.79 కోట్లు, వితంతువులకు, 367.75 కోట్లు వికలాంగులకు కేటాయించడం జరిగింది. ఇది తెలంగాణ ప్రభుత్వం యొక్క ఔదార్యానికి నిదర్శనం అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. రహదారుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం చాలా గొప్పగా ఆలోచన చేయడం జరిగింది. గత సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో రహదారులను కూడా నిర్లక్ష్యం చేయబడ్డాయి. 60 సంవత్సరాల పాలనలో రోడ్ల విషయంలో తెలంగాణ ప్రాంతం వివక్షకు గురైంది. తెలంగాణ ప్రభుత్వం హైవేలు, ప్రధాన రహదారులు, పంచాయతిరాజ్‌శాఖ పరిధిలో రోడ్లు అన్ని కూడా అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నది. రెండేళ్లలో వీటి అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి, అందులో భాగంగా 4000 కోట్లు బడ్జెట్‌ను ప్రతిపాదించడం జరిగింది. మండల కేంద్రం, జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్లు, అన్ని కూడా గొప్పగా అభివృద్ధి చేసుకునే ప్రయత్నం జరుగుతున్నది. RTC ని బలోపేతం చేయడానికి 250 కోట్లు విడుదల చేయడం శుభపరిణామము. రూ.150 కోట్లతో వెయ్యి బస్సులను కొనుగోలు చేసి పల్లె పల్లెకు ప్రగతి రథాలను నడపాలని సిద్ధం అయింది. RTC చరిత్రలో లాభం ఎరుగని ఎర్ర బస్సులు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి మాసం లోనే 7 కోట్ల లాభాన్ని ఆర్జించడం జరిగింది. ఆర్‌టిసి లాభాల బాటలో పయనిస్తున్నదని అనడానికి ఇదే నిదర్శనం. వాటర్ గ్రిడ్ ప్రోగ్రామ్ చాలా గొప్పది. అటువంటి దానిని ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగింది. ఇప్పటికి 60 సంవత్సరాలు అయినా, స్వతంత్ర భారతదేశంలో గ్రామలలో కనీసం తాగడానికి మంచినీరు లేనటువంటి పరిస్థితిలో నుంచి కాపాడడానికి రక్షణ మంచి నీరు అందించాలి అనే గొప్ప ప్రయత్నంలో భాగంగా ఈ వాటర్ గ్రిడ్‌ను ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగింది. కనీసం మంచినీటి వ్యవస్థ లేకపోవడం వల్ల అటవీ ప్రాంతం అయిన అదిలాబాదులో వేలాది మంది అంటు వ్యాధులతో చనిపోతున్న పరిస్థితి వుంది. నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధి వుంది. కృష్ణానది దగ్గరగానే వున్నా కూడా మంచి నీరు లేనటువంటి పరిస్థితి వుంది. అనేక గ్రామాలలో ఫ్లోరోసిస్ వ్యాధి భారిన పడి లక్షలాధి మంది ఇబ్బంధి పడుతున్న విషయం గునించి ముఖ్యమంత్రిగారు ఈ గొప్ప కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దీనికి 25 కోట్లు అంచనా అయినప్పటికి మొదటి దఫా కింద 2000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అన్ని రంగాలలో ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆలోచన చేయడం జరుగుతున్నది. బడ్జెట్ అంటె, ప్రభుత్వం వేసే చిట్టా పద్దులు లెక్క కాదు. తెలంగాణా ప్రభుత్వానికి బడ్జెటు ఒక రాజ్యాంగం లాంటిది. పేదల సంక్షేమం కోసం స్వర్ణ తెలంగాణ సాధన కోసం అహర్నిషలు కృషిచేస్తున్నది. ఆత్మత్యాగాలు నుంచి, విద్యుత్తు నుంచి, దళితులు, గిరిజనుల సంక్షేమం వరకు మరియు ఉద్యోగుల సంక్షేమం వరకు అన్ని అంశాలను పొందుపరచిన బడ్జెట్ ఇది. కేసీఆర్ నాయకత్వం అమరవీరుల త్యాగాల పునాదుల పై ఏర్పడిన తెలంగాణ అభివృద్ధికి ఉతం లాంటిది. ఈ బడ్జెట్ స్వర్ణ తెలంగాణ కు తొలి అడుగు అని భావిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- అధ్యక్షా, తెలంగాణ తొలి బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్‌గారు ప్రవేశపెట్టారు. నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇది తొలి బడ్జెట్. ఎన్నికల ప్రణాళిక మేరకు ప్రజల ఆశలకు అనుగుణంగా వుంటుందని సిపిఎం పార్టీగా భావించాము. గత 15-20 ఏళ్లుగా పరిపాలించినటువంటి పాలకులకు భిన్నంగా నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ వుంటుందని భావించాము. గతంలో వారి విధానాలు నచ్చకపోవడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఉద్యమానికి నాయకత్వం వహించిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. కాని, గతంలో వారి విధానాలు నచ్చక వారిని తోసి, కాదని, వీరికి అధికారం అప్పచెప్పిన నేపథ్యంలో తెచ్చుకున్న బడ్జెట్ చాలా మంచిగా వుంటుందని తెలంగాణ ప్రజలు భావించారు. ఆకాంక్షలకు అనుగుణంగా వుంటుందని అనుకున్నారు. కాని, బడ్జెట్‌లో రైతాంగానికి, కార్మికులకు, ఉద్యోగులకు, పది జిల్లాలకు సంబంధించినటువంటి సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా వుంటుందని అనుకున్నారు. అందులో అంకెలుగాని, అంచనాలు గాని సరిగా లేవని మేము స్పష్టంగా సిపిఎం పార్టీగా భావిస్తున్నాము. స్పష్టమైన ప్రణాళిక వస్తుందని భావిస్తున్నాము. నిరాశాజనకంగా ఈ బడ్జెట్ వుంది. ఈ బడ్జెట్‌లో లక్ష 634 కోట్లు వున్నాయి. సామాజికంగా ఉన్నటువంటి ఎస్‌టి,ఎసి, బిసి, మైనారిటిల ఆర్థిక అభివృద్ధికి ఉపయెగుపడే పద్ధతిలో సక్రమంగా లేదు. ఎస్‌సిలు, 15 శాతం, గిరిజనులు 9.34 శాతం, బిసిలు 45 శాతం వున్నారు. వీరందరికి వున్నటువంటి, బడ్జెట్‌లో చూస్తే ఎస్‌సిలకు సంబంధించి , గిరిజనులకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి, నిధులు అలొకేషన్ చాలా తక్కువగా వుంది. ఎస్‌సి, ఎస్‌టిలకు సబ్ ప్లాను 2007 ఉద్యమ కాలంలో పోరాడాము. ఇప్పుడు అధికారంలో వున్న శాసనసభసభ్యుడు ఈటల రాజేందర్, హరీష్‌రావు, మేము 2004-2009 వరకు ఎస్‌టి సబ్‌ప్లా వుండాలని పోరాడాము. అణగారిన దళితులకు, గిరిజనులకు ఆర్థిక సమానత్వం కావాలని కోరాము. ఆనాడు ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాను కావాలని కోరాము. ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే, పూర్తిగా గైడ్‌లైన్సు రూపొందించాలి. ఎమెండుమెంటు చేయాలి. SC,ST SUB PLAN కు కేటాయించిన నిధులు ఇతర మార్గాలకు తరలించారు.. ORR, Park లకు వాటిని మళ్లించారు. సిపిఐ పార్టీగా నేను స్పష్టంగా అడుగుతున్నాను. దానికి అనుగుణంగా కొత్త ప్రభుత్వం లెక్కలు పెంచి వుంటే, ఉపయోగపడేది. ఎస్‌సిలకు భూమి పంపిణీ చేస్తామన్నారు. మేము , సిపిఎం పార్టీగా పేదవారికి భూమి లేనివారికి పంపిణీ చేయాలని మొదటి నుంచి పోరాటాలు చేశాము. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ఎకరాల ల్యాండు దళితులకు ఇస్తామన్నారు. ఒక్క సెంటు భూమి లేనివారు వారి రెక్కల కష్టం మీద జీవనం సాగిస్తున్నారు.

(అంతరాయం)

ఆగస్టు 15న కొన్ని కొన్ని జిల్లాలలో, మండలాలో ఇచ్చారు. వారికి భూమి పంపిణీ చేయాలంటె 9 లక్షలు కోట్లు కావాలి. 3 లక్షల ఎస్‌సిల కుంటుంబాలు వున్నాయి. దాదాపు లక్ష కోట్ల రూపాయలు కావాలి. భూమి పంపిణీ సక్రమంగా జరగాలి. ఎస్‌సిలకు, గిరిజనులతోపాటు భూ పంపిణీ కార్యక్రమం జరగాలంటె, ప్రభుత్వ భూములు, భూస్వాముల భూములు, పెత్తందార్ల భూములు వున్నాయి. ఇలా అయితే 30 సంవత్సరాలు పడుతుంది. 5 సంవత్సరాలలో ఎక్కడెక్కడ భూములు వున్నాయో వాటిని తీయాలి. 2004లో ప్రభుత్వం మీద ఆనాడు పోరాడడం జరిగింది. అటవీ చట్టాన్ని తేవడం జరిగింది. ఇది అటక ఎక్కింది. పోడు వ్యవసాయం చేసేవారిమీద నిర్బంధ కాండ ను ఫారెస్టు డిపార్టుమెంటు వారు కొనసాగిస్తున్నారు. వారిపై కేసులు పెడుతున్నారు. వ్యవసాయ పనిముట్లను ధ్వంసం చేస్తున్నారు . 12 లక్షల లక్షల కుటుంబాలకు 3 ఎకరాల భూమిని గిరిజనులకు పంచాలి. ఆ ప్రభుత్వం గాని ఈ ప్రభుత్వం గాని, కేవలం ఉమ్మడి రాష్ట్రంలో మూడు ఎకరాలు మాత్రమే ఇచ్చారు. 12 లక్షల కుటుంబాలకు వ్యవసాయ యోగ్యమైన భూములు ఇవ్వాలి. ఫారెస్టు డిపార్టుమెంటు పెట్టిన కేసులను ఎత్తి వేయాలి. నిర్బంధాలను ఆపాలని కోరుచున్నాను. వారికి పట్టాలు ఇవ్వాలి. పాఠశాల విద్య చాలా ఇబ్బంధిగా వుంది. పాఠశాల భవనాలు పూర్తి కాలేదు. గిరిజన పాఠశాలలో అనేక చోట్ల ఇబ్బందులు పడే పరిస్థితి వుంది. ఆడపిల్లలు వున్న చోట వారికి మరుగు దొడ్లు , కాంపౌండు వాల్ లేదు. కనీసం రక్షణ లేని పరిస్థితి వుంది. వాటిని నిర్మించాల్సిన అవసరం వుంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి స్కూల్స్ అన్నిటికి నిధులు పెంచాల్సి వుంది. ఎక్కువ నిధులు కేటాయించాలి. హైస్కూల్స్ , కాలేజీలు అస్తవ్యస్థంగా వున్నాయి. మరుగు దొడ్లు లేవు. వందల మంది పిల్లలు వున్న భద్రాచలంలో మరుగు దొడ్లు లేవు. అటువంటి వాటిపై నిధులు వెచ్చించాలి. సాగునీటి వనరులు, ఈరోజు నల్లగొండ జిల్లాలో, ఖమ్మం జిల్లాలో ఇతర జిల్లాల్లో సాగునీటివనరులు గురించి భడ్జెట్ ఎలొకేషన్స్ లేవు. నా నియోజకవర్గంలో కృష్ణాపురం, మోడగుంట, దుమ్ముగూడెం ప్రాజెక్టు వుంది. ఎత్తిపోతల పథకాలు వున్నాయి. నోడల్ ఏజెన్సీ ద్వారా నోచుకునే పరిస్థితిలేదు. ITDA గురించి ఒక చిన్న ఉదాహరణ చెప్పుతాను.

3.30 మ. నోడల్ఏజెన్సీ పేరుతో చెరువులు మంజూరు అయి ఈ రోజు ఆగినాయి. నా నియోజక వర్గంలో వెదురు అనే గ్రామంలో ITDA **"టిఎస్‌పి " సబ్ ప్లాన్‌లో** మంజూరైన రూ.5కోట్ల విలువైన ప్రాజెక్టు ఆగిపోయింది. ఛీఫ్ ఇంజనీర్‌లను, అధికారులు అడగగా గత ప్రభుత్వంలో మంజూరు అయ్యిందని, ఆగిపోయిందని చెప్పడం జరిగింది. ఇరిగేషన్‌కు ఇంతటి ప్రాధాన్యం ఇస్తున్న సందర్భంలో అయినా ఈ ప్రాజెక్టుకు **"టిఎస్‌పి " లో** ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. ఈ ప్రాజెక్ట్ ద్వారా 700-800 ఎకరాలు భూమి సాగవుతుంది. నోరులేని గిరిజన ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులకు **"టిఎస్‌పి " లో, ఇరిగేషన్‌కి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.**

గోదావరి పరివాహక ప్రాంతం దుమ్ముగూడెం వద్ద ఉన్న టేల్ పాండ్ ప్రాజెక్ట్ రద్దు కావాలి. ఈ విషయమై మా జిల్లా ఎమ్మెల్యేల అందరం సమావేశమై నిన్ననే ముఖ్యమంత్రి కలవాలని చర్చించాం. ఈ ప్రాజెక్ట్‌రైతాంగానికి శాపంగా, నష్టదాయకంగా మారింది కావున దానిని రద్దు చేయమని కోరుతున్నాను. ఈ రోజు వ్యవసాయానికి, ఇరిగేషన్‌కు ప్రాధాన్యతను అంటున్నారు, అదేవిధంగా 45వేల చెరువులలో మొదటి దశలో 9వేల చెరువులను కుంటలను బాగుచేయాలని అంటున్నారు. వీటన్నింటిలో ఎటువంటి అవినీతి లేకుండా పనులు జరిపించాలని కోరుతున్నాను. మరొక విషయం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన విషయం. ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ గారు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ అన్నారు, మొన్న మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కాదు కాంట్రాక్ట్ అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయండి, ఈ రోజు రూ.3వేలు, రూ.4వేలు, రూ.5వేల జీతంతో 6సంవత్సరములుగా, 10సంవత్సరములుగా ఉద్యోగాలు చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. వారికి ఎటువంటి భద్రత లేక అభద్రత భావంతో ఉన్నారు.

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 4.5లక్షల మంది ఉన్నారు, వారిని ఈ సందర్భంగానైనా పర్మినెంట్ చేయలని కోరుతున్నాను. ఆసరా పింఛన్ పథకాన్ని మేము స్వాగతిస్తున్నాము. దుమ్ముగూడెంలోని ఎలమంచి గ్రామంలోని 65సంవత్సరముల వయస్సు గల వృద్ధురాలుకి గత 5సంవత్సరములుగా ఫించన్ వస్తుంది, కానీ భూమి 9ఎకరాల3సెంట్లు ఉన్నదనే కారణంతో ఫించన్‌ను ఇవ్వలేదు. కానీ ఆ విషయమై ఎమ్మార్వో గారిని అడగాగా ఆ మెట్టభూమి పై వచ్చే ఆదాయం సంవత్సరానికి ఒక ఎకరంపై రూ.1500లకు కూడా మించదని, అందులో ఎటువంటి పంటలు కూడా పండవని చెప్పడం జరిగింది. తెల్లరేషన్ కార్డు అర్హతకు ప్రభుత్వం ఇచ్చిన ఆదాయ పరిమితి రూ.1.50లక్షలు. గ్రామాల్లో గిరిజనులకు, బీద ప్రజలకు కూడా ఈ విధంగా పెన్షన్స్ రాకుండా జరుగుతున్నందున మీరు ఆ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. ఆసరా పథకంలో అర్హులైన వారినికూడా అనర్హులుగా తొలిగించడం మంచిది కాదు. గ్రామాల్లో 30-40 మంది అర్హులుండగా మీరు చేసిన సర్వేల, లెక్కల్లో5-15 మందిని అనర్హులుగా తొలగిస్తున్నారు. ఇదేవిధంగా నా నియోజకవర్గం ఎన్ లక్ష్మీపురం అనే గ్రామంలో నర్సమ్మ పేరు గల వృద్ధురాలి ఫించన్‌ను తొలగించడం జరిగింది..

శ్రీ కె. తారక రామారావు: గౌరవసభ్యులు రాజయ్య గారు పెన్షన్లకు సంబంధించిన రెండు విషయాలు చెప్పారు. తెలంగాణా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మొన్న 8వ తేదీన ఆసరా పథకం ప్రారంభించడం జరిగింది. గతంలో వృద్ధాప్య, వితంతు ఫించన్లు, మొత్తం కలిపి సుమారు 29లక్షల 11వేలు మాత్రమే. ఈ సారి మా గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.200 పింఛన్‌ని 5రెట్లు పెంచి రూ.1000గాను, మరియు 500లను 3రెట్లు పెంచి రూ.1500 గా చేసినప్పటికి ఏ ఒక్క అర్హుడు, అర్హురాలు ఫించన్ మిస్ కాకుడని జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రాజయ్య గారు చెప్పిన స్పెసిఫిక్ ఉందంతంలో తప్పకుండా సానుకూలంగా స్పందిస్తాం.

మీ ద్వారా గౌరవసభ్యులకు, ప్రజలకు చెప్పేదేమనగా ఆసరా విషయంలో ఈ నెలాఖరు వరకు ఒకపూర్తి స్థాయి కవరేజి వస్తుంది. దాదాపు 44లక్షల మంది పెన్షన్లకు ధరఖాస్తులు చేయడం జరిగింది. ప్రభుత్వం తీసుకొన్న ప్రాతిపదికల ప్రకారం ఒడపోత కార్యక్రమం చేయడం జరుగింది. గత సంవత్సరం 29లక్షల 11వేల మందికి ఫించన్స్ రావడం జరిగింది. ఈ సారి కూడా దాదాపుగా అంతే మొత్తం సంఖ్య రావచ్చు. ఎవరినో తొలిగించడానికో, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా తప్పించుకోడానికో చేయడం లేదు. అదేవిధంగా మా అధికారులు మదింపు మొత్తం చేసిన తరువాత ఆ నివేదికలను మా ముఖ్యమంత్రి గారి ముందు పెట్టాం, గతంలో ఫించన్ల వలన రూ.737కోట్లు ప్రభుత్వం మీద భారం పడేది, మరీ ఈ సారీ రూ.4వేలకోట్లు ఖర్చు అవుతున్నది, కావున ఏవైన ప్రాతిపదికలు పెట్టి పేదల్లో కడుపేదలైన వారికే ఇద్దామా? కొంత మందిని కుదించిదామా? అని మా అధికారులు అడగడం

జరిగింది. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు మనది పేదల ప్రభుత్వం, పేదల పక్షపాతి ప్రభుత్వం. పేదలకు సహాయం చేసే విషయంలో కోతలు విధించడం సబబు కాదు, రూ.4వేల కోట్లైనా ఇంకా కొంచం ఎక్కువైనప్పటికి కూడా ఖచ్చితంగా ప్రతి ఒక్క అర్హుడికి, అర్హురాలికి పింఛన్ అందించి తీరుతుంది ఈ ప్రభుత్వం అని చెప్పడం జరిగింది.

గౌరవసభ్యులు రాజయ్య చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, వారు చెప్పిన విధంగా గా ఎక్కడైన మిస్ అయితే మాత్రం వారిని తప్పకుండా కవర్ చేస్తాం. రెండవ విషయం ఈ నెలాఖరు వరకు కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ శనివారం సభ ఉన్నప్పటికి కూడా గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రి గారిని ప్రత్యేకంగా అడిగి, గౌరవ స్పీకర్ గారి అనుమతి కోరి గౌరవ శాసనసభ్యులందరూ కూడా వారి వారి నియోజకవర్గాల్లో పింఛన్ పంపిణీలలో పాల్గొని ప్రజలలో వస్తున్న ఈ ఆందోళనను తొలగించాలని కోరుతున్నాను, మనం ఎంత గట్టిగా కృషిచేస్తే అంత తొందరగా వారి ఆందోళనను ఛేదించిన వాళ్లం అవుతాము, ఈ నెలాఖరు వరకు మొత్తం పంపిణి సక్రమంగా ముగిసిపోతుంది. మీరు చెప్పినట్లుగా ప్రభుత్వం ఎవరిని కూడా తొలగించే ప్రయత్నం చేయడం లేదు. అదేవిధంగా అర్హులైన ఏ ఒక్కరికి మిస్ కాకుండా, చివరి అర్హుడికి, అర్హురాలికి పింఛన్ ఇచ్చే ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను. ఈ నెలాఖరు వరకు మొత్తం పంపిణి కూడా సక్రమంగా జరుగుతుంది.

ఈ కార్యక్రమం ముగిసిన తరువాత కూడా ఎవరైన పొరపాటున మిస్ అయితే , ఇంత పెద్ద కార్యక్రమంలో చిన్న చిన్న పొరపాట్లు జరగడం సహజం, అలాంటివి ఏవైనా జరిగితే మేము ఏ ఆర్నెల్లకో, సంవత్సరానికో ఏదో కార్యక్రమం పెట్టి వారిని తీసుకునేది కాకుండా నిరంతరం జరిగే కార్యక్రమం. పింఛన్‌లో ఎవరైన మిస్ అయితే వెనువెంటనే గుర్తించడానికి అవసరమయితే ఫ్లయింగ్‌స్క్వాడ్‌ను కూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ నెలలో ఎవరైన మిస్ అయితే వారు వచ్చే నెలలో కూడా వారిని తీసుకోనే విషయంలో మేము వెనుకాడమని చెబుతున్నాము, ఈ విషయంలో గౌరవ సభ్యులందరి సహకారం కూడా కావాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః గౌరవ సభ్యులు అజయ్ కుమార్ గారు కూర్చోండి, క్లారిఫికేషన్ ఏమైనా ఉంటే రేపు రిప్లైలో మాట్లడవచ్చు. గౌరవ సభ్యులు రాజయ్య గారు మీరు మాట్లాడండి. మీకైమైనా అభ్యంతరాలుంటే మీ సభ్యుల మాట్లాడినప్పుడు వారి ద్వారా తెలియజేయండి. ఇది బడ్జెట్ మీద డిస్కషన్ కాదు.

(అంతరాయం)

శ్రీ ఎస్.రాజయ్యః గౌరవ మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు. 1999కు పూర్వం ఉన్న ప్రభుత్వం పింఛన్ రూ.70 ఇచ్చేది. కొత్త ఫించన్ రావాలంటే ఎవరైనా చనిపోతే మాత్రమే వారిస్థానంలో కొత్త పెన్షన్‌లు ఇచ్చేది. గతంలో ఉన్న ప్రభుత్వం రూ.200 పింఛన్ ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు ఫించన్ రూ.1000 మరియు వికలాంగులకు రూ.1500 ఇస్తున్నందుకు చాలా సంతోషం. "ఐకేపీ "లో పనిచేసే ఉద్యోగులకు 2012-13 లో ఉన్నటువంటి ప్రభుత్వం నెలకు రూ.2వేలు గౌరవ వేతనం ఇవ్వడానికి ఒప్పందం చేసింది. కానీ గత 16-18నెలలుగా వీరికి వేతనాలు రావడం లేదు. "ఐకేపీ "లో పనిచేసే 25వేల మంది ఉద్యోగులు రోడ్లమీదకు వచ్చి తమ వేతనాలు పెంచాలని, ఆనాడు చేసిన ఒప్పందం ఒక ఒప్పందం ప్రకారం రూ.5000 ఇవ్వాలని, ఇచ్చేటువంటి రూ.2000 ఇవ్వాలని ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేస్తున్నారు. మంత్రిగారు ఈ విషయంలో రెస్పాండ్ కావాలని కోరుకుంటున్నాను.

రెండవ విషయం హెల్త్ వర్కర్స్‌కి సంబంధించిన విషయం . ఏజెన్సీ ప్రాంతంల్లో వందల, వేల మంది హెల్త్ వర్కర్స్ డాక్టర్ల కంటే అధికంగా ప్రజలకు ఏ జబ్బు వచ్చిన కొండలు, గుట్టెలలోకి పోయి వారికి సేవలు అందిసున్నారు. ఈ విషయం గౌరవ ఆరోగ్యశాఖా మంత్రిగారికి కూడా తెలిసినదే. హెల్త్ వర్కర్స్‌కి కేవలం రూ.400 మాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నారు, కానీ గత 20నెలలుగా వేతనాలు రావడంలేదు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం "ఐకేపీ "లకు, హెల్త్ వర్కర్స్‌కి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వండి.

ఉపాధి హామి పథకం చాలా ముఖ్యమైనది. ఈ రోజు దేశంలో 664జిల్లాలు ఉండగా 224జిల్లాలు కుదించడం జరిగింది. నాకు తెలిసిన విధంగా ఖమ్మం జిల్లాలో 8నియోజకవర్గాలు, వరంగల్ జిల్లాలో 8మండలాలు కుదించడం జరిగింది. ఈ విధంగా కేంద్రం ఉపాధి హామీని కుదించాలని చూస్తున్నది. రాష్ట్రప్రభుత్వం ఉపాధిహామిని యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నాను. మేము సిపిఎమ్, మార్కిస్ట్ పార్టీగా ఏ పక్షం కాకుండా కేవలం ప్రజల పక్షానే ఉన్నాము. మేము చెప్పిన అన్ని సమస్యలపైన, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల ఉపాధి అవకాశాలపైన, భూముల

సమస్య, విద్యా, వైద్య, ఉపాధి సమస్యలపైన ఆర్థిక మంత్రిగారు సరైన చర్యలు తీసుకోవాలని, వారు రేపు చెప్పే సమాధానంలో వాటి గురించి తెలియజేయాలని కోరుతున్నాను. మరొక విషయం డిఎస్సీ. కొత్త ప్రభుత్వం వచ్చి 5 మాసాలు అవుతున్నది. డిఎస్సీ లేకపోవడం B.Sc, B.Ed చదువుకున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.చదువుకున్న ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఉపాధ్యాయ పోస్టులు చాలా ఖాళీలు ఉన్నాయి. ఈ ఉద్యోగాలను నింపాలని, ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): మేడమ్, ఇవి తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు. నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత మొదటిసారిగా తెలంగాణా రాష్ట్రంలో బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెడుతున్న తొలి ఆర్థికశాఖ మంత్రి గారు శ్రీ ఈటెల రాజేందర్ గారికి నా హృదయపూర్వక అభినందనలు. భావితరాల బంగారు భవిష్యతు కోసం నిర్దేశించుకున్న కొత్త మార్గాలను ఆవిష్కరిస్తున్నామని గర్వంగా ప్రకటించిన మంత్రివర్యుల గారికి మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెటు ప్రతిపాదనలు అన్ని వర్గాల వారికి సంతృప్తి, ఊరట కలిగిస్తుందని నేను భావించడం లేదు. తెలంగాణా రాష్ట్ర తొలి వార్షిక బడ్జెటులో గౌరవ మంత్రివర్యులు రూ.1,00,637.96 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో రూ.51,989.49 కోట్లు నాన్‌ప్లాన్‌లో, రూ. 48,648.48 కోట్లు ప్లాన్‌లో పెట్టడం హర్షించదగ్గ పరిణామం. ఇది ఒక నూతన ఒరవడికి శ్రీకారంగా భావిస్తున్నాను.

3.45 మ.

ఉదయం ప్రతిపక్ష నాయకులు జానారెడ్డిగారు ప్లాన్ బడ్జెట్‌కు సంబంధించి చెప్పిన కొన్ని అంకెలు అసెంబ్లీలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తున్నాయి. ప్లాన్ బడ్జెట్‌లో చెప్పిన అంకెలకు సంబంధించి వివరించాలని కోరుతున్నాను. రూ.17వేల కోట్ల ఆర్థిక లోటు ఉన్నట్టుగా గౌరవ మంత్రిగారు ప్రసంగంలో చెప్పడం జరిగింది. రూ.17వేల కోట్లను ఏ విధంగా భర్తీ చేస్తారో చెప్పే దానిని బట్టి కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది ఆధారపడి ఉన్నాము. కేంద్ర ప్రభుత్వం ద్వారా సమీకరిస్తామని చెప్పారు. కేంద్రం మన రాష్ట్రానికి సహాయం చేయడానికి మనం మరింత స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. లేదంటే రూ.17వేల కోట్లు ఎలా పూరిస్తారో మంత్రిగారు చెప్పాలి.

ఆర్థిక కేటాయింపుల్లో వార్షిక ప్రణాళికలో అత్యధిక భాగం సేవా రంగానికి రూ.23,104.78 కోట్లు (48 శాతం) ఆ తర్వాత వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రూ.9,529.68 కోట్లు (20 శాతం), నీటి పారుదల రంగానికి రూ.6,500 కోట్లు (13 శాతం), రవాణాకు రూ.4,438.62 కోట్లు (9 శాతం) కేటాయింపులు చేశారు. రాష్ట్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విద్యుత్ రంగానికి రూ.1,637.78 కోట్లు (3 శాతం) మాత్రమే కేటాయించారు.

తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటు తలసరి ఆదాయం కన్నా మిన్నగా ఉన్నప్పటికీ జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఇది మూడు జిల్లాలకు మాత్రమే వర్తిస్తుంది. మొత్తం 10 జిల్లాల్లో తొమ్మిది జిల్లాలను వెనకబడిన ప్రాంతంగా కేంద్రప్రభుత్వమే గుర్తించి బి.ఆర్.జి.ఎఫ్. గ్రాంటును మంజూరు చేసింది. ఈ సానుకూల అంశాన్ని ప్రధానంగా చేసుకుని కేంద్రం నుండి అధిక నిధులను రాబట్టడానికి రాష్ట్రప్రభుత్వం కృషి చేయాలి.

మూస పద్ధతిలో బడ్జెట్ రూపకల్పనలో త్రోసిపుచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ కొత్త రాష్ట్రం-కొత్త అవసరాలు దృష్టిలో పెట్టుకొని తెలంగాణ బడ్జెట్ రూపకల్పనకు దోహదపడేందుకు ఏర్పాటు చేసిన 14 టాస్క్‌ఫోర్స్‌లు ఏమి ప్రతిపాదనలిచ్చాయో, వాటిలో ఏవి ఈ బడ్జెట్‌లో చోటు చేసుకున్నాయో ఆర్థిక మంత్రి ప్రసంగంలో వెల్లడించి ఉండాల్సింది. స్థూలంగా చూస్తే, ముఖ్యమంత్రి గత కొన్ని మాసాలుగా చేస్తున్న ప్రకటనల ప్రతిరూపంగా బడ్జెట్ ఉంది.

పాత ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు, నిధులు, ఉద్యోగాల్లో వివక్ష, నిర్లక్ష్యం జరిగిందనే విమర్శలతోనే ప్రజలు ఎక్కువ కాలం సంతృప్తి పడరు. వాటిని అధిగమించి సమతుల్యాభివృద్ధికి ఈ ప్రభుత్వం కార్య ప్రణాళిక- దాని అమలును నిశితంగా పరిశీలిస్తారు. దాంతోపాటు ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ స్పందనను గమనిస్తారు.

ఈ బడ్జెట్‌లో వైద్యం, ఆరోగ్యానికి చేసిన కేటాయింపులు రూ.2,282.86 కోట్లు. ఈ మొత్తం ఓట్ ఆన్ అకౌంట్‌లో చేసిన ప్రతిపాదనలకు రెట్టింపుగా ఉంది. ఏరియా ఆసుపత్రులు మొదలు రాష్ట్రరాజధానిలోని జనరల్ ఆసుపత్రుల వరకు అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు చేయడం హర్షణీయంగా వుంది. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రూ.100 కోట్ల చొప్పున కేటాయింపులు మునుపెన్నడూ లేదు. అయితే, సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిగా రూపొందిస్తున్న బీబీనగర్ ఆసుపత్రి ప్రస్తావన బడ్జెట్ ప్రసంగంలో నోచుకోలేదు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఏరియా ఆసుపత్రిని కేటాయిస్తానని గర్వంగా తెలుపుకొంటున్నారు. ఇది ఆచరణకు నోచుకోవాలి.

సాగునీటి పారుదల ప్రాజెక్టులకు కేటాయించిన రూ.4500 కోట్లలో ప్రాధాన్యత మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల ప్రాజెక్టులకు మాత్రమే పరిమితం చేశారు. కానీ, మధ్యలో నిలిచిపోయిన ఎంఎంఆర్ ప్రాజెక్టు సొరంగ మార్గానికి, నక్కల గండి నుండి డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన విషయమే లేదు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు ఈ నాలుగు మాసాలలో ఖర్చు చేయగలిగితే చాలా సంతోషం.

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తావన లేని ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీటి సరఫరాకు రూపొందించిన వాటర్ గ్రిడ్ రూ.25 వేల కోట్లతో నాలుగేళ్లలో పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి గారు ప్రకటించినప్పటికీ బడ్జెట్‌లో దీనికి కేటాయించిన మొత్తం రూ.2,000 కోట్లు మాత్రమే. ఫ్లోరైడ్ వల్ల శాపగ్రస్తమైన నల్గొండ జిల్లా ప్రజలకు, రక్షిత మంచినీటికి నోచుకోని ఆదిలాబాద్ జిల్లా గోండు ప్రజలకు మంచినీటి సరఫరాకు స్పష్టమైన ప్రణాళికేదీ బడ్జెట్‌లో గోచరించలేదు.

బడుగు బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాల కేటాయింపుల ప్రస్తావన శూన్యం. పక్కా గృహాల నిర్మాణానికి కేవలం వెయ్యి కోట్ల కేటాయింపు గుమ్మడి కాయలో ఆవగింజంత పరిమాణమే. గత ప్రభుత్వంలో మంజూరై, నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ గృహాలకు 62000 మంది లబ్ధిదారులకు సుమారుగా 150 కోట్ల రూపాయల వరకు బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ లబ్ధిదారులందరికీ తక్షణమే బకాయిలను చెల్లించాల్సిన అవసరం ఉంది.

ఇక దళితులకు మూడెకరాల భూమి కేటాయింపులో వెయ్యి కోట్ల రూపాయల మంజూరు కేటాయించారు. ఇప్పటివరకు తొమ్మిది జిల్లాల్లో కేవలం 205 మంది లబ్ధిదారులకు 543 ఎకరాలు మాత్రమే పంపిణీ చేయగలిగారు. కానీ, మన రాష్ట్రంలో 3.30 లక్షల మంది దళితులు ఈ పథకం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. మీ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా గిరిజనులకు భూమి కేటాయింపులో ఏమాత్రం నిధులను మంజూరు చేయకపోవడం గిరిజనులను పూర్తిగా విస్మరించడమే.

అదేవిధంగా చేనేత రంగానికి ఈ బడ్జెట్ కేటాయింపులలో మొండి చెయ్యినే అందించారని చెప్పవచ్చు. మర మగ్గాల కార్మికుల రుణాలలో ఒక లక్ష రూపాయల వరకు రుణ మాఫీ ప్రకటించిన ప్రభుత్వం, చేనేత రుణాలను, చేనేత కార్మికులను పట్టించుకోకపోవడం అత్యంత దారుణం. ఇది చేనేత రంగంపై ప్రభుత్వానికి గల సవతి తల్లి ప్రేమను తెలియజేస్తుంది. ముఖ్యంగా చేనేత కార్మికులలో నైరాశ్యాన్ని నిలుపు చేసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేసే చర్యలు చేపట్టి, చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకై చర్యలు చేపట్టాలి.

కల్లుగీత, మత్స్య, గొర్రెల పెంపకం, కమ్మరి, వడ్రంగి, కంసాలి, శిల్పి, కుమ్మరి, రజక, మంగలి తదితర వృత్తిదారులకు వారి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారి అభివృద్ధికి, సంక్షేమానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఊసేలేదు. కొత్త ఉద్యోగాల కల్పన మాట మరిచారు. తెలంగాణా రాష్ట్రంలో దాదాపుగా రెండున్నర లక్షల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారనే అంచనా ఉంది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, థర్డ్ పార్టీ అనే పేరు పేరు పేర్లతో కొనసాగించినా ఆయా పేర్లు ప్రభుత్వం తన సౌలభ్యం కోసం వెసులుబాటు కోసం మాత్రమే కల్పించుకుంది. ప్రభుత్వం మాత్రం తన లెక్కల ప్రకారం రాష్ట్రంలో కేవలం 40 వేల మందిని మాత్రమే కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, దానిలో కూడా కేవలం 25 వేల మందిని క్రమబద్ధీకరించి, చేతులు దులుపుకోవాలని చూస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఇది అత్యంత విచారకరం. "ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసిన" చందంగా వుంది. అన్ని రకాల కాంట్రాక్టు సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించి భవిష్యత్‌లో కాంట్రాక్టు నియామకాలు లేకుండా చూడాలని కోరుకుంటున్నాము. ప్రయివేట్ రంగానికి ప్రభుత్వం ఆదర్శంగా ఉండాలి. అందుకు భిన్నంగా ప్రభుత్వమే తప్పుడు పద్ధతులు అవలంభిస్తే ఇక న్యాయం ఎక్కడ?

రైతుల ఆత్మహత్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఇప్పటి వరకు తెలంగాణా రాష్ట్రంలో 400 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తున్నది. కానీ ప్రభుత్వం రైతు రుణ మాఫీకి కేవలం 4250 కోట్లను మాత్రమే కేటాయించింది. ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రకటనలు ఎన్ని చేసినా బ్యాంకు అధికారుల్లో చలనం లేదు. రైతుకు కొత్త రుణం ఇవ్వడానికి ప్రభుత్వం చెల్లించిన మొత్తానికి లింక్ పెడుతున్నారు.

ఇక విద్యుత్ కొరత గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. విద్యుత్ లేమితో కొత్త పరిశ్రమలు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు మూత పడుతున్నాయి. ఉద్యోగులు నిరుద్యోగులుగా మారుతున్నారు.

మరుగుదొడ్డితో కూడిన రెండు గదుల ఇల్లు నిర్మిస్తామని తెలిపిన పాలకపార్టీ ప్రస్తుతానికి మరుగుదొడ్లలోనే వారిని ఉంచజాస్తుంది.

ఇక ఫీజు రీఇంబర్స్‌మెంట్ వ్యవహారంలో, కౌన్సిలింగ్‌లోనూ న్యాయస్థానాల ప్రవేశయం, జోక్యంతోనే సమస్యలు పరిష్కరించాల్సిరావడం గమనించదగ్గ అంశం. ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ లేనందువల్ల ఏ ఒక్క పేద విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం చూడాలి. మరోవైపు దుర్వినియోగాన్ని ఖచ్చితంగా అరికట్టాలి.

కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య ఎక్కడ ఎప్పుడు ఎలా? ఏమిటి సంగతి తెలపాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలంలో అసువులు బాసిన అమరులు దాదాపుగా 1200 మంది ఉండగా ప్రభుత్వ లెక్కల్లో కేవలం 459 మాత్రమేనని లెక్కలు ప్రభుత్వం చేతులు దులుపుకోవడం చాలా దురదృష్టకరం .

**4.00 సా.** కేవలం 459 మందిని మాత్రమే గుర్తించారు. మిగిలిన వారిని గుర్తించి వాళ్లకు కావలసిన ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూమి ఇస్తామన్నారు. వాటి గురించి ఆలోచించాలి. ఈ నాలుగు నెలల్లో మనం కేటాయించిన నిధులను ఏవిధంగా ఖర్చు చేస్తారు? ఈ డబ్బును ఈ నాలుగు మాసాలలో జాగ్రత్తగా ఖర్చు చేయాలని కోరుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

అధ్యక్షా, ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి, ముగిస్తాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : తొందరగా ముగించండి.

అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రైతులకు మనో ధైర్యాన్ని కల్పించాలని, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని, కొత్త ప్రభుత్వం కొత్తగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ముందుకు వెళ్లాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్ నగర్) :అధ్యక్షా, బడ్జెట్ పై ప్రసంగించడానికి అవకాశం కల్పించినందుకు మొట్టమొదటిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో చాలా మంది కొత్త రాష్ట్రం ఏర్పడితే మీకు బడ్జెట్ ఎక్కడ నుండి వస్తుంది, చాలా కష్టాలు పడతారు, ఇబ్బందులు పడతారని మాట్లాడారు. డబ్బై వేల కోట్ల రూపాయల మేరకు బడ్జెట్ ఉంటుందని చెప్పినప్పుడు చాలా మంది నవ్వారు. ఇప్పుడు లక్షకోట్ల రూపాయల బడ్జెట్‌ను ఆర్థికమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్‌ని చూసి తెలంగాణలో యావత్ ప్రజలు చాలా సంతోషపడతారని మీ ద్వారా తెలియజేస్తున్నాను. మా ఉద్యమ నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు 14 సంవత్సరాలుగా తెలంగాణలో ఉన్న ప్రజానీకాన్ని దగ్గర నుండి చూసి, అన్నీ క్షుణ్ణంగా గమనించి, ఏ వర్గం వారికి ఏం కావాలో తెలుసుకొని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత కేబినెట్‌లో 42 తీర్మానాలను చేయడం జరిగింది.

అధ్యక్షా, తెలంగాణలో ఆర్థిక, సామాజిక పరిస్థితి ఏ విధంగా ఉంది, నిరుద్యోగ సమస్య ఎలా ఉంది వంటి వివరాలను తెలుసుకోడానికి సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగింది. అప్పుడు చాలా మంది నవ్వారు. ఈరోజు ఆ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుంది. ఏ ప్రాంతంలో ఏమి కావాలో, ఆ గ్రామాల ప్రజలే ప్రణాళికను తయారుచేసుకున్నారు. మన ఊరు మన ప్రణాళిక పేరుతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. అన్ని విషయాలను బడ్జెట్‌లో పేర్కొంటే, హర్షించవలసిందిపోయి కొంతమంది అవమానకరంగా మాట్లాడడం బాధాకరం.

(అంతరాయం)

కులవృత్తుల వారు చాలా మంది చెరువుల పై ఆధారపడి జీవిస్తున్నారు. జనాభాలో కేవలం ఒక్క శాతం మాత్రమే ప్రభుత్వోద్యోగులున్నారు, మిగిలిన వారు ప్రైవేట్ ఉద్యోగులు, కుల వృత్తి చేసుకునేవారు. చెరువులు బాగుంటేనే రైతాంగం బాగుపడతారు, కులవృత్తుల వారు బాగుపడతారు. అందువల్ల చెరువులను బాగుచెయ్యాలి. గతంలో ఆ విధంగా చేసినప్పటికీ ఉపయోగకరంగా లేదు. కేవలం కాంట్రాక్టర్లు లాభపడ్డారు. ఈరోజు ముఖ్యమంత్రి గారు చెరువుల మరమ్మతులపై దృష్టిసారించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ రంగాలు చిన్నాభిన్నమయ్యాయి. వాటి కోసం ముఖ్యమంత్రి గారు అధిక నిధులు కేటాయించారు.

అధ్యక్షా, కళ్యాణలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చి ముఖ్యమంత్రి గారు అనేక పేద వర్గాల వారికి మేలు చేయాలని అనుకుంటున్నారు. హైదరాబాదులో ఉన్నటువంటి మురికివాడలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. అదే విధంగా ఉద్యోగులకు తెలంగాణ ఇంక్రిమెంట్‌ను ప్రకటించారు. ఉద్యోగులకు ప్రీమియం లేకుండా ఆరోగ్య కార్డులను ఇవ్వడం జరుగుతోంది. గతంలో హెల్త్‌కార్డులకు సంబంధించి 42 సమావేశాలు జరిపారు. అయినప్పటికీ ఏ విధమైన చర్య తీసుకోలేదు. కేసీఆర్ గారు కేవలం 25-30 నిమిషాల్లోనే, ప్రీమియం వద్దు, ఏమీ వద్దు, ఉద్యోగుల ఆరోగ్యం ముఖ్యమని ఆ విధమైన చర్య తీసుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఈ వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. కేవలం అరగంట వ్యవధిలోనే వారికి అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగింది.

4.15 సా. రానున్న రోజులలో పీఆర్‌సీ కూడా అందరు ఉద్యోగులు సంతోషపడేటట్లుగా ఉంటుందని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజానీకమంతా బడ్జెట్‌ను చూసి సంతోషపడుతుంటే, కొంత మంది మాత్రం ఆ సంతోషంలో పాలుపంచుకోకుండా తెలంగాణ ప్రజలకు ఇంకా ఏవేవో అపోహలు సృష్టించే విధంగా మాట్లాడటం చాలా దురదృష్టకరం. విజన చట్టం గురించి చాలా మంది సభ్యులు మాట్లాడుతూ విద్యుత్తు వాటాకు సంబంధించి తెలంగాణకు కేవలం 55శాతం మాత్రమే కేటాయింపులున్నాయని చెబుతున్నారు, అది చాలా తప్పు. నీరు, బొగ్గు, విద్యుత్తు వంటి మూడింటికి గతంలో ఉన్న ప్రభుత్వ ఒప్పందాల ప్రకారం అమలు చేయాలని చెప్పారు. ప్రపంచంలోని నీటి ప్రామాణికం ప్రకారం చూస్తే 69.8% మన రాష్ట్రానికి రావాలి. కాకపోతే బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం గతంలో మనకు 36% వచ్చింది. మన దగ్గర బొగ్గు నిక్షేపాలున్నాయి కాబట్టి గతంలో ఉన్న ఒప్పందం ప్రకారం రాయలసీమకు బొగ్గు ఇవ్వాలన్నా దాని గురించి అభ్యంతరం చెప్పడం లేదు.

విద్యుత్తు విషయంలో గతంలో ఉన్న సి.పి.డి.సి.ఎల్ అనుబంధంగా అనంతపూర్, కర్నూల్ రెండు జిల్లాలుండి 62% మనకు వాటా ఉండేది. ఇప్పుడు అనంతపూర్, కర్నూల్ జిల్లాలు ఆంధ్ర రాష్ట్రం పరిధిలో ఉన్నాయి కాబట్టి గవర్నర్ పరిపాలన ఉన్నప్పుడు 8% మైనస్ చేసి పర్సెంటేజ్ తీయడం జరిగింది తప్ప ఎవరి దయాదాక్షిణ్యాలతో వచ్చింది కాదు. జూన్,2వ తేదీ నాటికి ముందున్న ఒప్పందాల ప్రకారం అమలు చేయనందుకు అవన్నీ రావడం జరిగింది. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలకు ఆశాజనకంగా ఉంటుంది. రానున్న రోజులలో ఇవన్నీ అమలవుతాయని తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన ప్రతి ఒక్క సభ్యుడు ఏకమై శ్రీశైలం నుంచి మనకు విద్యుత్తు రాకుండా ఆపుతుంటే మనందరం కూడా రాజకీయాలకు అతీతంగా ఈ సభ ద్వారా విద్యుత్తు గురించి ప్రశ్నించాల్సిన అవసరమున్నది. కృష్ణపట్నంలో 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నది. దాదాపు రూ.100 కోట్ల విలువైన విద్యుత్తును ఆంధ్ర రాష్ట్రం వాడుకుంటున్నది. పి.పి.ఏ 2.1(a) ప్రకారం అందులో కూడా మనకు వాటా ఉన్నది. 270 మెగావాట్లు మనకు రావలసి ఉన్నప్పటికీ అదీ రావడం లేదు. ఎగువ సీలేరు, దిగువ సీలేరు కింద 134 గ్రామాలు మునిగిపోతే అటువంటి గ్రామాలను మాత్రమే తీసుకోకుండా అక్కడున్న విద్యుత్తు వారికి రాదనే ఉద్దేశంతో మొత్తం ఏడు మండలాలను ఆంధ్రలో కలుపుకున్నారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే మనం చూస్తూ ఊరుకోవడం చాలా బాధాకరం. అందువల్ల ఈ సభ ద్వారా అందరు సభ్యులు పార్టీలకు అతీతంగా ఏకమై కొట్లాడి తెలంగాణకు రావలసిన హక్కుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గానీ కేంద్ర ప్రభుత్వంతో గానీ కొట్లాడి సాధించుకుంటామనే ఆశ ఉన్నది కాబట్టి దయచేసి ప్రజల ఆశలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, గత మూడు రోజుల నుంచి బడ్జెట్ మీద పెద్దలు అనేక మంది అనేక విషయాలను తమరి దృష్టికి తీసుకొచ్చారు. అదే రకంగా వై.ఎస్.ఆర్ పార్టీ తరపున మాకు కూడా ఈ రోజు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. ఈ బడ్జెట్ మొత్తం అంకెల గారడీ, కొత్త సీసాలో పాత సారా మాదిరిగా ఉన్నది. లక్ష కోట్ల బడ్జెట్ చూపాలనే తపన తప్ప ఎక్కడ కూడా విశ్వసనీయమైన స్పష్టత లేదు. లక్షకోట్ల బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయం కింద కేవలం 15 నెలలకు గాను రూ.48,648 కోట్లు చూపించారు. అంతే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో అంటే 2012-13లో ఇదే మొత్తం రూ. 43,713 కోట్లు మాత్రమే. అలాగే 2013-14 లో రూ. 42,285 కోట్లు మాత్రమే.

విభజన తరువాత ఏర్పడిన తెలంగాణ తొలి ప్రభుత్వం కేవలం 10 నెలలకే రూ. 48,648 కోట్లు చూపించారు. అంటే ఏడాదికి లెక్క వేస్తే రూ. 58,370 కోట్లు అవుతుంది. ఎలా చూసినా ఇంత పెద్ద మొత్తం బడ్జెట్ అసాధ్యం. కేంద్రం నుంచి ఉమ్మడి రాష్ట్రానికి గతంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా వచ్చిన మొత్తం 2012-13లో రూ. 8,990 కోట్లు. అలాంటిది 2013-14లో వచ్చిన మొత్తం రూ. 9,749 కోట్లు. కానీ తెలంగాణలోని టి.ఆర్.ఎస్ ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని ఏకంగా రూ. 9,749 కోట్లు మాత్రమే. అదొక్కటే నిజం. అలాంటప్పుడు రూ. 21,720 కోట్లు ఎలా అంచనా వేస్తున్నారు, అది ఎలా సాధ్యమవుతుంది? రాష్ట్ర విభజన అనంతరం ఎందులోనైనా తెలంగాణకు వచ్చే వాటా కేవలం 42% మాత్రమే. ఈ వాటాను 45% వంతున చూసినా వాస్తవ బడ్జెట్ రూ. 6 3,000 నుంచి రూ. 65,000 కోట్లు మాత్రమే ఉంటుంది కానీ లక్షకోట్లు మాత్రం సాధ్యం కాదు. ఉమ్మడి రాష్ట్రంతో పోల్చి చూస్తే ఏకంగా అన్నింటిలో 30% ఎక్కువ చూపించారు.

అంతే కాకుండా రాష్ట్ర విభజన సందర్భంగా ప్రకటించిన 8000 మెగావాట్ల విద్యుత్తు సెంట్రల్ గ్రిడ్ నుంచి కేటాయించి ఆ

కేటాయింపు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. ఇంకొక ముఖ్యమైన విషయమేమిటంటే కేంద్ర ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు గురించి ఎటువంటి ఊసు ఎత్తలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన వారందరికీ పరిహారంతోబాటు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు బలిదానం చేసుకున్నారు. కానీ ఈ బడ్జెట్‌లో కేవలం 459 కుటుంబాలకు మాత్రమే రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. తెలంగాణ అమరవీరుల ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉదోగం కల్పిస్తామన్నారు. కానీ ఆ ప్రస్తావన ఎక్కడా లేదు. అంతే కాకుండా మన తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో బయ్యారం స్టీల్ ప్లాంటును ఏర్పాటు చేస్తామన్నారు కానీ బడ్జెట్‌లో ఆ ఊసు లేదు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలో ఘనంగా అమలైనటువంటి 108, 104 సర్వీసుల ప్రస్తావనే లేదు.

గిరిజనులకు 12% రిజర్వేషన్ కల్పిస్తామన్నారు, ఆ మాటే మర్చిపోయారు. దళితులతోబాటు గిరిజనులకు కూడా మూడెకరాల భూమి ఇస్తామన్నారు కానీ ఆ ప్రస్తావనే లేదు. దేశంలో మొత్తం 630 జిల్లాలు ఉండగా అందులో తెలంగాణలోని పది జిల్లాలలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్నది. దేశవ్యాప్తంగా చూస్తే తలసరి ఆదాయం రూ.74,920 కాగా తెలంగాణలో మొత్తం రూ.93,150. అలాగే స్థూల జాతీయోత్పత్తి కూడా ఇతర ప్రాంతాలలో 8% ఉండగా మన తెలంగాణలో మాత్రం 10% ఉన్నది. నిజంగా తెలంగాణ అంత అభివృద్ధి చెందిందా, దీనిపై ప్రభుత్వానికి క్లారిటీ ఉన్నదా అని అడుగుతున్నాను. అంతే కాకుండా గడచిన 5 మాసాలలో వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ఎంత, ఖర్చు ఎంత, బడ్జెట్‌లో చూపుతున్న అంచనాలకు అనుగుణంగా ఆదాయాన్ని పెంచుకోబోతున్నారా ఏంటే ఎలా చూసినా సరే ఈ బడ్జెట్ అంకెల గారడీగానే ఉన్నది. వాస్తవానికి గోరంతను కొండంత చేసి చూపుతూ కేవలం లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను మాత్రమే హైలైట్ చేశారు. అంతే కాకుండా రూ.1 లక్ష 637 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాయానికంటే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఎక్కువ అప్పులు, భూముల అమ్మకంతోబాటు కేంద్ర ప్రభుత్వం సహాయంపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్లు కనిపిస్తున్నది.

రూ.లక్ష కోట్లకు ఉన్న బడ్జెట్ రూ.80,000 కోట్లకు పైగా ఆదాయానికి ప్రభుత్వం పలు మార్గాలను చూపింది. ఆ వివరాలు చూస్తే వచ్చే నాలుగు నెలల్లో భూముల అమ్మకంతోబాటు రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూ. 6,500 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం ఆశిస్తున్నది. వాస్తవ పరిస్థితులు చూస్తే రాష్ట్ర విభజన తరువాత ఇప్పటికే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గింది. చాలాచోట్ల భూముల రేట్లు తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆశించినట్లు ప్లాట్లు లేక భూముల విక్రయాలు జరుగుతాయి. అందరిలో ఉన్న సందేహం కూడా ఇదే. తెలంగాణకు కీలక నగరం హైదరాబాదు. హైదరాబాదు పరిస్థితే ఈ విధంగా ఉంటే మిగతా జిల్లాలలో ఎక్కడ భూములున్నా వాటిపై ఆశించిన ఆదాయం రాదన్నది వాస్తవం. గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో రియల్ ఎస్టేట్ రంగం మంచి భూంలో ఉన్నప్పుడే రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూ.10 వేల కోట్లు ఆశించినప్పటికీ రూ.6 వేల కోట్లు దాటలేదు. ఈ పరిస్థితులలో రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అంత ఆదాయాన్ని ఆశించడం అత్యాశనే అవుతుంది............

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్): అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇందాక బయ్యారం గురించి మాట్లాడారు. "బయ్యారం ఉక్కు షర్మిలమ్మ హక్కు" అని అల్లుడికి అప్పనంగా రాసిపెట్టిన రాజశేఖర్ రెడ్డి గారి పేరు ఈ నిండు సభలో ఎట్లా ఎత్తుతున్నావయ్యా?

మేడమ్ డిప్యూటీ స్పీకర్: బాలకిషన్ గారూ మీరు కూర్చోండి. తాటి వెంకటేశ్వర్లు గారు మీరు మీ ప్రసంగాన్ని కంటిన్యూ చేయండి.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మిత్రులు, సోదరులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ ప్రభుత్వమైనా దళితులకు, గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రూ.5 వేల కోట్లు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌లో చూపింది. స్థానిక సంస్థల గ్రాంటు రూ.2,222 కోట్లు, అప్పుల రూపంలో మరో రూ.17 వేల కోట్లు సమీకరిస్తామని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులు చూస్తే రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించలేదు.

**4.30 సా.** అలాంటప్పుడు 5 వేల కోట్లు ఎలా ఆశిస్తున్నారు అధ్యక్షా? ఏపికి ప్యాకేజీ ప్రకటించినా ఇప్పటివరకు అందలేదు. 5 వేల కోట్లు ప్యాకేజీ చెప్పడం ఏమాత్రం అర్థం లేదు. కాని , వారి ప్రయారిటీలు వారికి వున్నాయి. మన తెలంగాణా సర్కారు కేంద్రం నుంచి ఆశిస్తున్నా, కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు వచ్చే వీలు లేదని చెప్పవచ్చు. ఇవాళ రైతు రుణాలు 15 వేల 713 కోట్లు సమకూరుస్తున్నామని ప్రభుత్వం చెప్పుతున్నది. వాస్తవ పరిస్థితి చూస్తే, రాష్ట్రస్థూల ఆదాయం మూడు శాతానికి మించి రుణాలు రావు. స్పష్టమైనటువంటి నిబంధనలు వున్నాయి. తెలంగాణకు 4.79 శాతం నిధులు సేకరించాలని భావిస్తున్నది. వాస్తవ పరిస్థితులు

ఇలా వుంటె, కేంద్రం నుంచి మరో రూ.1833కోట్ల సహాయం అందుతుందని, ఎక్కడా లేని ధీమా వ్యక్తం చేస్తున్నది. తెలంగాణా బడ్జెట్ అంచనాలు రూపొందించారు. విద్యుత్తు రంగం చూస్తే, నిధులు వెయ్యి కోట్లు మాత్రమే కేటాయించారు. వాస్తవ పరిస్థితి చూస్తే, ఇది ప్రణాళిక వ్యయంలో కేవలం 2 శాతం మాత్రమే. విద్యుత్తు డిమాండును బట్టి చూస్తే, ఇది ఏమాత్రం సరిపోదు. వ్యవసాయానికి 8 గంటలు ఇస్తామని, మీ మేనిఫెస్టోలో చెప్పారు. ఈ రోజు ఎక్కడ కూడా రెండు, మూడు గంటలు కూడా విద్యుత్తు రావడం లేదు. చత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కాని అది ఎప్పుడు సాధ్యమవుతుంది? అక్కడ నుంచి రావడానికి లేటు అవుతుందని అనుమానం వుంది. రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్తు ఇవ్వకపోవడం వల్ల ఈ పరిస్థితులు వున్నాయి. ఈ రంగానికి ఇంత తక్కువ కేటాయింపు చేస్తే, వ్యవసాయ రంగానికి ఏమి చేసినట్లు? హైదరాబాదు మీద దృష్టి పెట్టి గ్రామీణ ప్రాంతాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. అసలు విద్యుత్ రంగం సంక్షోభంను ప్రభుత్వం ఎలా ఎదుర్కోబోతోంది అన్న దానిపై స్పష్టమైన వైఖరి చెప్పలేదు. నిరుపేదలకు భూమి కోసం బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించారు. వాస్తవ పరిస్థితిచూస్తే, రాష్ట్రంలో 429 గ్రామీణ మండలాలలో ఒక్క ఎకరం కూడా భూమి లేని పరిస్థితి వుంది. ఏమాత్రం భూమి లేని కుటుంబాలు మొత్తం 3 లక్షలు వున్నాయి. వీరందరికి భూమి ఇవ్వాలంటె, కనీసం 10 లక్షల ఎకరాలు కావాలి. అంత భూమి సేకరించాలంటె, 50 వేల కోట్లు కావాలి. కాని, ఈ బడ్జెట్‌లో ఇచ్చింది కేవలం వెయ్యి కోట్లు మాత్రమే. ఈ లెక్కన నిరుపేదలకు భూమి ఇవ్వాలంటె, మరో 50 ఏళ్లు పడుతుంది. వెయ్యి కోట్లు వారికి ఇచ్చి, భూమి ఇచ్చిన తరువాత సాగు ఖర్చు ఎలా? పేదలకు కేవలం భూమి మాత్రమే ఇస్తే సరిపోదు. వారికి సాగు చేసుకునేందుకు కూడా సహాయం చేయాలి. రైతుల విద్యుత్తు అవసరాల గురించి ప్రభుత్వం ఆలోచించిందా? ఇది కేవలం మొక్కుబడి కేటాయింపులు తప్ప ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కేవలం అంకెల గారడి తప్ప ఎక్కడా వాస్తవికత లేదు. లక్ష కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి, చూపుకోవడానికి పనికి వస్తుంది. ప్రణాళిక వ్యయం గాని, ప్రణాళికేతర వ్యయం గాని, నిధుల సమీకరణ లో గాని వాస్తవికత లేదు. ఇది నిజం . ఇంకొక ముఖ్యమైన విషయం. ఖమ్మం జిల్లా నియోజకవర్గంలోని, 7 మండలాలను ఆంధ్రాలో కలిపారు. వారికి మేము ఉదారంగా, కరెంటు ఇస్తామంటున్నారు. ఎన్నికల ముందు చెప్పారు. ఎన్నికల తరువాత జీవో ఇచ్చారు. వారు నాకు ఓట్లు వేశారు. వారికి కరెంటు ఇవ్వడం లేదు. తెలంగాణ బిడ్డలు వారు , ఉద్యోగులుగా పనిచేసేటటువంటి వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. కరీంనగర్, అదిలాబాదు, హైదరాబాదు, ఖమ్మం బిడ్డలు ఆ ఏడు మండలాలలో ఉద్యోగస్తులుగా వున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు :- ఏడు మండలాలకు ఎందుకు ఇవ్వరు అంటున్నారు. జగన్‌మోహన్ రెడ్డిగారిని అడగండి? ఆయన కేంద్రానికి లెటరు వ్రాశారు. ఏడు మండలాలు తెలంగాణా రాష్ట్రంలో వుండాలని కేంద్ర ప్రభుత్వానికి లెటరు వ్రాయించండి? మీ పార్టీ విధానం ఏమిటి? ఆ ప్రజలు మావారు, కాబట్టి, వారికి కరెంటు, పెన్షన్, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని మా ప్రభుత్వం కోరుకుంటుంది. బలవంతంగా మీ నాయకుడు జగన్‌మోహన్ రెడ్డిగారు , చంద్రబాబు నాయుడు గారు కలిసి అక్కడ కలుపుకున్నారు. ఆ ఏడు మండలాల ప్రజలు కాదు అంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి గారిని అడగండి. మీ నాయకుడు అయితే సీమాంధ్ర ప్రాంతంలో కలుపాలన్నారో ఆ నాయకున్ని అడిగితే బాగుంటుంది.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు:- గౌరవనీయులు, మంత్రిగారు చాలా చక్కగా చెప్పారు. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడడం అనవసరం . నేను ఎవరి పేర్లు చెప్పలేదు. రికార్డు చూడండి? ఏడు మండలాలలో వున్న ఉద్యోగస్థులు తెలంగాణ బిడ్డలు కాదా? తెలంగాణలో వారి సర్వీసు వుంది. ఆంధ్రకు వెళితే వారి సర్వీసు ఏమి కావాలి? దయచేసి, ఏడు మండలాలలోని ఉద్యోగులను తెలంగాణాల mention చేయాలి. ఆ ఏడు మండలాలలోని మా గిరిజనులు, దళితులు, పూర్తిగా పాపికొండలో వున్నారు. టూరిజం అంటె, పాపికొండలు వున్న పేరంటాల పల్లి, లాంటి పవిత్రమైన టూరిజం ఇవాళ వుంది. అవి ఎలా వెళ్లాయో అనవసరం . నింద వేయడం కాదు. వారు ఒట్లు వేశారు. నా స్వంత మండలం అక్కడే వుంది. వారికి న్యాయం చేయాలని అడుగుతున్నాను. ఈ బడ్జెట్‌లో ఏడు మండలాలకు అన్ని శాఖల ఉద్యోగస్థులకు న్యాయం చేస్తూ, వారు తెలంగాణలో వుండె విధంగా వారికి సహకరించాలని మనవి చేస్తున్నాను.

## ప్రకటన

### రూల్స్ కమిటి సభ్యుల నియామకం గురించి

MADAM DY.SPEAKER: I am to announce to the House that under Rule 270 of the Assembly Rules, the Hon'ble Speaker has constituted the Rules Committee with the following Members:

Sri T. Harish Rao

Sri G. Jagadish Reddy

Sri K. Taraka Rama Rao

Sri A. Jeevan Reddy

Sri A. Indrakaran Reddy

Smt Ajmeera Rekha

Sri P. Kista Reddy

Sri K.P. Vivekananda

Sri Akbaruddin Owaisi

Dr. K. Laxman

Sri N. Uttam Kumar Reddy

Sri Tati Venkateshwarlu

Sri Sunnam Rajaiah

The Hon'ble Speaker will be the Chairman of the Committee and the Hon'ble Deputy Speaker will be the Special Invitee.

The House is adjourned to meet again at 10 AM tomorrow.

(The House then adjourned at 4.40 pm to meet again tomorrow at 10 AM on 12-11-2014)

“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”